మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 13.08.2026 | సంపుటి : 01 | సంచిక : 222 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 13.08.2026 | Volume : 01 | Issue :222 | Pages : 12 | Cost : 2/- |







## మాజీరాష్ట్రపతి కోవింద్
# బయోగ్రఫీ

**- ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయం ఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గద ర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని మిగతా2లో...

## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి
# బకాయిల వసూళ్లు

**మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం**

**డిఫాల్లర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి**

**పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్టు 12 :** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు.

మిగతా2లో...



## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం**

**అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఆగస్టు 12 :** తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో

మిగతా2లో...

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

**- ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి**

**- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి**



2లో

## చర్చకు నేను సిద్ధం.. అన్ని ప్రశ్నలకూ సమాధానమిస్తా: అమిత్‌షా



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం

మిగతా2లో...



2లో

## ఎన్డీఎస్‌ఏ సూచనల మేరకే మేడిగడ్డ పునరుద్ధరణ

**- గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుపై కన్సల్టెన్సీ నియామకం**

**- ప్రాజెక్టుల పరిహారం.. పునరావాసం వేగవంతం**

**- గరిష్ట స్థాయిలో గోదావరి జలాల వినియోగం..నీటి పారుదల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

**మేం టి హబ్‌ను తెస్తే..**

**వారు అనుముల హబ్స్‌తో దోపిడీ**

**మరోమారు ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్టు 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతు న్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... మిగతా2లో...

## టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

**- ఆరు నెలల ముందే తప్పకున్న చంద్రశేఖరన్**



**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ చైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్

మిగతా2లో...

## జింబాబ్వేలో ఘోర ప్రమాదం

**- పడవ బోల్తాపడి 44 మంది దుర్మరణం**



**హరారే:ఆగస్టు 12 :** జింబాబ్వేలోని కరీబా సరస్సులో ఘోర ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో సుమారు 44 మంది మృతి చెందారు. పలువురి జాడ గల్లంతైంది. 67 మందిని సహాయక సిబ్బంది కాపాడింది.

మిగతా2లో...

మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



# చర్చకు నేను సిద్ధం.. అన్ని ప్రశ్నలకూ సమాధానమిస్తా: అమిత్‌షా

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంగా ఉందని అన్నారు. బుధవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లో కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు?. వాళ్లు చర్చ జరగడానికి అంగీకరించరు. దీన్ని బట్టి ఎవరు పారిపోతున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో 'కనిపించడం లేదు', 'పారిపోయారు' వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'విద్యార్థులపై లాఠీచార్జ్ ఎవరు చేశారు. కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు. పార్లమెంట్ ముగిసే సమయానికి అమిత్‌షా డ్రామాలు ఆడుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ. 7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ. 90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ. 7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు.

అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు.

తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

# ఎన్డీఎస్‌ఏ సూచనల మేరకే మేడిగడ్డ పునరుద్ధరణ

**హైదరాబాద్,ఆగస్టు 12 :** జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీటి నిల్వ చేయడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు బ్యారేజీల్లో తేలిన సాంకేతిక లోపాలు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సీఎంకు వివరించిన సందర్భంలో సీఎం మాట్లాడుతూ.. సొంత నిర్ణయాలు తీసుకుకోకుండా నిపుణుల సలహా మేరకే ముందుకెళ్లాలని వారికి సూచించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హె చ్ఆర్డీ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని సీఎం సూచించారు.

గోదావరి జలాలు సముద్రంలో కలవకుండా సాధ్యమైనంత వరకు ఎత్తి పోసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది సాగు, తాగు నీరుకు ఇబ్బందులు లేకుండా నీటి పారుదల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలన్నారు.

రాష్ట్రంలో చివరి దశలో ఉన్న పలు ప్రాజెక్టుల కింద కొన్ని గ్రామాలు, కొద్ది పాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని వెంటనే చెల్లించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులు, ఆస్తులు కోల్పోయిన ప్రజలకు పరిహారం చెల్లింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు వాస్తవ పరిస్థితి, పరిహారం, పునరావాసానికి సంబంధించి నివేదిక రూపొందించాలన్నారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సూచించారు. హుస్నాబాద్ నియోజక వర్గంలోని బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేస్తే నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల పథకం సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సేకరించాల్సిన భూమి, పరిహారం, ఇతర అంశాలపై నివేదిక రూపొందించాలన్నారు. గూడెందొడ్డి పంప్డ్‌స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్ ను నియమించాలని ఆదేశించారు.

కన్సల్టెంట్ నియామకంలో నైపుణ్యం, గత చరిత్రను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయాలన్నారు. గోదావరి, కృష్ణా బేసిన్లలోని ఆయకట్టు కింద ఉన్న రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, ఆర్అండ్ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

# టాటా సన్స్ ఛైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల ముందే ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి. గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేశారు. 2017లో టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థలో స్టీల్, మోటర్స్, టీసీఎస్, ఇండియన్ హోటల్స్ ఉన్నాయి. ఎన్ చంద్రశేఖరన్ ఇప్పటి వరకు వీటికి ఛైర్మన్‌గా వ్యవహరించారు.

# జింబాబ్వేలో ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముడయిన టిక్కెట్ల ఆధారంగా ప్రమాద సమయంలో ఐదుగురు సిబ్బందితో సహా 114 మంది ప్రయాణిస్తున్నట్టు తెలిసిందని, టిక్కెట్ల ఏజ్‌కు దిగువనున్న పిల్లల సంఖ్య తెలియాల్సి ఉందని జింబాబ్వే ప్రొటెక్షన్ యూనిట్ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, పడవ సామర్థ్యం 90 మందికే సరిపోతుందని, ఎక్కువ మందిని ఎక్కించుకోవలడం వల్ల ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నామని జాతీయ విపత్తుల నిర్వహణ ఏజెన్సీ తెలిపింది. ప్రస్తుతం గల్లంతైన ప్రయాణికుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ప్రమాదానికి స్పష్టమైన కారణాలు, గల్లంతైన వారి సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జింబాబ్వే-జాంబియా సరిహద్దులో కరీబా సరస్సు ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలు కరీబా పట్టణానికి వెళ్లేందుకు పడవలు ఉపయోగిస్తుంటారు.

# కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్టు 12:**

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే పక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది.

# రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఎ÷-లాయిస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ. 200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

### - తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్,ఆగస్టు 12 :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ 2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సం బంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను ముంబైలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశాలను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

# పాఠశాల విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా వాణి)** మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోబుధవారం పెద్దప్రమాదంతప్పింది.పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో ఓ విషసర్పం తరగతి గదిలోకి ప్రవేశించింది.దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.ఉపాధ్యాయు డు శ్రీకాంత్ అప్రమత్తంగా వ్యవహరించి ధైర్యంగా పామును కర్రతో చంపడంతో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఉపాధ్యాయుడి సమయస్ఫూర్తి,అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పిందనితల్లిదండ్రులు పేర్కొన్నారు

ప్రహరీ గోడ నిర్మించాలి

పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల పాములు,ఇతర విషసర్పాలు పాఠశాల ఆవరణలోకి వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో విషసర్పాల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లే సమయంలో పరిసరాలను గమనించాలని,పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.తరగతి గదులను ప్రతిరోజూ శుభ్రపరిచి, పాములు,ఇతర విషపురుగులు దాగి ఉండే అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..



**ప్రజావాణి,నెల్లికుదురు** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నెల్లికుదురులో బిజెపి మండల శాఖ అధ్యక్షులు చందు రాజకుమార్ ఆధ్వర్యంలో'తిరంగా ర్యాలీ' బుధవారం ఘనంగా నిర్వహించారు .80 వ,స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని,వందేమాతరం గేయానికి 150 వసంతాలు పూర్తయిన స్ఫూర్తితో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులు నాయకులు జాతీయ చెండాలు పట్టుకొని. దేశభక్తి నినాదాలు, వందేమాతరం ఆలాపనల మధ్య భారీ ప్రదర్శన చేశారు.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరంగా యాత్రకు పిలుపునిచ్చారని తెలిపారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలను రెపరెపలాడించాలన్నారు .కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చందు రాజకుమార్ యాదవ్,నాయకులు మదన్ లాల్,యాకిరెడ్డి, సురేష్,యుగంధర్,రామచంద్రు, పెరుమాండ్ల శివ సాయి గౌడ్,రమేష్, ప్రవీణ్, శ్రీపాల్ రెడ్డి,శివప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోతే లో భార్యాభర్తల హత్య

● మండల పరిధి లోని బిక్య తండ వాస్తవ్యులుగా గుర్తింపు



**ప్రజావాణి మోతే ఆగస్టు 12:** మండల కేంద్రంలో భార్యాభర్తలను నరికి హత్య చేసి పూడ్చి పెట్టారు బుధవారం స్థానిక వరి నాట్లు వేసే కూలీలు రోడ్డు వెంట వెళ్తుండగా గుంటల గుంటలు ఉన్నాయి రక్తమార్కులు ఉన్నాయని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు అనంతరము మోతే పోలీసులు, మునగాల సీఐ, కోదాడ డిఎస్పి, సూర్యాపేట ఎస్పి సంఘటన చేరుకొని శవాలను వెలికి తీసి బీక్య తండకు చెందిన హలవత్ నాగులు, బూబ గా గుర్తించారు. ఈ హత్య గల కారణాలు తెలియవలసి ఉంది.

# గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా ఆధునిక పరికరాల కొనుగోలు

● గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా వాణి)** చెత్త రహిత,ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆధునిక పరికరాలను కొనుగోలు చేసినట్లు గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్ తెలిపారు. గ్రామాలను ఆరోగ్యంగా,పరిశుభ్రతగా ఉంచడానికే ఆధునిక పారిశుద్ధ్య పరికరాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.రెండు ఫాగింగ్ మిషన్లు,రెండు త్రై మన్ పవర్ స్ప్రేర్ పంపులు,రెండు గ్రాస్ కటింగ్ మిషన్లు, 16 డస్ట్ బిన్లు, రెండు గార్డెన్ కత్తెరలు, రెండు కొమ్మలు కటింగ్ మిషన్లు, వీధిలైట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్యం,దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జరీన బేగం, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, రహీం ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంథని జూనియర్ కళాశాలలో మల్లేపల్లి డిగ్రీ తరగతులు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖాళీగా ఉన్న మొదటి అంతస్తులో మల్లేపల్లి డిగ్రీ కళాశాల తరగతులను తాత్కాలికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మల్లేపల్లి కళాశాలకు దూరం ఎక్కువగా ఉండటంతో, ముఖ్యంగా మహిళా విద్యార్థులు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.పాలకుర్తి మండల ప్రజాపరిషత్ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్.. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించి, యూరియా అధిక వినియోగాన్ని తగ్గించడం ద్వారా భూసారాన్ని కాపాడాలని సూచించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# వాటర్ ప్లాంట్ నీటి శుద్ధతపై పట్టింపులేవి?



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 12(ప్రజా వాణి)** వాడకో వాటర్ ప్లాంటు వెలసి రోజంతా రయ్యరయ్యమని ఆటోలలో క్యానుల నింపుక పట్టణ,గల్లీల మొదలు పల్లెలదాకా నీటిని నిర్ణీత రేటు కంటే ఎక్కువ మొత్తానికి అమ్ముతూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు.కాగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా, మండల కేంద్రాలలో మొదలు పల్లెలలో కూడా ఎటువంటి అనుమతులు లేక వాటర్ ప్లాంట్లను కొంతమంది ఏర్పాటు చేసు కుని,నీటి పరీక్షలు కూడా చేయించని నీటిని దర్జాగా అమ్ముకుం టున్నారు.ప్రమాణాలకు తిలోదకాలిచ్చి,నీటి రుచి కోసం విచ్చల విడిగా కెమికల్స్ కలుపుతూ,జనాలకేమైనా మాకేందనే ధీమాతో సహజవనరైన నీటిని ఆర్థిక వనరుగా మార్చుకుని మూడు పూవులు ఆరుకాయలుగా,తమ వ్యాపారాన్ని విస్తృతపర్చు కుంటు న్నారు అధికారుల కనీస పర్యవేక్షణ లేక మండలంలోని కొన్నిచోట్ల ఓపెన్ వ్యవసాయ బావుల నీటినే ప్యూరిఫై చేసి, మినరల్ వాటర్ గా పల్లెల్లో అమ్ముకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు ఈ వర్షాకాల సీజన్లో బావుల్లో కలిసిన వరద మురికి కలుషిత నీటిని మామూలు మిషనరీల సాయంతో ఆమ్యమ్యపు శుద్ధి చేసిన నీటిని తాగి ప్రజలు విష జ్వరాలు, డయేరియా,టైఫాయిడ్ వంటి రోగాలబారినపడుతున్నారు .సంబంధిత మండల,డివిజన్,జిల్లా అధికారుల తనిఖీలు లేక, అనుమతులున్నాయా? లేవా?అని అడిగే నాధులు లేక కల్తీ మినరల్ నీటి మహమ్మారికి ప్రజల ఆయుష్షు క్షీణించి,రకరకాల నొప్పులకు,వాపులకు,జ్వరాలకు లోనవుతున్నారు.ఇకనైనా అధికార యంత్రాంగం మేల్కొని, అనుమతులు లేని వ్యాపార జలశుద్ధి కేంద్రాలను మూయించి,మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంటలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

- జనసేన పార్టీలోకి చేరికలు
- జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం జనసేనదే
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి బండారి రాజ్ కుమార్.







**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి)** హుజూరాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం పద్మశాలి భవనంలో బుధవారం విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలోనిర్వహించారుఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జులు బండారీ రాజ్‌కుమార్ కృష్ణప్రియ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారుజనసేన పార్టీని తెలంగాణలో ఆంధ్ర పార్టీ' అని అనవసర విమర్శలు చేస్తున్న ఇతర రాజకీయ నాయకులకు ఘాటు హెచ్చరికలుజారీచేశారుతెలంగాణలో పోటీ చేస్తున్న ఏ రాజకీయ పార్టీ కూడా కేవలం తెలంగాణకే పరిమితమైనది కాదు ఈ విషయాన్ని గుర్తించి ఇతర పార్టీల నాయకులు విమర్శలు మానుకోవాలిఅని గళమెత్తి స్పష్టం చేశారుఅవినీతి రహితపాలనేజనసేనలక్ష్యంజనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అవినీతికి తావులేకుండా నిష్పాక్షికంగా పని చేసేందుకు జనసైనికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులను, ప్రజలను పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారుభారీగా చేరుతున్న యువత జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడం ఖాయంపార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత పెద్ద సంఖ్యలో జనసేనలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని వారందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నట్లువెల్లడించారురాబోయే జడ్పీటీసీ ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఈ లక్ష్య సాధన కోసం జనసైనికులు మరింత చురుగ్గా అంకితభావంతో పనిచేయాలనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలోహుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థి ఉద్యమానికి దిక్సూచి ఏఐఎస్ఎఫ్

● విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటం

● ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం డి అన్వర్







**మేడిపల్లి ఆగస్టు 12( మన ప్రజావాణి)** విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు చేస్తుందని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం డి అన్వర్ అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద 91 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎం.డి అన్వర్ శ్వేతా అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్,రాజ్ గుర్, సుఖ్ దేవ్,ఐఐఎంఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్బుద్దీన్ బాసు,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది.విద్యాలయాల్లో మతోన్మాద విధానాలను ఎండగడుతూ శాస్త్రీయ విద్యకు ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందన్నారు .భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం.పోరాటాలు,త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై,శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 90 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా-పోరాటాలే ప్రాణంగా-విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం-చదువుకై పోరాడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్,కృష్ణ,అరవింద్,శ్రీకాంత్,సాయి చరణ్,వంశీ, సాయి,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడిపల్లి శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...

● ముఖ్య అతిథిగా తుంగ తుర్తి రవి హాజరు....






**మేడిపల్లి ఆగస్టు 12 ( మన ప్రజావాణి)** మేడిపల్లి శ్రీ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణం లో ఘనంగా జరిగింది. సంఘ అధ్యక్షుడు కందోజు వెంక టాచారి,ప్రధాన కార్య దర్శి కూరెళ్ల లక్ష్మీనారాయ ణచారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మానికి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగ తుర్తి రవిచారి ముఖ్య అతి థిగా పాల్గొని నూతన కార్యవర్గంగా అధ్యక్షులుగా బెజ్జంకి శ్రీనివాసచారి, ప్రధాన కార్య దర్శిగా శ్రీరామోజు వేణుచారి, కోశాధికారిగా మొలు పోజు రాజుచారితో పాటు ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు.?ఈ సందర్భంగా మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ సమాజంలో విశ్వకర్మల సేవలు ఎంతో గొప్పవని,అందరూ ఐక్యత తో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని పిలుపు నిచ్చారు.గడిచిన 21 సంవత్సరాలుగా ఎలాంటి విభేదాలు లేకుండా సంఘాన్ని ఏక తాటిపై నడిపిస్తూ,అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మాజీ అధ్యక్షుడు కందోజు వెంకటాచారి,ప్రధాన కార్య దర్శి కూరెళ్ల లక్ష్మీనారాయ ణచారిల సేవలను ఆయన ప్రత్యేకంగాఅభినందించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ కూడా అదే స్ఫూర్తితో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిం చారు.?ఈ కార్యక్రమంలో సిరిపురం సర్వేశ్వర్‌చారి, జంగాచారి,రమేష్‌చారి, పబ్బోజు శ్రీనివాస్‌చారి, సోమాచారి,సుత్తోజు కుమారస్వామి, బాలాచారి, శంకరాచారి,రాములుచారి,బాలరాజు చారి,శ్రీనివాస చారి,రామాచారితో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ సమగ్రతను కాపాడడం కోసమే హర్ ఘర్ తిరంగా ర్యాలీ

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంబించారు. గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంథని పుర వీదులగుండా భారీ జాతీయ పతకం తో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచనల మేరకు మంథని పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం ఆనందంగా ఉంది .ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించడానికి, జాతీయ సమగ్రతను అస్తిత్వాన్ని కాపాడం కోసం దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకురావాలని దృఢ సంకల్పంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు పిలువు నివ్వడం జరిగింది 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరేయాలని అన్నారు ఎందరో స్వాతంత్ర సమరయోధుల ఆత్మార్పణ బలిదానాల వల్ల మనకు స్వాతంత్రం వచ్చిందని వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా విశ్వ గురువుగా చేస్తున్నారు అన్నారు ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్, సుమారు వేయికి పైగా అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వ్యాధుల కాలం- జరపైలం

- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలి
- ఆసుపత్రి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- పారిశుద్ధ్య నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టాలి
- డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి
- దోమలు రాకుండా ఫాగింగ్ చేయించాలి
- వైద్య సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగష్టు 12(ప్రజా వాణి)** వర్షాకాలం ప్రారంభంలో జిల్లా వ్యాప్తంగా పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించి రోడ్లపైనే మురికి నీరు నిలబడడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.గ్రామస్థాయి అధికారులు, వైద్య సిబ్బంది ముందు నుండే జాగ్రత్త పడి జ్వరాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా డెంగ్యూ, చికున్ గున్య, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. వర్షాకాలం కారణంగా వీధులు, రహదారులు, ఇళ్ల నడుమ మురుగునీరు నిలిచి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతి ఏటా వానాకాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ,చికున్ గున్య,మెదడువాపు, ఫైలేరియా,అతిసారం, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణ ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందించాలి. ఆసుపత్రుల్లో వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలి. ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించుకోవాలి. పల్లె ప్రాంతాల నుంచి ఆసుపత్రులకు వచ్చే రోగులకు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారితో స్నేహపూర్వకంగా మెలిగి వైద్యం అందించాలి. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా కావలసిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉంచాలి. అత్యవసర మందులు ఆసుపత్రుల్లో సమయానికి లేకపోతే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వైద్య ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ, సంక్షేమ హాస్టళ్ల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగ్యూ,మలేరియా,చీకున్ గున్య లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. డ్రైనేజీలు మురుగు నీటితో, చెత్తాచెదారం తో నిండిపోయి ఉన్నాయి. తక్షణమే డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి. వర్షాకాలంలో మంచినీటి బావులలో చెత్తాచెదారం, దుమ్ము ధూళితో నీళ్ళు కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి. నీరు నిల్వ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయించి దోమలు రాకుండా ఫాగింగ్ చేయించాలి. వారానికి రెండు రోజులు డ్రైడే పాటించేలా అధికారులు కిందిస్తాయి అధికారులను ఆదేశించాలి. వర్షాకాలంలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. మలేరియా, చీకున్ గున్య, డెంగ్యూ వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తి చెందడం కారణంగా వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉంటుంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలు ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. అన్ని రకాల మందులతోపాటు నీడిల్స్ కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టాలి. బిపి, హెచ్ఐవి, షుగర్ రోగుల పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన సేవలందించాలి. ప్రభుత్వ వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించడంలో విఫలం చెందటంతో ప్రజలు ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. స్తోమత లేకపోయినా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలో నిర్లక్ష్యం మూలంగా, సకాలంలో వైద్యం అందించకపోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి.మలేరియా, చీకున్ గున్య, ఫైలేరియా, డెంగ్యూ, జ్వరాలు మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారా, కలరా, రక్త విరోచనాలు, టైఫాయిడ్, వ్యాధులు రాకుండా గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. పాము తేలు కాటు మందులను అందుబాటులో ఉంచాలి. పాము తేలు కాటుకు గురైన ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో మంత్రాలు, నాటు వైద్యులను సంప్రదించి ఆలస్యం చేయడం మూలంగా మరణాలు సంభవిస్తున్నాయి. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించి రోగాల బారి నుండి ప్రజలను కాపాడే విధంగా వైద్య సిబ్బంది చొరవ చూపాలి. సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ ముందస్తు చర్యలు చేపట్టాలి. అన్ని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఓఆర్ఎస్ పొట్లాలు అందుబాటులో ఉంచాలి. గ్రామపంచాయతీలు, పురపాలికల్లో నీటి క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలి. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజల వద్దకు ప్రతి ఇంటింటికి వెళ్లి జాగ్రత్తలు తెలియజేయాలి. ఇళ్లలోని కుండీలు, కూలర్లు వంటి వాటిలో ఉన్న నీటిని పారబోసేలా చైతన్యం చేయాలి. గ్రామాలు కాలనీల్లో ని ఖాళీ స్థలాల్లో నీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలి. కానీ ప్రస్తుతం ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా, వైద్యులు సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరించడంతో గ్రామాల్లో ఇవేమీ అమలు కావడం లేదు. సీజనల్ వ్యాధులు ముంచుకొస్తున్న వేళ ముందస్తు చర్యలు చేపట్టి గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి, పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ప్రజలు, ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు కోరుతున్నారు.

# వృద్ధులపై ప్రభుత్వం వివక్ష?

- కొత్త పెన్షన్ల మంజూరులో వృద్ధులకు దక్కని చోటుకళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నా కనిపించని ఫలితంవృద్ధులకు ఆసరా ఏది?




**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:**మంథని నియోజకవర్గంలో కొత్త పెన్షన్ల మంజూరుపై వృద్ధుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వయోభారం, ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసరా కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు కొత్త పెన్షన్ల మంజూరులో తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నెలల తరబడి దరఖాస్తులు చేసుకుని కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నా ఫలితం కనిపించడం లేదని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసరాగా నిలవాల్సిన కుటుంబ సభ్యులు కొందరు పట్టించుకోకపోవడం, ప్రభుత్వం నుంచి పెన్షన్ అందకపోవడంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని వృద్ధులు వాపోతున్నారు. "కన్నవారు కనికరించరు.. ప్రభుత్వం కరుణించదు" అన్నట్లుగా తమ భవిష్యత్తు త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియలో అర్హులైన వృద్ధులకు ప్రాధాన్యత కల్పించి, వారి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వృద్ధులు వేడుకుంటున్నారు. వృద్ధాప్యంలో తమకు ఆసరాగా నిలిచేలా ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# కన్నాల గ్రామంలో హర్ గర్ జల్ కార్యక్రమం



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి** మంతని మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య ఆధ్వర్యంలో ఏఈ ఆర్డబ్ల్యూఎస్ కీర్తనతో హర్ గర్ జల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి సరఫరా వ్యవస్థ పైపులైన్ నిర్వహణ నీటి సరఫరా పరిస్థితిలను పరిశీలించడంతో పాటు వివిధ వార్డుల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పైప్లైన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సక్రమంగా త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఏఈ కీర్తన సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య గ్రామ వార్డు సభ్యులు ముసుగుల కృష్ణవేణి చంద్రు పద్మ కావటి రజిత గ్రామ కార్యదర్శి మధుకర్ లక్ష్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చిన్ననాటి పాఠశాలకు ప్రింటర్ విరాళం

- కళ్లేపల్లి ప్రాథమిక పాఠశాలకు బుర్ర దత్తాత్రేయ గౌడ్ సేవ



**బెజ్జంకి, ఆగస్టు 12 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బుర్ర దత్తాత్రేయ గౌడ్ ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. తాను చిన్ననాట చదువుకున్న పాఠశాల కు తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రింటర్‌ను అందించినట్లు తెలిపారు.విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమైన ఏ వస్తువైనా తన వంతు సహాయం అందిస్తానని దత్తాత్రేయ గౌడ్ తెలిపారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిగుల్లా మోహన్, ఉపసర్పంచ్ శేషి గౌడ్, ప్రధానోపాధ్యాయులు నజీర్, వార్డు సభ్యురాలు బుర్ర పద్మ, కాంగర్ల మోహన్, బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర శ్రావణ్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పనుల్లో స్పీడు పెంచాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

- అర్హులకే ఇండ్లు ఇస్తాం. లబ్ధిదారుల జాబితా పరిశీలిస్తున్నాం.
- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు.







**హుజూర్నగర్ ఆగస్టు 12 (ప్రజావాణి)** హుజుర్ నగర్ లో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, చిన్న చిన్న లోపాలు ఉన్నా వెంటనే రెక్టిఫై చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హుజుర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

ప్రతి బ్లాక్‌లో ఇన్స్పెక్షన్లు.

ఇటీవల మంత్రి ఆదేశాల మేరకు హౌసింగ్ యూనిట్లలోని ప్రతీ బ్లాక్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇండ్లలో ఉన్న చిన్న చిన్న లోపాలను గుర్తించి, వాటి జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇండ్లతో పాటు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని సూచించారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులు వేగవంతం.

ఇండ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణాలు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేయిస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను హెచ్చరించారు.

1,805 మందితో తాత్కాలిక జాబితా

ఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ప్రాథమికంగా 1,805 మంది అర్హులైన లబ్ధిదారులతో జాబితాను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అయితే ఈ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రత్యేక బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. అర్హత లేని వారి పేర్లు ఉంటే తొలగిస్తామని, నిజమైన పేదలకు మాత్రమే ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, పిడి హౌసింగ్ జబ్బర్ హేహ్మద్, తహసిల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, గుద్దేదారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించడమే ఏచూరికి నిజమైన నివాళి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావుద




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 12:** సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడటమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు అన్నారు.సీతారాం ఏచూరి జయంతిని పురస్కరించుకుని బుధవారం పెద్దపల్లి శాంతినగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మార్క్సిజాన్ని అధ్యయనం చేసిన ఏచూరి, భారతదేశంలో సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు. పార్లమెంటు సభ్యుడిగా అనేక ప్రజా సమస్యలను ప్రస్తావించడంతో పాటు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన కీలకంగా పనిచేశారని అన్నారు. వామపక్ష, లౌకిక శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఏచూరి ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి, ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజా ఉద్యమాల వైపు అడుగులు వేసి త్యాగనిరతితో పనిచేసిన యోధుడు సీతారాం ఏచూరి అని ముత్యంరావు కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వామపక్ష పార్టీలు మరింత బలంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, శ్రీనివాస్‌రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పది పాస్ కాకుండానే డాక్టర్లు అవుతున్నారు...

- ఆర్ఎంపీ వైద్యం వికటించి మరణించిన వార్తల విషయం తెలిసిందే.
- అసలు ఆర్ఏంపి అవ్వాలంటే ఏం చదవాలి..?..అర్హత ఏమిటి?....






**ఆగస్టు 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లో ఆర్ఎంపీ పేరుతో వైద్యం చేయాలంటే అర్హత , రిజిస్ట్రేషన్ నిబంధనలు తెలుసుకోవాలి. గుర్తింపు పొందిన వైద్య విద్య లేకుండా అల్లోపతి చికిత్స , మందులు , ఇంజక్షన్లు ఇవ్వడం చట్ట పరమైన సమస్యలకు దారితీయొచ్చు. కేవలం ప్రైవేట్ సంస్థల ఆర్ఎంపి సర్టిఫికెట్లు డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే హక్కు ఇవ్వవు. అయితే , తాజాగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లోని బస్వాపురంలో ఆర్ఎంపీ అని చెప్పుకునే వ్యక్తి 14 ఏళ్ల బాలికకు ఇంజెక్షన్ ఇవ్వడంతో ఆమె చనిపోయిందని బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేవలం జలుబు తో కాస్త నలతగా ఉందని బాలికను తల్లిదండ్రులు ఆ ఆర్ఎంపీ వద్దకు తీసు కెళ్లారు. అయితే ఆ వ్యక్తి ఏదో గుర్తు తెలియని ఇంజెక్షన్ ఇవ్వడంతో బాలిక మరణించింది. దీంతో తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్‌లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఆర్ఎంపీ వైద్యుల వైద్యం పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న క్లినిక్‌లు నిర్వహిస్తూ వైద్యం చేసే వారిని సాధారణంగా ఆర్ఎంపీలు అని పిలుస్తుంటారు. వైద్య ఆరోగ్యశాఖ అనుమతు లు లేకుండా క్లినిక్ లు పెట్టి ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతున్న ఆర్ఎంపీలను ప్రభుత్వ అధికారులు గుర్తించి అట్టి క్లినిక్లను సీజ్ చేయాలని , సదరు ఆర్ఎంపి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు. కనీస అనుభవం అర్హత లేని ఆర్ఎంపీలు జ్వరానికి జలుబుకు తలనొప్పికి ఎలాంటి మందులు ఇవ్వాలో కూడా సరిగా తెలవదంటూ ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# కుమార్తెను కాపాడి గొర్ల కాపరి దుర్మరణం

● (ఆర్ కె) రాజు మరణంతో బోయిన్ పేట్ లో విషాదఛాయలు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:**మంథని మున్సిపాలిటీ పరిధిలోని బొక్కల వాగులో ప్రమాదవశాత్తు పడి ఐదవ వార్డు గొల్లగూడెం కు చెందిన గొర్ల కాపరి పర్వవేణ (ఆర్ కె) రాజు మృతి చెందిన విషాద ఘటన బుధవారం మంథని పట్టణంలో చోటుచేసుకుంది.మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటకు చెందిన పర్వవేణ రాజు గొర్ల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజువారీ పనిలో భాగంగా గొర్లను బొక్కల వాగు దాటిస్తున్న సమయంలో ఆయన కుమార్తె ప్రమాదవశాత్తు వాగులో పడింది. దీంతో కుమార్తెను కాపాడేందుకు రాజు వాగులోకి దూకాడు.కుమార్తెను కాపాడినప్పటికీ రాజు వాగులో మునిగి మృతి చెందాడు. నవమాసాలు మోసి కన్న కూతురిని ప్రమాదం నుంచి కాపాడి తండ్రి ప్రాణాలు కోల్పోవడంతో బోయినిపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న మంథని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# జీవిజి రాంజీ ఎఫ్.ఏ ల తొలి మండల కమిటీ ఎన్నిక

● అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సత్యం




**ప్రజావాణి,ఇనుగుర్తి:**విబిజి రాంజీ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఇనుగుర్తి మండల నూతన తొలి కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కేంద్రంలో జరిగిన వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశమై సంఘం మండల అధ్యక్షునిగా కోమటిపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దొండ శ్రీనివాస్ ను, ప్రధాన కార్యదర్శిగా చిన్ననాగారం ఎఫ్.ఎ గుర్రం సత్యం లను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఇనుగుర్తికి చెందిన గుజ్జునూరి లక్ష్మయ్య, కోశాధికారిగా లాలు తండా ఎఫ్ఏ బానోతు రమేష్, సహాయ కార్యదర్శిగా చిన్న ముప్పారం ఎఫ్ ఏ మల్లం వెంకన్న లను ఎంపిక చేశారు.ఈసందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్,సత్యం మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించినందుకు వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. బిబిజి రాంజీ ఎఫ్ఏ ల సమస్యల ను అందరి సహకారంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో బండారి పార్థసారధిని మర్యాదపూర్వకంగా కలిశారు. సంబంధిత కమిటీకి చెందిన పేర్లతో కూడిన పత్రాన్ని అందజేశారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో గోష్టి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ డ్రైవ్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 12:** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం గోష్టి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గోష్టి టీమ్ హెచ్ఓడీ విశ్వరూపిణి, హెచ్ఆర్ నఫీజా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వర్క్ ఎన్విరాన్‌మెంట్, జాబ్ రోల్స్, కెరీర్ ప్రాస్పెక్ట్స్, వర్క్ ఎక్స్‌పీరియన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల కెరీర్‌కు ఉపయోగపడే అంశాలను వివరించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు.ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొని తమ రెజ్యూమ్‌లను అందజేశారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిన గోష్టి ఇంటర్నేషనల్ ఫౌండేషన్ టీమ్‌ను కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆస్పత్రుల దోపిడి అరికట్టాలి.. ప్రేమన్న డిమాండ్..



**ప్రజావాణి శాయంపేట:**వరంగల్ జిల్లాలో పేదలు సామాన్య ప్రజలు ఎక్కువగా ఉన్నారని. కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నారని... అలాంటి పేదవారు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళితే.. అక్కడ సిబ్బంది వారు అన్నీ టెస్ట్ ల పేరుతో . విపరీతముగా డబ్బులు దోచుకుంటున్నారని ... ఆసుపత్రి కి వెళ్లితే ఏదో జబ్బు ఉందని చెప్పి బిల్లులు వసూలు చేస్తున్నారని. .తెలంగాణ పేదల రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రేమన్న అన్నారు.. ప్రైవేట్ లేని ఆసుపత్రులు ఉండాలని.. దోపిడీ లేని ఆసుపత్రులు నిర్మాణం చెయ్యాలని ..పేదల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని.. దేవుడి తర్వాత డాక్టర్ దేవుడని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి కొట్టే పుష్ప రాజ్.ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు సామల భాస్కర్. మాతంగి శ్రీను జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలకు తడుస్తున్న అంగన్వాడి కేంద్రం



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12.**కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వర్షాలకు వర్షపు నీరు లోనికి రావడంతో తాత్కాలికంగా వేరే చోటికి మార్చారు. ప్లాంట్ దగ్గరున్న అంగన్ వాడి కేంద్రం కట్టి దశాబ్దం గడుస్తున్నా దానీకి ప్లాస్టింగ్ చేయకపోవడం వల్ల తాత్కాలికంగ అందులో నడుస్తున్న కేంద్రం కురుస్తున్న వర్షాలకు షాబ్ ఉరుస్తుండటం వల్ల కేంద్రం మూతబడింది.కేంద్ర నిర్వాహకురాలు గుమ్మడి శారద కేంద్రాన్ని వేరే చోటికి మార్చారు.తెలంగాణ వచ్చి దశాబ్దం దాటిన ప్రజాప్రతి నిధులు మారుతున్నరు తప్ప ప్రజల సమస్యలు తీరడం లేదని గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. 2024,మార్చి 3 రోజు రొంపికుంట ముఖ చిత్రంలో అంగన్ వాడి కేంద్రాల చిత్రాలు అని దినపత్రికల ద్వారా విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, స్పందించిన జిల్ల కలెక్టర్ నిధులు కేటాయించగ తెనుగుపల్లె కేంద్రం పనులు నడుస్తుండగ ఎస్టీ వాడ కేంద్రం పూర్తికాగ వాటర్ ప్లాంట్ దగ్గరున్న కేంద్రం పనులు మొదలు కాక మూతబడిందని కమాన్ పూర్ మండలం అభివృద్ధి అధికారికి సమస్యపై వినతి పత్రంఅందజేసినట్లు సామాజిక కార్యకర్త కూచన మల్లయ్య మహర్షి తెలిపారు .

# వర్షాలకు కూలిపోయిన పాత ఇల్లు..

● నిరాశ్రయురాలైన ఒంటరి మహిళ
● ప్రభుత్వం స్పందించి కొత్త ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు



**కొనరావుపేట, ఆగస్టు 13 (ప్రజావాణి):**కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఒంటరి మహిళ శ్రీ రామోజీ సుజాతకు ఉన్న ఏకైక నివాసం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసి పూర్తిగా కూలిపోవడంతో ఆమెకు నిలువనీడ లేకుండా పోయింది. దీంతో ఎక్కడ తలదాచుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.సుజాత ఎన్నో ఏళ్లుగా తన తల్లిదండ్రులతో కలిసి అదే పాత ఇంట్లో నివసించింది. ఇటీవల ఆమె తల్లిదండ్రులు మృతి చెందడంతో ప్రస్తుతం ఆమె ఒంటరిగానే జీవిస్తోంది. ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా ఉండటంతో బీడీలు చుడుతూ వచ్చే ఆదాయంతో జీవనోపాధిని కొనసాగిస్తోంది.ఇల్లు శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని తెలిసినా, ఆర్థిక స్థోమత లేక మరమ్మతులు చేయించుకోలేకపోయినట్లు సుజాత తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాత ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ప్రస్తుతం తలదాచుకునేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆమె అర్హతను పరిశీలించి ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు చేయడంతో పాటు, ఇల్లు నిర్మించే వరకు తాత్కాలికంగా సురక్షితమైన వసతి కల్పించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం



"గత కొంతకాలంగా ఒంటరిగా జీవిస్తున్న సుజాతకు ఉన్న ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడం బాధాకరం. ఆమె పరిస్థితిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరఫున ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తాం."

కచ్చకయల బలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, సుద్దాల

### నాకు దిక్కు ఎవ్వరు లేరు



"తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్నాను. బీడీలు చుడుతూ వచ్చే డబ్బులతోనే నా జీవనం కొనసాగుతోంది. వర్షాలకు ఉన్న ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ప్రస్తుతం ఎక్కడ ఉండాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. నా పరిస్థితిని అధికారులు మానవతా దృక్పథంతో పరిశీలించి, నాకు నూతన ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను."

రామోజీ సుజాత, సుద్దాల గ్రామం

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి...

● యుఎస్ పిసి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
● పెండింగ్ సమస్యల పరిష్కారంకై తహసిల్దార్ శారదకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేత

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 12(ప్రజా వాణి)** నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుఎస్ పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ యుఎస్ పిసి ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు.ఈసందర్భంగా యూఎస్ పిసి స్టీరింగ్ కమిటీ నాయకులు పాపావత్ యాదగిరి నాయక్,బాలాజీ నాయక్, మాచర్ల సుందర్ కుమార్, షరీఫ్, జబ్బ



వీరస్వామి, కబ్బాకుల వెంకన్న ప్రసంగిస్తూ,పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డిఏ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపీఎస్ ను రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్స్ ను రెగ్యులరైజ్ చేయాలని, ఎంఆర్ సి, ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని



డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శారదకు యుఎస్ పిసి సంఘాల నాయకులు అందజేశారు.ఈకార్యక్రమంలో సంతు వెంకట్ రెడ్డి,బాల్య, సీతారాములు, కన్నయ్య వెంకట్రావు, శ్రీను, రామనాథం,పార్వతి, విజయ,రమేష్,లచ్చిరాం, ప్రసాద్,రవీందర్, శోభన్ బాబు,కిరణ్ కుమార్,అనిల్ కుమార్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో భద్రత మరింత పటిష్టం

● ప్రతి దుకాణం,ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
● ఎల్కతుర్తి సీఐ పులి రమేష్

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ప్రజలు,వ్యాపారులు ముందస్తు జాగ్రత్తగా తమ దుకాణాలు,ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులిరమేష్ సూచించారు.గ్రామాల్లో చిన్న,పెద్ద అనే తేడా లేకుండా ప్రతి కిరాణా షాప్,ఇతర వ్యాపార సంస్థల ముందు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.ఒక సీసీ కెమెరా వంద మంది కాపలా కాసినంత విలువైనదని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి వీలైనంత వరకు తమ ఇళ్ల ముందు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గ్రామాల్లో గల్లీగల్లీలో చిన్న చిన్న దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగించే వ్యాపారులు కూడా తమ దుకాణాల



వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాల్లో జరుగుతున్న చిన్నచిన్న చోరీలు,అనుమానాస్పద కార్యకలాపాలను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది తమ ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంటి బయట లేదా పరిసర ప్రాంతాల్లో ఉంచుతున్నారని విలువైన వస్తువులను తప్పనిసరిగా ఇంటి లోపల భద్రంగా ఉంచాలని సూచించారు. కొంత ఖర్చు అయినప్పటికీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే ఇళ్లు,దుకాణాలకు భద్రత మరింత పెరుగుతుంది గ్రామాల్లో తిరుగుతూ ప్లాస్టిక్ బాటిళు ,,గాజు సీసాలు,ఇతర పాత వస్తువులను సేకరించే వ్యక్తులు కూడా ఉంటారని,వారు ఎక్కడికి వెళ్తున్నారు,ఏం చేస్తున్నారు అనే విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి,అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలిపాలనీ ఎల్కతుర్తి సీఐ పులిరమేష్ అన్నారు.

# పుస్తకం మనిషిని ఉన్నతీకరిస్తుంది...

● ఘనంగా డా. ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ వేడుకలు.
● పాఠకులకు జాతీయ గ్రంథాలయ దినోత్సవ శుభాకాంక్షలు.
● యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధా లయ సంస్థల చైర్మన్ ఎం.డి ఓవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ.

**ఆగస్టు 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో "భారత గ్రంథాలయ పితా మహుడు" డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 132వ జయంతిని పురస్కరించు కుని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు ఎం.డి ఓవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ముందుగా డా. ఎస్.ఆర్.



రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎం.డి. ఓవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ మాట్లాడుతూ భారత దేశంలో గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి , సమాజంలో పఠనాసక్తిని పెంపొందించ డానికి డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన ప్రతిపాదించిన గ్రంథాలయ శాస్త్ర ఐదు సూత్రాలు నేటికీ ప్రపంచ వ్యాప్తంగా ప్రామాణికంగా నిలుస్తున్నాయి. పుస్తకాలు కేవలం జ్ఞాన భాండా గారాలు మాత్రమే కాకుండా , విద్యార్థులు , యువత తమ భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవడానికి మార్గదర్శకాలు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు , నిరు ద్యోగులకు జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నాణ్యమైన పుస్తకాలు మరియు వసతులు అందుబాటులో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. పాఠకు లు , విద్యార్థులు , డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చు కోవాలని , జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయా లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు , శాఖా గ్రంథపాలకులు సిబ్బంది , పాఠకులు , పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో తదుపరి దశకు సన్నద్ధం కావాలి.. !

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన ప్రజలు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్.ఐ.ఆర్. తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియాతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలు, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, అవసరమైన ధృవపత్రాల సమర్పణ, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను రెండు పర్యాయాలు పొడిగించిందని తెలిపారు. ప్రస్తుతం తొలి దశ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి దశకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

10 లక్షల 85 వేల 927 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్‌లి

ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాలు (87.31 శాతం) మేర డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. సేకరించిన ఫారాల్లో 43,131 మంది మ్యాపింగ్ చేయబడలేదని, వీరికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవపత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ధృవపత్రాన్ని సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి అవసరమైన ధృవ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఎస్.ఐ.ఆర్. డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తింపులి

జిల్లాలో 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది మొత్తం ఫారాల్లో 10.67 శాతం అని చెప్పారు. పేర్ల స్పెల్లింగ్‌లో తేడాలు, తల్లిదండ్రులు--పిల్లల మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉండటం తదితర కారణాలతో అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. వీటిని కేవలం డేటాలోని లోపాలుగా పరిగణించకుండా, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం అవసరమైన సవరణలు చేపడతామని తెలిపారు.

1,57,854 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు

జిల్లాలో 1,57,854 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించలేదని కలెక్టర్ తెలిపారు. వీరిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని చెప్పారు. క్షేత్రస్థాయి విచారణలో 33,380 మంది మరణించిన ఓటర్లు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1,01,000 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. మరో సుమారు 11 వేల మంది వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేకపోయారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన లో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు

ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇతర ప్రాంతంలో తనకు ఓటు హక్కు లేదని ప్రకటిస్తూ



అవసరమైన డిక్లరేషన్‌తో పాటు సంబంధిత వివరాలు, ధృవపత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులైన పౌరులు ఫారం–6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పుట్టిన తేదీకి అనుగుణంగా ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ఆధారాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఈఆర్ఓ సంబంధిత ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

జనన తేదీ ఆధారంగా ధృవపత్రాల సమర్పణ

ఎన్యూమరేషన్ వివరాలపై వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈఆర్ఓలు నోటీసులు జారీ చేసి, సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈఆర్ఓలు తీసుకున్న నిర్ణయంపై నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. ఈ మీడియా సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపర్ విద్యార్థికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.10,000 నగదు బహుమతి



**చిలిపిచెడ్.ఆగస్టు 13 ప్రజా వాణి :** చిలిపిచెడ్ మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచిన్గాను సోమక్కపేట విద్యార్థి మణికంఠ గౌడ్ కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తరఫున రూ.10,000 నగదు మెదక్ సీనియర్ ఏరియా మేనేజర్ విమలాదేవి చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సీనియర్ ఏరియా మేనేజర్ శ్రీమతి విమలాదేవి, శివానంద్ గౌడ్, వీజూ విఠల్ తదితరులు మణికంఠ గౌడ్ ని అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలోమరింతఆత్మవిశ్వాసం పెరుగుతుందనిపేర్కొన్నారు. మణికంఠ గౌడ్ నీ ఆదర్శంగా తీసుకొని ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు కూడా మండల స్థాయిలో కాకుండా జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచాలనితెలియజేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థి సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో దోహదపడిం దన్నారు. విద్యార్థికి నగదు బహుమతి అందించి ప్రోత్సహించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మండల విద్యాధికారి పి విటల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దూకుడుతోనే శిలాఫలకం కూలింది..

● 'కూల్చేశారా?' అనడం అవాస్తవం.. పంచాయతీ సిబ్బంది స్పష్టీకరణ..

● కళ్లెదుటే ఘటన జరిగిందన్న అటెండర్ విమల.. కార్యదర్శి వివరణ..



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆవిష్కరించిన శిలాఫలకం కూలిపోవడంపై తలెత్తిన అనుమానాలకు పంచాయతీ సిబ్బంది తెరదించారు. శిలాఫలకాన్ని ఎవరూ కూల్చలేదని, కోతులు దూకి గద్దెను ఊపడంతోనే శిలాఫలకం కిందపడిందని పంచాయతీ అటెండర్ విమల స్పష్టం చేశారు. శిలాఫలకం కూలిపోయిన సమయంలో తాను అక్కడే ఉన్నానని విమల తెలిపారు. కోతులు దూకడంతో గద్దె కదిలి శిలాఫలకం కిందపడిందని పేర్కొన్నారు. దాదాపు పది రోజుల క్రితమే ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. పంచాయతీ కార్యాలయానికి పింఛన్ కోసం వచ్చే వృద్ధులు గద్దెపై కూర్చునేందుకు వెళ్తుండటంతో అది ప్రమాదకరంగా మారకుండా గతంలోనే కర్రను ఆసరాగా పెట్టినట్లు వివరించారు. శిలాఫలకం కూలిపోవడానికి కోతుల దూకుడు తప్ప మరే కారణం లేదని ఆమె తేల్చిచెప్పారు.కాగా, పంచాయతీ కార్యదర్శి రాజారాంను వివరణ కోరగా.. తాను విధుల్లో చేరి కేవలం నాలుగు రోజులే అవుతోందని తెలిపారు. శిలాఫలకం కూలిపోయిన విషయం తనకు తెలియదని, మీడియా మిత్రులు అడిగినప్పుడు తనకు తెలిసిన మేరకు సమాధానం ఇచ్చానని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. అటెండర్ విమల ఘటనకు ప్రత్యక్ష సాక్షిగా ఉందని, ఆమె చూస్తుండగానే కోతులు దూకడంతో గద్దె కూలిందని సిబ్బంది వివరించారని కార్యదర్శి తెలిపారు.దీంతో శిలాఫలకం కూలిపోవడంపై జరుగుతున్న అనుమానాలకు పంచాయతీ సిబ్బంది వివరణతో స్పష్టత వచ్చినట్లైంది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కూల్చారన్న ప్రచారానికి ఆధారాలు లేవని సిబ్బంది స్పష్టం చేశారు.

# ఐక్యమత్యానికి ప్రతీక వందేమాతరం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12** ఐకమత్యానికి ప్రతీక వందేమాతర గీతం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ని అంగడి బజార్ వద్ద ప్రముఖ నృత్యకళకారుడు కొరియోగ్రాఫర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో రూపొందించిన వందేమాతరం పాటను తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఎంపీడీవో సాధినేని ప్రియాంక ఆర్ ఐ స్రవంతి గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు,పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. మాతృత్వానికి ప్రతీక వందేమాతర గీతం అని కులమతాల కు అతీతంగా ఆలపించే గీతం వందేమాతరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్ మాట్లాడుతూ.. వందేమాతరం గీతంలో తాను నటించడం నా పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని అన్నారు. అలాగే ఈ పాట మొత్తం గుండారం పరిసర ప్రాంతాల్లో తీయడం జరిగిందని దీనికిగాను కళాకారులు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. అలాగే పాటలో దాసరి రామస్వామి,జబ్బార్ ఖాన్ వీర్ల ప్రశాంత్,మ్యాజిక్ శశి, తజావత్ పవన్ కళ్యాణ్, ఆసంపల్లి సౌమ్య, మడిపోజు మౌనిక,మరి పోజు మానస,గుగులోతు ఝాన్సీ,శివ,నటించడం జరిగిందని పేర్కొన్నారు. కెమెరామెన్ గా ఉప్పు నారాయణ వహించగా ఎడిటింగ్ మెహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోయడ సతీష్,దాసరి పల్లె ఉపసర్పంచ్ సతీష్, కార్యదర్శి బచ్చల ప్రసాద్,దామెర దేవయ్య, సామ్రాట్ రాజేష్,లల్లు, నగునూరి నరసయ్య, మెడగొని శ్రీనివాస్, కళాకారులు దాసరి రామస్వామి,జబ్బార్ ఖాన్, మడిపోజు మానస,కాంపల్లి సౌమ్య ప్రజలు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ల పై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష...?

- కొత్త పెన్షన్ల మంజూరులో వృద్ధులకు దక్కని చోటు.
- కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నా కనిపించని ఫలితం వృద్ధులకు ఆసరా ఎక్కడ.?
- కన్నవారు కనికరించరు.. ప్రభుత్వం కరుణించదు...

**ఆగస్టు 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండు నియోజకవర్గలలో కొత్త పెన్షన్ల మంజూరు పై వృద్ధుల్లో ఆందోళన వ్యక్త ఏమవుతోంది. వయో భారం , ఆర్థిక ఇబ్బంది లతో ప్రభుత్వ ఆసరా కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు కొత్త పెన్షన్ల మంజూరులో తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే విమర్శలు బలంగా విని పిస్తున్నాయి. నెలల తర బడి దరఖాస్తులు చేసు కుని కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నా ఫలితం కనిపించడం లేదని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసరాగా నిలవాల్సిన కుటుంబ సభ్యులు కొందరు పట్టించు కోకపోవడం , ప్రభుత్వం నుంచి పెన్షన్ అందకపోవడంతో తమ పరిస్థితి


చేయూత పెన్షన్లకు అవసరమైన పత్రాలు

దయనీయంగా మారిందని వృద్ధులు వా పోతున్నారు. "కన్నవారు కనికరించరు..ప్రభుత్వం కరుణించదు" అన్నట్లుగా తమ భవిష్యత్తు



త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియలో అర్హులైన వృద్ధులకు ప్రాధాన్యత కల్పించి , వారి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వృద్ధులు వేడుకుంటున్నారు. వృద్ధాప్యంలో తమకు ఆసరాగా నిలిచేలా ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని కోరు తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సాకు ఇసుక మాఫియా సోకు

- మానేరును మింగేస్తున్న ఇసుక మాఫియా..!
- పట్టించుకోనిమైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు
- నది గర్భంలోనే జేసీబీలు.. యథేచ్ఛగా ట్రాక్టర్లలో లోడింగ్
- ప్రభుత్వ ఖజానాకు ఆదాయం.. పర్యావరణా నికి తీరని నష్టం..!

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:**మంథని మండలం గోపాల్ పూర్ మానేరు నదిని ఇసుక మాఫియా అప్పనంగా మింగేస్తోందనే విమర్శలు తీవ్ర స్థాయిలో వినిపిస్తున్నాయి. చట్టాలు, నిబంధనలు, న్యాయస్థానాల ఆదేశాలు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంథని మండలం గోపాల్ పూర్ చెక్ డ్యామ్ వద్ద జరుగుతున్న ఇసుక తవ్వకాల తీరుచూస్తే అధికార యంత్రాంగం పూర్తిగా చేతులెత్తేసిందా, లేక అక్రమాలకు మౌనమద్దతు ఇస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిబంధనలకు తూట్లు.. నది మధ్యలోనే దందా.. :

ఇందిరమ్మ ఇళ్లకు కావాల్సిన ఇసుక అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా రేయింబవళ్లు ఇసుక రవాణా చేస్తున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సాగుతున్న వేళ ఇసుక మాఫియా ట్రాక్టర్ ఇసుకకు దూరాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 2500 వరకు వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజు చీకటి పడగానే ట్రాక్టర్లు అక్కడికి చేరుకోవడం రాత్రంతా ఇసుకను లోడ్ చేసుకోవడం తెల్లవారేసరికి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతున్నది. కొన్నిసార్లు మంథని



నడిబొడ్డు నుంచి పట్టపగలు ఇసుక రవాణా చేస్తున్న పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోకపోవడంతో నదిని కాపాడాల్సిన వ్యవస్థే నదిని దోచుకునే వారికి అనుకూలంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

టీజీఎండిసి అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా..? :

అక్రమాలను అరికట్టాల్సిన (టీజీఎండిసి) అధికారులు, గనుల శాఖ సిబ్బంది, సంబంధిత యంత్రాంగం ఎక్కడ ఉందని స్థానికులు నిలదీస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక తరలిస్తూ తిరుగుతున్నా అధికారులకు కనిపించడం లేదా? లేక కనిపించినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు మౌనం ఇసుక మాఫియాకు ధైర్యాన్ని ఇస్తోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఎన్.జి.టి ఆదేశాలు బుట్టదాఖలా..?: మానేరు నదిలో అక్రమ ఇసుక తవ్వకాలపై గతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) తీవ్రఆగ్రహం వ్యక్తంచేసి, నిబంధనలు తప్పనిసరి గా పాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.

ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం యథాతథ పరిస్థితులే కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. న్యాయ స్థానాల ఆదేశాలకే విలువ



లేకపోతే సాధారణ ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నిస్తున్నారు.

పర్యావరణంపై తీవ్ర ప్రభావం: అధిక లోతులో ఇసుక తవ్వకాల వల్ల నది సహజ ప్రవాహం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగర్భ జలాలు తగ్గి పోవడం, నదిఒడ్లు కుంగిపోవడం, సమీప వ్యవసాయ భూము లు దెబ్బతినడం, భవిష్యత్తులో వరదల ముప్పు పెరగడం వంటి తీవ్రమైన పరిణామాలు సంభవించే అవకాశం ఉంద ని చెబుతున్నారు. కొద్దిమంది లాభాల కోసం ప్రకృతిని శాశ్వతంగా నాశనం చేస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం :

స్థానిక అధికార యంత్రాంగ వ్యవస్థలు నిర్వీర్యం కావడంతో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందంతో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న బాధ్యులైన అధికారులు, అక్రమాలకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే మానేరు నది పూర్తిగా ఇసుక మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటిఐ,ఎటిసి లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**జైపూర్, ఆగస్టు 12, ప్రజావాణి:**2026–2027 విద్యా సంవత్సరానికి గాను శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐ.టి.ఐ / ఎ.టి.సి (Advanced Technology Centre) లోని వివిధ ట్రేడులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సూచనల మేరకు జైపూర్ మండల వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ ఎంపీడీఓ శ్రీపతి బాపురావు ఆధ్వర్యంలో మిట్టపల్లి, ముదిగుంట గ్రామాలతో పాటు మండల కేంద్రంలోనూ విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థి, విద్యార్థినులకు ఐ.టి.ఐ, ఎ.టి.సి ద్వారా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక కోర్సుల గురించి, వాటి ప్రాధాన్యత గురించి వివరంగా తెలిపినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి పూణే, బెంగళూరు, ముంబై, చెన్నై వంటి మహానగరాల్లోని బహుళజాతి (MNC) కంపెనీలలో మంచి వేతనంతో క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ నవీన్, ముదిగుంట సర్పంచ్ రవికుమార్, ఐ.టి.ఐ కళాశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సౌకర్యాలు




**జైపూర్, ఆగస్టు 12, ప్రజావాణి:**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోందని గ్రామ సర్పంచ్ ఫయాజోద్దీన్ తెలిపారు. మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, షూస్ వంటి వసతులను అందిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను ఉపయోగించుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు జైనోద్దీన్, వార్డు మెంబరు డి.రమేష్, ఉపాధ్యాయులు పి.మంజుల, జి.చక్రధర్, డి.సహదేవ్, జి.సంధ్యారాణి, ఎన్.పద్మ, బి.నవీన్ కుమార్, జి.రవీందర్, కనకయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్'పై అవగాహన



జైపూర్, ఆగస్టు 12, ప్రజావాణి:పిల్లల రక్షణ, భద్రతతో పాటు సామాజిక అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది తెలిపారు. జిల్లా షీ టీమ్ ఎస్.ఐ. హైమ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (టేకుమట్ల)లో బుధవారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ.. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో (POCSO) చట్టం, సోషల్ మీడియా వినియోగం, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్రంగా వివరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా వేధింపులకు గురైతే భయపడకుండా షీ టీమ్ నంబర్ 6303923700 కు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 / 112 నంబర్లకు, సైబర్ నేరాల బారిన పడితే 1930 కు తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు, యువతుల ప్రయాణ సమయాల్లో భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన T-Safe యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు ప్రేమలత, షాహిన్, షీ టీమ్ సభ్యులు వనిత, సతీష్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి వృద్ధులతో సహా అందరికీ చేయూత పెన్షన్లు ఇవ్వాలి.

- సిపిఐ డిమాండ్



గరిడేపల్లి ఆగస్టు 12(ప్రజావాణి) అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలోకి రావటానికి అర్హులైన అందరికీ పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచి,ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడవ సంవత్సరం అవుతున్న నేటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఆగస్టు 15 నాటికి అందరికీ పెన్షన్లు ఇస్తామని దరఖాస్తులు పెట్టుకోమని చెప్పి చివరికి వృద్ధులకు పెన్షన్లు ఇప్పుడు ఇవ్వటం లేదని చెప్పటం ఓటు వేసిన ప్రజలను మోసం చేయడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు సిపిఐ గరిడేపల్లి మండలం సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు అర్హులైన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజన గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి,, తాను ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని అలాగే అధికారం లోకి రాగానే పెన్షన్ పైసలు డబల్ చేసి ఇస్తామని చెప్పిన దానికి, కట్టుబడి పెన్షన్ పైసలు కూడా పెంచి ఇచ్చి పెన్షన్ దారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, తిరగమల్ల కిరణ్, చెవ్వా ఎంకన్న, జోన్లగడ్డ తిరుపయ్య, సైదులు, ఎడవల్లి ఎంకన్న, సుభాని,తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పేద మధ్యతరగతి ప్రజల పొట్ట కొట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుంది



గరిడేపల్లి ఆగస్టు 12 (ప్రజావాణి): గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెస్ భవన్ లో ఈ రోజు సిఐటియు జనరల్ బాడీ మచ్చ వీరస్వామి అధ్య క్షతన జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద మధ్య తరగతి ప్రజల పొట్టగొట్టి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని అన్నారు ఒకే దేశం ఒకే పన్ను అని జిఎస్టి తెచ్చి ప్రతి సరుకు మీద పన్ను విధించారు కానీ పెద్దవాళ్లకు లక్షల కోట్ల రైతులు ఇస్తూ మనకు మాత్రం తినే తిండి మీద ఉప్పు పప్పు నూనె కూరగాయలు మీద పండ్లు పేస్టు మీద పడుకునే మంచం మీద చదువుకునే పుస్తకాల మీద పసి పిల్లలకు వేసే పాలు ప్యాకెట్ మీద కూడా దయాదక్షణ లేకుండా పన్నులు వేసి సామాన్యుల విన్ను ఇస్తున్నారని అన్నారు చాయి బండి కూరగాయల బండి అన్న తేడా లేకుండా శివకీలపై కూడా జీఎస్టీ పన్ను బాధతోనే కేంద్ర ప్రభుత్వాన్ని 12 సంవత్సరాలుగా ప్రజలు పోయటం బాధాకరమని అన్నారు దేశంలో పేదరికం తగ్గిందని 25 కోట్ల మందిని దరిద్ర దేక నుండి పైకి తెచ్చామని చెప్తున్న ఈ కేంద్ర ప్రభుత్వం 81 కోట్ల మందికి రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఏందని అన్నారు బియ్యం పంపిణీ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అన్నారు కార్మిక వర్గాలను దెబ్బతీసిన ప్రభుత్వాలు చాలా కాలం అధికారంలో కొనసాగలేవని అన్నారు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలపై ప్రజలందరూ తిరుగుబాటుకు సన్నతమవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో నిమ్మల సత్యనారాయణ జొన్నల గోవర్ధన వీరయ్య చవ్వాజి సిద్దయ్య బుద్ధి తిరపయ్య చెరుకుపల్లి సాంబయ్య సినపొంగు మట్టయ్య మచ్చ వీరస్వామి వెంకన్న పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారి విధుల్లో అలసత్వం: ఇబ్బందుల్లో అన్నదాతలు!

- కార్యాలయంలో దొరకని వైనం.. ఫిర్యాదులపై స్పందన కరువంటూ రైతుల ఆరోపణలు



వెంకటాపురం (నూగూరు), ఆగస్టు 12 (ప్రజావాణి):మండల పరిధిలో సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో, రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించాల్సిన మండల వ్యవసాయ అధికారి తన విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విత్తనాలు, ఎరువుల కొరతతో పాటు నకిలీల దందాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన సదరు అధికారి, కార్యాలయంలో అందుబాటులో ఉండటం లేదని స్థానిక రైతాంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

ఖాళీ కుర్చీలే దర్శనం -- అవస్థల్లో అన్నదాతలు:

వివిధ రకాల పంటల సమస్యలపై, సబ్సిడీ పథకాలపై వివరణ కోరేందుకు మండల కార్యాలయానికి వస్తున్న రైతులకు ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయని, కనీసం ఫోన్ ద్వారా సంప్రదించినా సరైన స్పందన కరువైందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కొన్ని పురుగుమందుల దుకాణాలపై ఆధారాలతో సహా దరఖాస్తులు సమర్పించినప్పటికీ, అధికారులు వాటిపై తూతూమంత్రంగా నివేదికలు ఇస్తూ కాలయాపన చేస్తున్నారని రైతాంగం ఆరోపిస్తోంది.

ప్రత్యేక బృందంతో విచారణ జరపాలి -- రైతుల డిమాండ్:

క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు, ఉన్నతాధికారులకు అందుతున్న నివేదికలకు పొంతన లేకపోవడం వెనుక సదరు అధికారి నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో అధికారుల తీరుపై ఒక ప్రత్యేక బృందంతో నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అన్నదాతలకు అండగా నిలవాలని వెంకటాపురం మండల రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

# జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు వల్ల ప్రాకృతిక నియమాల తీవ్ర ఉల్లంఘన - వెంటనే మూసివేయాలి

- జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ డిమాండ్.
- జవహర్ నగర్ డంపిం గ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మాజీ కార్పొరేటర్ల సమావేశం.







జవహర్ నగర్ ఆగస్టు 12, (ప్రజావాణి ప్రతినిధి ) జి,హెచ్ఎంసీ, కీసర సర్కిల్ వద్ద ఉన్న రాంకీ ఇంటిగ్రేటెడ్ చెత్త డంపింగ్ యార్డు గత 20 ఏళ్లుగా ప్రాకృతిక నియమాలను,అ పర్యావరణ పరిరక్షణ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అందుకే ప్రజల న్యాయమైన, ప్రజాస్వామికమైన డంపింగ్ యార్డు సమస్యపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మల్కాజిగిరి ఎం.పి. ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గార్లు సుముఖంగా ఉన్నారని అన్నారు. 2026, ఆగస్టు–12, బుధవారం రోజు, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవన్ లో డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి జరుగుతున్న సన్నాహక కార్యక్రమంలో బాగంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన మాజీ ప్రజా ప్రతినిధులశే సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ డంపింగ్ యార్డు మూసివేత డిమాండ్ ను బలపరిచారు. ప్రజా క్షేత్రంలో మరింత ఉధృతంగా తీసుకెళ్ళేందుకు శుక్రవారం రోజు అనగా14 వ తేదీన మరోసారి కార్పొరేట్ల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీలో తమవంతు బాగస్వామ్యం ఉంటుందని స్పష్టం చేశారు. జెండాలు, పార్టీలు, వ్యక్తిగత అభిమానాలకు అతీతంగా జరిగే ప్రజల ఆరోగ్య భద్రత, పర్యవరణ పరిరక్షణ, జీవించే హక్కు కొరకు తమ మద్దతు, సహకారం ఉంటుందని ఆలూరి రాజశేఖర్ సంగీత ప్రకటించారు. భూగర్భ జల కాలుష్యం, సుమారు కోటి యాభై లక్షల మంది విసర్జించే హైదరాబాద్ నుండి తరలి వస్తున్న రోజుకు వేల టన్నుల చెత్త నుండి వచ్చే లీచేట్ నీరు భూమిలోకి ఇంకి, చుట్టుపక్కల నాలుగు మండలాల గ్రామాల ప్రజల బోర్ల నీరు విషపూరితం అయ్యాయని గొడుగు వేణు గుర్తుచేశారు. చెరువులు, కుంటలు, భూగర్భ జలాల నుండి తాగేందుకు ఒక్క చుక్క మంచి నీరు కూడ ఉపయోగ పడని ప్రాంతంగా జవహర్ డంపింగ్ భ్రష్టు పట్టించిందని ఎ.సుబ్రహ్మణ్యం ఆరోపించారు. గాలి కాలుష్యం వలన దుర్గంధం, చెత్త కుళ్లడం వల్ల వెలువడే మీథేన్, అమ్మోనియా వంటి విష వాయువులతో పిల్లలు, వృద్ధులు ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారని మేక లలిత యాదవ్ ఎత్తిచూపారు. ప్రకృతి విధ్వంసానికి కారణ భూతమైన రాంకీ సంస్థ వేల ఎకరాల సారవంతమైన భూమిని చెత్త కుప్పగా మారిందని మనోధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మనుషులు, పక్షులు, జంతువుల ప్రాణాలను తీస్తూ విలువైన, సారవంతమైన నేలను, వ్యవసాయాన్ని పూర్తిగా నాశనమై పోయిందని బింగి సతీష్ గౌడ్ ఆవేదన చెందారు. ప్రజారోగ్య సంక్షోభం, దుర్వాసన, దోమలు, ఈగల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కేసులతో ప్రజలు మానసిక, శారీరిక బాదలను అనుభవిస్తున్నరని కె.సాయికుమార్ తెలియజేశారు. ప్రభుత్వం పర్యావరణ అనుమతులు, ప్రజల అభిప్రాయం లేకుండానే ఈ డంపింగ్ యార్డును విస్తరిస్తోందని, ఇది రాజ్యాంగం ఇచ్చిన పరిశుభ్రమైన వాతావరణంలో జీవించే హక్కుకు పూర్తి విరుద్ధం అని ఆర్.ఎస్. శ్రీనివాస్, పల్లపురవి అన్నారు. ఐ.ఎఫ్.టి.యు. మరియు కోశాధికారి పిశివబాబు, మాజీ ఉపసర్పంచ్, గౌరవ సలహాదారులు ఆర్.నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్, పిడిఎం చంద్రమౌళి, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపె సునీత తదితరులు జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డును వెంటనే మూసివేయాలని, కలుషితమైన భూమి, నీటిని శుద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని,ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం, ప్రత్యామ్నాయ తాగునీరు ఏర్పాటు చేయాలని చెత్త నిర్వహణకు వికేంద్రీకృత, ప్రాకృతిక పద్ధతులను అమలు చేయాలని పై సమావేశంలో గొంతెత్తి నినదించారు. ప్రకృతిని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ పోరాట కమిటీ లక్ష్యం అని ప్రజాప్రతినిధుల ముందు స్పష్టం చేశారు.

# రైతుల సూచన మేరకే నిర్ణయాలుతాగు నీటికి ప్రాధాన్యత ఆలోచనలో ప్రభుత్వంగేట్లు ఎత్తే హక్కు మాజీ ఎమ్మెల్యేకు ఎక్కడిది?



ప్రజావాణి శాయంపేట :చలి వాగు ఆయకట్ట రైతులతో సమావేశం నిర్ణయించి రైతుల సూచన మీరకే నిర్ణయాలు జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి అన్నారు. శాయంపేట మండలంలోని చలివాగు ప్రాజెక్టు తూము, నీటి మట్టాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుచ్చి రెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రతిపక్ష నాయకుల కుట్రలో బలి కావద్దని, తాగునీటికి ప్రాధాన్యత అనంతరం సాగునీటి ఆలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఎల్ నినొ ప్రభావం ప్రపంచమంతా ఉంటే రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వ్యాఖ్యానించడం సరికాదు అన్నారు. రైతులతో రాజకీయం చేయకుండా చిత్తశుద్ధి ఉంటే చలివాగు ప్రాజెక్ట్ ఆయకట్టులో వారికి ఉన్న సుమారు 50 ఎకరాలు సాగు చేయకుండా పేద రైతులకు నీరు పారే విధంగా క్రాప్ హాలిడే ప్రకటించుకోవాలని డిమాండ్ చేశారు. చలి వాగు గేట్లు తానే ఎత్తుతానని రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కు ఆ హక్కు ఎక్కడిది అని ప్రశ్నించారు. మినిమం లెవెల్స్ మెయింటైన్ చేయాలని ఈమధ్య కాలంలో కాంగ్రెస్ నాయకులు ధర్నా చేస్తే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో లిఫ్టింగ్ నిలిపివేయగా ప్రస్తుతం 14 ఫీట్ల నీరు ఉందని గుర్తు చేశారు. లేకుంటే ప్రాజెక్ట్ డేడ్ స్టోరేజ్‌కి చేరేదని అన్నారు.ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని, పంటలు వేశాక నీరు అందక పోతే భారీగా నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులను ఆరుతడి పంటల వైపు మళ్ళించాలని ప్రయత్నాలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే పంటలు వేసిన రైతులకు సాగునీరు తప్పకుండా ఇస్తారని, కొంత ఆయకట్టు రైతులతో మాట్లాడి క్రాప్ హాలిడే ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనధికారికంగా సాగునీరు పారుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్ల చక్రపాణి, మారేపల్లి రవీందర్, అబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చిందం రవి, నిమ్మల రమేష్,వైనాల కుమారస్వామి సర్పంచులు మారబోయిన ప్రభాకర్, మంద దీనా ప్రభాకర్,సతీష్, శివాజీ నాయకులు శ్రీనివాస్ శంకర్ బిక్షపతికుమారస్వామి రావులశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పే స్కేల్ అంశాన్ని క్యాబినెట్‌లో చర్చించి సీఎం దృష్టికి తీసుకెళ్తా....!

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



రాయికల్, ఆగస్టు 12 (ప్రజావాణి): ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సంఘ ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ,ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు. ఈ అంశాన్ని రానున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫీల్డ్ స్థాయిలో కీలకంగా పనిచేస్తున్నామని,తమకు పే స్కేల్‌తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీబీజీ రాంజీ(ఉపాధి హామీ) పథకంలో గత 20 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్నామని,ఇందులో 90 శాతం మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారమే ఉన్నామని అన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తూ పనిచేస్తున్నామని,గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ల ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు వేతనాలు పెంచలేదని,ఉద్యోగ భద్రత కల్పించలేదని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఫీల్డ్ అసిస్టెంట్లతో చర్చలు జరిపి సానుకూలంగా ఉన్నామని చెప్పి సంవత్సరకాలం దాటిపోయిన ఇప్పటికీ ఏ సమస్య పరిష్కారం కాలేదని విన్నవించారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమని అన్నారు. వారి సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అన్ని విధాలా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై తన లెటర్ ప్యాడ్‌పై ముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రికి, పంచాయతీరాజ్ కమిషనర్ కు ప్రత్యేకంగా లేఖలు రాస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజాగౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు గౌడికర్ శ్రీనివాస్, గోనెపల్లి మహేష్,సాతర్ల బాలరాజ్,మార్కాపురం అశోక్,మామిడి అనిత,మల్లేశం, రవి,సుజాత,శ్రీనివాస్,లక్ష్మణ్, నర్సయ్య ,రాజేందర్,ప్రకాష్, భీమన్న తో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు,జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అందరు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మౌలిక వసతులను వేగంగా పూర్తి చేయాలి...

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి.



ఆగస్టు 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని నేషనల్ హైవే 163 ను ఆరు లైన్లు గా అప్గ్రేడ్ చేయాలని అలాగే హైవే పై అనేక రోడ్డు భద్రతా అవసరాలను కూడా ఎంపీ లేవనెత్తారు. వాటిలో (1) అనంతారం క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ / సర్వీసు రోడ్ల నిర్మాణం. (2) ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ రామకృష్ణపురం విలేజ్ క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం , అలాగే భువనగిరిలోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో సర్వీసు రోడ్ల నిర్మాణం. (3) స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్ నిర్మాణం. (4) 12వ వార్డు , పగిడిపల్లి గ్రామం లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల పూర్తి. (5) బీబీనగర్ ఎయిమ్స్ వద్ద మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనుల ప్రారంభం. (6) సింగన్న గూడెం క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటికే మంజూరైన అండర్‌పాస్ పనులను మొదలు పెట్టాలని కోరారు.

# రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి

● మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 12(ప్రజా వాణి)** సమావేశక ఆజీవిక యోజనా పథకం అమలు,విత్తనాల పంపిణి తీరును బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో 10 రకాల కూరగాయల విత్తనాల సీడ్స్ కిట్లను 752 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన పంటలు పండించాలని సూచించారు.సీడ్స్ వేసిన విధానం స్వయంగా పరిశీలించి రైతుల యొక్క ఆర్థిక,సామాజిక స్థితిగతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారు.డిఆర్డిఏ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతంగా జరుగుతున్న 'ఫార్మ్ పాంట్' రైతు కుంటల పనులను తనిఖీ చేసి,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ మండల పరిధిలో అర్హులైన వివిధ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ల పంపిణీ,తదితర అంశాలను తీరును పరిశీలించి,ఏ ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు దూరం కాకూడదని స్పష్టం చేశారు.అనంతరం



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కేజీబీవీ అకస్మాత్తుగా తనిఖీ చేశారు.విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజన వసతి,పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియాన్న,తహసీల్దార్ బాలకృష్ణ,ఎంపీడీవో వైష్ణవి, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్,సంబంధిత





అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జీజేసీ నెల్లికుదురులో రోడ్డుపద్రతపై అవగాహన..

● రహదారి భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి

● ప్రిన్సిపాల్ కె.వీరస్వామి




**ప్రజావాణి,నెల్లికుదు:** రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని జి జె సి ప్రిన్సిపాల్ కె వీరస్వామి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1-2 ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.రహదారి దాటేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవడం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, కళాశాల అధ్యాపకులు సుధాకర్, నాగేశ్వరరావు, సతీష్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాత్ర దారులు సరే... సూత్ర దారులు ఎక్కడ..?

■ వెంకటేశం కుటుంబానికి అండగా ఉంటాం

■ కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోందని ఆరోపణ..

■ అసలు సూత్రధారులను బయటకు తేవాలని డిమాండ్.

■ వెంగల వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** నేతకార్మికుడు వెంగల వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం హత్య ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి అసలు సూత్రధారులను బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసును దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు.చిన్న పాత్రధారులను మాత్రమే అరెస్ట్ చేసి అసలు సూత్రధారులను వదిలిపెట్టడం సరికాదని కేటీఆర్ అన్నారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందనే ఆరోపణలపైనా పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నేరం వెనుక ఎవరున్నా



బయటకు తీసుకురావాలని స్పష్టం చేశారు.కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు చెబుతున్నారని, వారిలో ఇద్దరికి రిమాండ్, ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం దుర్మార్గమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కేసు దర్యాప్తు జరగాలని కోరారు. కుటుంబానికి అండగా ఉంటాం వెంకటేశం కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టబోమని కేటీఆర్ హామీ ఇచ్చారు. కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. వెంకటేశం కుమార్తె విద్య, భవిష్యత్



బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పారు కుమార్తె పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. పదో తరగతి వరకు ఆమె చదువు బాధ్యత తనదేనని, ఉన్నత విద్యకు కూడా అండగా ఉంటానని కేటీఆర్ భరోసా ఇచ్చారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని, హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులు వెలుగు లోకి వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జాగృతి కళాశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు...

● పలు అంశాలపై విద్యార్థులకు సూచించిన న్యాయస్థాన కార్యదర్శి మాధవి లత.




**ఆగస్టు 12 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి వి.మాధవి లత భువనగిరి పట్టణ జాగృతి కళాశాల లో బుధవారం రోజు అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత విద్యార్థినిలకు జూవెనైల్ జస్టిస్ చట్టం , రాజ్యాంగ ప్రాథమిక హక్కులు , విధులు , జాగృతి న్యాయ సేవల పథకం , సైబర్ నేరాల పై అప్రమత్తత అంశాలపై వివరించారు. ఎస్. సాయి శ్రీనివాస్ , న్యాయ సహాయ న్యాయ వాది పోక్సో చట్టం , న్యాయ సహాయం , న్యాయ సేవ అధికార సంస్థ చట్టం అంశాల పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మల్లేష్ మాట్లాడుతూ నేటి యువత అన్ని రంగాలలో చైతన్యం సాధించాలని , యువత శక్తి , విజ్ఞానం దేశ ప్రగతికి సోపానమని , యువత నేటి సమాజంలో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని , వాటి పై వ్యాపారం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని భవిష్యత్తును ఛిద్రం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థినులు , లెక్చరర్స్ పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి గారి పోరాట స్ఫూర్తి తో విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం

● సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఘన నివాళి

● ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**రాజన్న సిరిసిల్ల:- ప్రజావాణి (ఆగస్టు 13)**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మాజీ అఖిల భారత అధ్యక్షులు సీతారాం ఏచూరి గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, వామపక్ష ఉద్యమ నేతగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం నేటి తరం విద్యార్థులు




విద్యారంగ సమస్యలపై పోరాడుదాం అని అన్నారు,1952 ఆగస్టు 12న జన్మించిన సీతారాం ఏచూరి గారు 1974లో విద్యార్థి ఉద్యమంలోకి ప్రవేశించి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SFI)లో చురుకైన పాత్ర పోషించారు. 1978లో SFI అఖిల భారత జాయింట్ సెక్రటరీగా ఎన్నికై, అనంతరం అఖిల భారత అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల సమస్యలపై దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.విద్య ప్రతి ఒక్కరి హక్కు అనే భావనతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని, విద్యా రంగంలో ప్రభుత్వ బాధ్యత పెరగాలని సీతారాం ఏచూరి నిరంతరం పోరాడారని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను ఐక్యం చేయడంలో ఆయన చూపిన మార్గం నేటి విద్యార్థి ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల హక్కుల కోసం పోరాటం -- సామాజిక న్యాయం కోసం ఉద్యమం" అనే నినాదంతో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కదరీ శివ, నాయకులు సాయిరాం, అఖిల్, పృథ్వీ, విక్రమ్, తరుణ్, జశ్వంత్, సాయితేజ, ముభారక్, స్నేహిత, ఆఫియా, ప్రవళిక, అంజలి, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలపై అవగాహనకు విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ప్రజావాణి ఆగస్టు 12** శాయంపేట మండలం అప్పయ్య పల్లి గ్రామంలో హన్మకొండకు చెందిన వివేకానంద స్కూల్ క్షేత్ర పర్యటన నిర్వహించారు విద్యార్థులతో వరి సాగు విధానం ఈ సందర్భంగా ఒక్కరోజు విద్యార్థులు రైతులుగా మారి వరి నాట్లు వేశారు వ్యవసాయ ప్రాధాన్యత వారి మరియు బియ్యం వివరాలను వివరించారు ఈ సందర్భంగా సర్పంచి రావూరి సుప్రియ రైతులు సంజీవరావు ఐలయ్య మల్లయ్య విద్యార్థులతో మాట్లాడారు

# ఆగష్టు -17 ఎస్పీ కార్యాలయం ముట్టడి పోస్టర్ విడుదల

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 12:**సోమన్ గుర్తి గ్రామానికి చెందిన దళితుని భూమి 0.30 గుంటల భూమి ఎ సి ఇ టైర్స్ కంపెనీ అక్రమించి,మళ్ళీ అతినిపైనే అక్రమ కేసు పెట్టిన చన్ గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని.ఆగష్టు -17న ఎస్పీ కార్యాలయం ముట్టడి.నేడు



తాండూర్ అంబేద్కర్ విగ్రహం ముందుఎస్పీ ఆఫీస్ ముట్టడి పోస్టర్ విడుదల.దళితుడు నర్సిములు భూమి 0.30 గుంటల భూమి ఎ సి ఇ టైర్స్ కంపెనీ ఆక్రమణను వెంటనే తొలగించాలి.దళితుని భూమిని ఎ సి ఇ టైర్స్ కంపెనీ అక్రమణకు ప్రత్యేక్షంగా సహకరించి, అతని భూమిలో ఫ్రీ కాస్ట్ వేయించిన ఎస్సై భారత్ కుమార్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి.సివిల్ వివాదంలో జోక్యం చేసుకొని ఎవరి భూమి ఎంత వరకు ఉన్నది తెల్వకుండా దళితునిపై అక్రమ కేసుపెట్టిన ఎస్సై భరత్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చెయ్యాలి.దళితునిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే రద్దు చెయ్యాలి.దళితుడు నర్సిములు భూమి ఆక్రమణ చేసినందుకు ఎ సి ఈ,టైర్స్ కంపెనీ యాజమాన్యంపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.,సిఐటీయు -కేవిపిఎస్-ఎఐఎడబ్లు యు, ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ హక్కుల పోరాట సంఘం,వికారాబాద్ జిల్లా కమిటీలులు.

# పాఠశాలల్లో సకల వసతులు కల్పించాలి

● గురుకులాలు, కేజీబీవీలను తనిఖీ చేసిన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూరు , ఆగస్టు 12, ప్రజావాణి:**ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, చెన్నూర్ మండలంలోని కేజీబీవీ, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాఠశాలల్లోని తరగతి గదులు, వసతి నిలయాలు, వంట గదులు, సామాగ్రి గిడ్డంగులు, మరుగుదొడ్లతో పాటు ప్రహరీ, అదనపు గదుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు...పనులు వేగవంతం చేయాలి:



పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి. కేజీబీవీలో పూర్తయిన భోజనశాలను వెంటనే విద్యార్థుల వినియోగానికి కేటాయించాలి.నాణ్యమైన భోజనం:మెనూ ప్రకారమే పౌష్టికాహారం అందించాలి. వంటకాలకు నాణ్యమైన నిత్యవసరాలు,



తాజా కూరగాయలు వాడాలి.ప్రత్యేక శ్రద్ధ: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, బోధన సులభరీతిలో సాగించాలి. వర్షాకాలం దృష్ట్యా పరిసరాల శుభ్రత పాటించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు

**ప్రజావాణి మిర్యాలగూడ ఆగస్టు 12:** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎండి సారియా, జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పొదిల శ్రీనివాస్ జిల్లా యాదగిరి, లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఏస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్ , మాట్లాడుతూ గత 91 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ , రామ్ చరణ్ ,అబ్దుల్ ఏఐవైఎఫ్నాయకులు ఆకారపు లోకేశ్,కార్తీక్ ,బంటు లోకేశ్ అలగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# చేయూత పెన్షన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

● అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోండి.

● ఎంపీడీవో జమలా రెడ్డి//...



**బూర్గంపహాడ్ ,( ప్రజావాణి )న్యూస్, ప్రతినిధి ఆగస్టు 12.:,** బూర్గంపహాడ్ మండల పరిధిలో చేయూత పెన్షన్‌కు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో జములా రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# విలాసాగర్ వాటర్ పంప్ హౌస్ ను సందర్శించిన

- ముస్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- విలాసాగర్ గ్రామంలోని వాటర్ పంప్‌హౌస్ సంబంధిత ముస్సిపల్ స్థలాలు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో





**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణానికి గతంలో త్రాగు నీరు అందించిన విలాసాగర్ వాటర్ పంప్ హౌస్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలను పరిరక్షించేందుకు కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడంతో పాటు,ఆక్రమణలకు తావులేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు మున్సిపల్ ఆస్తుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్ స్వామి టీపీఎస్ రమేష్ కౌన్సిలర్స్.సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

# ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరణ



**చిలుకూరు ఆగస్టు12( ప్రజావాణి):**చిలుకూరు మండలం పాలేఅన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు 48000 వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులు అందించడం చాలా అభినందనీయమని పాఠశాల. ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల వీరస్వామి అన్నారు. దాతలు శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని చేపూరి స్వాతి, రిటైర్డ్ ఏఎస్ఐ పల్లా భద్రారెడ్డి చేతుల మీదుగా ఈ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండవ జయమ్మ ఎపిపిసి చైర్మన్ నాగలక్ష్మి , ఉపాధ్యాయులు సీతారాం రెడ్డి,అనంతరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి,వీరబాబు,శాంతా సునీత కుమారి, కాశీనాథ్,రామ నరసింహారావు, మల్లేశ్వరరావు, జగన్మోహన్, నాగేశ్వరరావు. ఆసిఫ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి

- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి)** మొన్న కమలాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ ల కార్యక్రమానికి వచ్చిన కౌశిక్ రెడ్డి మాట్లాడిన తీరును ఈ రోజు దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు ఖండించడంజరిగిందిరామారావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితెల ప్రణవ్ బాబు కి కాంగ్రెస్ పార్టీ కి వస్తున్న ఆధారణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లు తున్నాడని ప్రతి మీటింగ్ లో అతని ద్వంద వైఖరి ప్రజలకు తలనొప్పిగా మారిందన్నారు ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే ఓర్వలేని తెరాస పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి గెలిచి 3 సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు అనిమన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్న హుజురాబాద్ ను అభివృద్ధి వైపు అడుగులేస్తుంటే కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఇది ప్రజా ప్రభుత్వమా నియంతృత్వమా అని అడుగుతున్నారు ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టే కౌశిక్ రెడ్డి స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. ఇంకోసారి మా మంత్రుల పైన గాని మా నియోజకవర్గ ఇన్చార్జి పైన గాని మా కాంగ్రెస్ పార్టీ పైన గానీ అవాకులు చేవాకులు పేలితే కచ్చితంగా కౌశిక్ రెడ్డి పైన గతంలో కమలాపూర్ మండలంలో కోడిగుడ్ల దాడి జరిగినట్టుగానే దాడి చేస్తామని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం ప్రతిపక్ష పార్టీలు సైతం మెచ్చుకోదగ్గ ప్రజా ప్రభుత్వం మాది అని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రెస్ మీట్ పెట్టి మరి గత ప్రభుత్వం మాకు ఏ రోజు కూడా అధికారికంగా కార్యక్రమాలకు పిలువలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి కార్యక్రమంలో మమ్మల్ని అధికారికంగా ఆహ్వానిస్తున్నారన్నారుఅలాంటి మా ప్రభుత్వం మీద బురదల్లే మీకు మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రానున్న ఎలక్షన్లలో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠంబుద్ధి చెబుతారన్నారునీ వైఖరి నచ్చకనే మీ టిఆర్ఎస్ పార్టీ నాయకులే కొంతమంది మీటింగ్లు పెట్టుకొని మరీ మాజీ మంత్రి హరీష్ రావు ని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి మరీ మీ మీద ఫిర్యాదు చేయడం జరిగిందిఅది మీ నాయకత్వ లక్షణం కౌశిక్ రెడ్డి మీ పద్ధతి మార్చుకోండి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోలి కిరణ్,డీసీసీ కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

- గ్రంథాలయ అభివృద్ధికి రూ.2 లక్షలు కేటాయింపు,
- 365 రోజులు గ్రంథాలయం తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం.



**హుజూర్నగర్ ఆగస్టు 12 (ప్రజావాణి)** హుజూర్‌నగర్ శాఖా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని వసతులను పరిశీలించిన కలెక్టర్. విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. గ్రంథాలయంలో స్టడీ చైర్లు, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం రూ.2 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు గ్రంథాలయాన్ని 365 రోజులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో కవిత, లైబ్రరీ ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది మధు, నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన తిరుపతి పోలీసులు

- తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన యువకుడు అరెస్ట్.. మరో నిందితుడి కోసం గాలింపు





**తిరుపతి, ఆగస్టు 11:** శ్రీకాళహస్తి పట్టణంలో సంచలనం సృష్టించిన శివకుమార్ హత్య కేసును తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తెలిపారు. అరెస్టయిన వారిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరు ఉన్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి.

**కత్తులతో దాడి చేసి హత్య**

ఈ నెల 2వ తేదీ రాత్రి సుమారు 7.30 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని పీఆర్ గెస్ట్‌హౌస్ సమీపంలోని స్వర్ణముఖి నది కట్టపై మగలంపాటి శివకుమార్ ఏ శివపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఘటనపై శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో జరిగిన ఈ హత్యను జిల్లా పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో అదనపు ఎస్పీ (ఎల్అండ్ఓ) రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి డీఎస్పీ కె. నరసింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు.

సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు ప్రత్యేక బృందాలు సేకరించిన సాంకేతిక ఆధారాలను విశ్లేషించడంతో హత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్న నిందితులను పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం వెంకటేషన్ కార్తీక్, వేలు గోపీనాథ్ ఏ గుండు గోపి, బి. శ్రీధర్ ఏ రెడ్ శ్రీకాళహస్తికి వచ్చి శివకుమార్‌పై కత్తులతో దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా మునస్వామి సూర్యతో పాటు తమిళనాడుకు చెందిన మరో వ్యక్తి హత్యకు అవసరమైన మోటార్‌సైకిల్, కత్తులను సమకూర్చడంలో సహకరించినట్లు పోలీసులు తెలిపారు.

**ప్రతీకారంతోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి**

పోలీసుల ప్రకారం, తమిళనాడు పోలీసులకు అత్యంత కావాల్సిన నేరస్థుడిగా ఉన్న తొప్పై గణేషన్కు శివకుమార్ శ్రీకాళహస్తిలో ఆశ్రయం కల్పించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం గణేషన్ 2026 మార్చి 16న చెన్నైలో పోలీసుల కాల్పుల్లో మరణించాడు. శివకుమార్ ఇచ్చిన సమాచారంతోనే గణేషన్ పోలీసుల కాల్పుల్లో మరణించాడనే అనుమానంతో నిందితులు అతనిపై కక్ష పెంచుకున్నారని, ఆ ప్రతీకారంతోనే శివకుమార్‌ను హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.

**నలుగురు అరెస్ట్.. భారీగా కేసుల చరిత్ర**

ఆగస్టు 11న అరెస్టయిన నలుగురు నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు.

1. వెంకటేషన్ కార్తీక్ (32)
తాలవేడు గ్రామం, తిరుత్తణి తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై తమిళనాడులో గతంలో 4 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

2. వేలు గోపీనాథ్ గుండు గోపి (27)
పడి గ్రామం, అంబలత్తూరు తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై గతంలో 25 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

3. బి. శ్రీధర్ ఏ రెడ్ (26)
ఎడపాల్యం గ్రామం, ఆలమతి పోస్టు, పొన్నేరి తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు. ఇతనిపై 4 పాత కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

4. మునస్వామి సూర్య (19)
గాంధీనగర్, పుత్తూరు టౌన్, తిరుపతి జిల్లా. ఇతనిపై తమిళనాడులో 2 పాత కేసులు ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు.

**హత్యకు ఉపయోగించిన వస్తువులు స్వాధీనం**

అరెస్టయిన నిందితుల నుంచి హత్యకు ఉపయోగించినట్లు పోలీసులు పేర్కొన్న యమహా ఆర్15 మోటార్‌సైకిల్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రకారం, నిందితులందరూ చెన్నై నగరానికి చెందిన తొప్పై గణేషన్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులుగా గుర్తించారు.

**పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు**

కేసులో ఇంకా ఒక నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. అరెస్టయిన నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పోలీసులు వెల్లడించారు.

**పోలీసు బృందాలకు ఎస్పీ అభినందనలు**

కేసును సాంకేతిక ఆధారాలతో వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి డీఎస్పీ కె. నరసింహామూర్తి, సీఐలు, ఎస్ఐలు, ప్రత్యేక దర్యాప్తు బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించారు.నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగిస్తూ దర్యాప్తును ముందుకు తీసుకెళ్తామని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తిరుపతి జిల్లా పోలీసులు స్పష్టం చేశారు

# నర్సాపూర్‌లో 500 అడుగుల జాతీయ పతాకంతో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

- విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ - - దేశభక్తి నినాదాలతో మార్మోగిన నర్సాపూర్






**నర్సాపూర్:** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నర్సాపూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో 500 అడుగుల భారీ జాతీయ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ నాయకులు రంజిత్ మోహన్ హాజరయ్యారు.నర్సాపూర్ పట్టణంలోని సిగ్నల్ పాయింట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగి తిరిగి సిగ్నల్ పాయింట్‌కు చేరుకుంది. భారీ జాతీయ పతాకాన్ని విద్యార్థినీ, విద్యార్థులు కలిసి ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని విద్యార్థులు ఉత్సాహంగా నినాదాలు చేయడంతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో విద్యార్థినీ, విద్యార్థులందరూ చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని భారీ ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.యువత,విద్యార్థుల్లో దేశభక్తి భావనను పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. జాతీయ జెండాతో కుటుంబ సభ్యులతో కలిసి సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం ద్వారా భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. దేశభక్తి అనేది కేవలం ఒకరోజు కార్యక్రమానికి పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు.ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చిందన్నారు.ర్యాలీ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పత్రికా ప్రతినిధులకు, పోలీసు సిబ్బందికి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బృందం అందించిన సహకారాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భుచేష్ యాదవ్, సీనియర్ నాయకులు పంజా విజయ్ కుమార్, నర్సాపూర్ కౌన్సిలర్ నిరంజన్ దాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, చిన్న రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్, నారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శులు అశోక్ సాదుల, ఎరుకల భిక్షపతి, బాదే బాలరాజ్, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాములు నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు జనార్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లిక పాల్గొన్నారు.అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు గుండం శంకర్, బిట్ల మహేష్, మండల అధ్యక్షులు నీరుడి చంద్రయ్య, నీలి నాగేష్, పెద్దపులి రవి, నాగ ప్రభు గౌడ్, నాగేందర్ రెడ్డి, నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శులు కోదండ రామిరెడ్డి, సంఘసాని రాజు, యువ మోర్చా జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, పోతరాజు అనిల్, రాజేష్, చందు, సాయి, చారి, వంశీ, సురేష్, గణేష్, నరేష్, మహేందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా అధికారులు, రాష్ట్ర నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ జాతీయ పతాకంతో సాగిన ర్యాలీ నర్సాపూర్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.జాతీయ జెండాలు చేతబూనిన విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలతో పట్టణంలోని ప్రధాన వీధులు మార్మోగాయి. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.500 అడుగుల భారీ జాతీయ పతాకంతో నిర్వహించిన ఈ ర్యాలీ నర్సాపూర్ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

# పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకోం దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోండి

- కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరీ రమేష్



**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి):**హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబుకు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో రచ్చ చేశారని కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి అన్నారు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరీ రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేశిని కోటి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేందుకు ప్రణవ్‌బాబు చొరవతో మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారుఅయితే ప్రణవ్‌బాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కౌశిక్‌రెడ్డి కార్యక్రమంలో వివాదం సృష్టించారనిఆరోపించారుమంత్రులు హుందాగా వ్యవహరించాలని సూచించినప్పటికీ ఆయన తన తీరు మార్చుకోలేదని విమర్శించారుప్రణవ్‌బాబుపై కౌశిక్‌రెడ్డి అనుచరులు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదని హెచ్చరించారుదమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు కౌశిక్‌రెడ్డి లాంటి నాయకుడు నియోజకవర్గానికి అవసరం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రానున్న శాసనసభ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే ఆయనకు 10వేల ఓట్లు కూడా దాటే పరిస్థితి లేదని, టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదన్నారు గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కార్యకర్తలు నాయకులను పట్టించుకోని కౌశిక్‌రెడ్డిని నమ్ముకుని టీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు ఇబ్బందులు పడవద్దని సూచించారుబీసీ బిడ్డలు ఆలోచిం చాలి బీసీ బంధు పథకం అమలుపైనా దేశిని కోటి ప్రశ్నలు సంధించారు బీసీ బిడ్డలకు బీసీ బంధు అందిందా అది ఎక్కడికి పోయిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. కౌశిక్‌రెడ్డిని నమ్ముకుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని మంచి మనసుతో ప్రజలకు సేవ చేస్తున్న ప్రణవ్‌బాబును విమర్శించవద్దని బీసీ వర్గాలకు విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# కరణ్ కోట్ పిఎస్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- 8 మంది అరెస్ట్ -- రూ.82,770 నగదు, పేక ముక్కలు స్వాధీనం.

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు 12:**వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం నమ్మదగిన సమాచారం మేరకు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి నిర్వహించింది. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు "నమ్మదగిన సమాచారం మేరకు నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై దాడి నిర్వహించాం. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 82,770/- నగదు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నాం. పట్టుబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం



కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించాం"అని తెలిపారు. జిల్లాలో పేకాట,జూదం మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా హెచ్చరించింది. పేకాటకు పాల్పడిన వారిపై కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి



చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. పేకాట స్థావరంపై సమర్థవంతంగా దాడి నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకుని నగదు,పేక ముక్కలను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మరియు బృంద సభ్యులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పిఎస్ అభినందించారు.

# ఏఐటీయూసీ జిల్లా నాలుగో మహాసభలను విజయవంతం చేయాలి

- కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి: వైవీ రావు, కడారి సునీల్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 12** పెద్దపల్లి జిల్లా ఏఐటీయూసీ నాలుగో మహాసభలు ఈనెల 20న సుల్తానాబాద్ కేంద్రంలో నిర్వహించనున్న నేపథ్యంలో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రత్నాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సెంటినరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ వైవీ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కదారి సునీల్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న




ఏఐటీయూసీ నాలుగో మహాసభలకు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఆందోళనలు, పోరాట కార్యక్రమాలపై మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు సీపీఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజు, ప్రవీణ్ కుమార్, తాండ్ర సదానందం తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసే ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మండల ఏఐటీయూసీ నాయకులు జూపాక రామచందర్, ఎంఆర్సీ రెడ్డి, సంపత్, సాంబశివరెడ్డి, గంగాధర్, జి. భూమయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీపీడీపీ అభివృద్ధి పనులపై గ్రామసభలో సమీక్ష

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 12:**నంగునూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ సనాదుల బాల పోచయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వర్షాకాలంలో గ్రామంలో ఎదురయ్యే సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు. వర్షాకాలంలో గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడం, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం, రోడ్లు, మురుగు కాలువలు తదితర సమస్యలను గుర్తించి పరిష్కరించడంపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే జీపీడీపీ ద్వారా గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.



గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభలో ప్రజలు సూచించిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సనాదుల బాల పోచయ్య తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, పంచాయతీ కార్యదర్శి నితీష్, ఏఎన్ఎంలు, జీఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు చిర్రం సంపతి, రాగుల కృష్ణ, రచ్చ సిద్దు, గోనపల్లి శివప్రసాద్, అరగొండ నీరజ, ఆరే స్వప్న, పల్లెపు రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ అభివృద్ధి, వర్షాకాల సమస్యల పరిష్కారంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# దేశభక్తి చాటేలా విద్యార్థులతో ఘనంగా జాతీయ జెండాల ప్రదర్శన

- బిజెపి మండల అధ్యక్షుడు
- నరహరిశెట్టి రామకృష్ణ

**ప్రజావాణి శాయంపేట:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ, తిరంగా ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి, దేశభక్తికి ప్రతీక అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాదని, దేశం పట్ల మనకున్న ప్రేమను, బాధ్యతను, ఐక్యతను చాటే గొప్ప కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై



జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలను కోరారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులు అని, చిన్ననాటి నుంచే వారిలో దేశభక్తి, జాతీయ ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని రామకృష్ణ అన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా "ముందుగా భారతీయులం" అనే భావనతో దేశం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, రాజ్యాంగ విలువల గురించి తెలుసుకోవాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేసి జాతీయ జెండాకు ఘనమైన గౌరవం ఇవ్వాలని కోరారు. "తిరంగా మన గర్వం -- భారత్ మన గౌరవం"అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు బాసని నవీన్, కన్నెబోయిన రమేష్, బత్తుల రాజేష్, ఆనుకారి శివాజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ఏఎన్ఎం విద్యార్థులకు అవగాహన

- విద్యార్థులకు వ్యాసరచన పోటీ, కంటి పరీక్షలు
- దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత అవసరం.. విద్యార్థులకు అధికారుల సూచనలు

**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 12(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని మహిళా ప్రాంగణంలో సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా బుధవారం డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ట్రైనింగ్‌కు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ సాయి మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాప్తికి కారణమయ్యే దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, దోమల కాటుకు గురికాకుండా తగిన రక్షణ చర్యలు పాటించాలని



తెలిపారు. అనంతరం భుజంగారెడ్డి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సతీష్ ఆధ్వర్యంలో 60 మంది ఏఎన్ఎం ట్రైనింగ్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలకు డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణతో పాటు



కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజశ్రీ, ప్రభుత్వ వైద్యాధికారులు, మహిళా ప్రాంగణం సిబ్బంది ఇందిర, డీఎం, మౌనిక, ఏఎన్ఎం ట్రైనింగ్ విద్యార్థులు, చందర్‌తో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం

- జమ్మికుంట తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ



**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి)** విద్యారంగ ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) పిలుపుమేరకు రెండవ దశ నిరసన కార్యక్రమములో భాగంగా ఈరోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జమ్మికుంట మండల తహసీల్దార్ కి మెమోరండం సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ రంగానికి చెందిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పి ఆర్ సి కమిషన్ రిపోర్ట్ వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని జీవో 25న సవరించి ప్రాథమిక పాఠశాలలో తరగతికో ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు. టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అవినాష్ మాట్లాడుతూ. సి పి ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు డిటిఎఫ్ మండల అధ్యక్షులు వేణుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టబోయే వర్క్ అడ్జస్ట్మెంట్ ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి డిటిఎఫ్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి కె. సంపత్ డిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సదానందం డిటిఎఫ్ సీనియర్ నాయకులు ఎం శ్రీనివాస్ పి.రాజుపి విజెందర్ రెడ్డి హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధుల, బీడీ కార్మికుల పెన్షన్ దరఖాస్తులు తీసుకోవాలి

- బీడీ కార్మికుల, వృద్ధాప్య పెన్షన్లు దరఖాస్తులు తీసుకోకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తాం
- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల మాజీవైస్ ఎంపీపీ: సత్యనారాయణ గౌడ్

**చిన్నశంకరంపేట, ఆగస్టు12, మన ప్రజావాణి:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల గురించి దరఖాస్తు చేసుకోవాలని సూచించడం జరిగిందని అందులో వృద్ధులకు మరియు బీడీ కార్మికులకు పెన్షన్ చేసుకోవడానికి వీలులేదని ప్రభుత్వం ఒక విధివిధానాలు జారీ చేయడం సరైనది కాదు అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఓ ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వృద్ధులకు బీడీ కార్మికులకు



కూడా పెన్షన్ ఇస్తామని గత ప్రభుత్వం ఇచ్చే దానికంటే ఎక్కువగా ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని కానీ దానిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇలాంటి అనేకమైన మోసపూరిత వాగ్దానాల వల్ల నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, బీడీ కార్మికులు, సబండ వర్గాల ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బీడీ కార్మికులకు వృద్ధులకు సంబంధించిన పెన్షన్ దరఖాస్తులను తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీడీ కార్మికులతో మరియు వృద్ధులతో మండల ఎంఆర్ఓ ఆఫీసును ఎంపీడీవో ఆఫీస్ ను ముట్టడి చేస్తామని తెలిపారు.

# జాతీయ సమగ్రతను కాపాడడం కోసమే హర్ఘర్ తిరంగా ర్యాలీ

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి.




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు జాతీయ సమగ్రతను కాపాడడం కోసమే హర్ఘర్ తిరంగా ర్యాలీ అని బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు మంతెన మున్సిపల్ పరిధిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో హర్ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా పార్టీలకతీతంగా నిర్వహించగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి జిల్లా నాయకులు వివిధ బిజెపి మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు మంతెన పట్టణ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ బిఎస్పి నాయకులు జనగామ రవి వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు మంథనిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు మంతిని పురవీధుల గుండా భారీ జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీ వైభవంగా కొనసాగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశభక్తి ప్రతి ఒక్కరు అలవ రుచుకోవాలని పేర్కొన్నారు జాతీయ సమగ్రతను అస్తిత్వాన్ని కాపాడడం కోసం దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని తెలిపారు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరి తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు

# పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి: పీఆర్‌టీయూ--టీఎస్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి,ఆగస్టు 12 ప్రజావాణి:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్‌సీని ప్రకటించాలని పీఆర్‌టీయూ--టీఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గత మూడేళ్లుగా పీఆర్‌సీ లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు



ఆర్థికంగా నష్టపోతున్నారని సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంథని మండలంలోని వివిధ పాఠశాలల్లో పీఆర్‌టీయూ--టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ--టీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గందు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. పీఆర్‌సీ అమలులో జాప్యం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అందరూ ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చి పాల్గొనాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు ఎగడి సురేష్, ప్రధాన కార్యదర్శి పచ్చిక స్వరూప, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొమురయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట జెండా ఎగరాలి దేశ గౌరవాన్ని కాపాడాలి బజ్జీరి శ్రీనివాస్ గుప్తా



**మేడిపల్లి ఆగస్టు 12( మన ప్రజావాణి)** దేశభక్తి,జాతీయ ఐక్యతను చాటేందుకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం భాగంగా బజ్జురి శ్రీనివాస్ గుప్తా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీ యులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి,ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం "నా ఇల్లు -- నా జెండా -- నా దేశం" అనే నినాదంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.యువత, మహిళలు,విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేసి దేశభక్తిని చాటాలని, భావితరాల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొం దించాలని పిలుపు నిచ్చారు.

## బిఆర్ఎస్ భద్రయ్యకు శంకర్ నాయక్ పరామర్శ..



**ప్రజావాణి,ఇనుగుర్తి:**మండలంలోని చిన్న నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ బైరు భద్రయ్య ను మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ బుధవారం పరామర్శించారు. భద్రయ్యకు ఇటీవల తొంటి ఎముక ఫ్యాక్చర్ కాగా శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న శంకర్ నాయక్ పార్టీ నాయకులతో కలిసి భద్రయ్య ఇంటికి చేరుకుని ఆరోగ్యం పై ఆరా తీశారు. పూర్తిగా ఆరోగ్యం సహకరించే వరకు రెస్ట్ తీసుకోవాలని భద్రయ్యకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించార. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యల సుధాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకూబ్,నాయకులు మునిగంటి కుమార్,విజయ్ యాదవ్,భుక్య లచ్చు నాయక్, పడపల్లి సందీప్ గౌడ్,బైరు వినయ్ గౌడ్,వరి పల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య వేళ శివసన్నిధిలో ప్రత్యేక పూజలు

- హోమం ,అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు





**అమీన్పూర్, ఆగస్టు 12 (ప్రజావాణి):** బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించడంతో పాటు ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తుడు మణికంఠ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, వారి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవానాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి అమావాస్య రోజున ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమం, ప్రతి పౌర్ణమి రోజున మహా చండీ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందురోజు ఆలయ అధికారులు, అర్చకులు లేదా దేవాలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం పూజా కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో దేవానాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ కోరారు.

## అక్రమ లేఅవుట్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12 సంగారెడ్డి**

**జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని పోసానిపేట శివారులో సర్వే నంబర్ 255లో నిబంధనలకు విరుద్ధంగా వెలిసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని అందోల్--జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.సదరు భూమిలో ఎలాంటి లేఅవుట్ అనుమతులు లేకుండానే వెంచర్ పేరిట ప్లాట్లను ఏర్పాటు చేసి విక్రయించినట్లు ఆయన ఆరోపించారు. ప్లాట్లకు సరైన రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించలేదని తెలిపారు.అలాగే సుమారు 2 ఎకరాల 26 గుంటల భూమికి సంబంధించిన దరఖాస్తులో ఒక విస్తీర్ణం చూపించగా, ఆన్‌లైన్‌లో 2.2150గా నమోదై ఉండటం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో పాటు లిడీఆర్వో, డీపీఓ, స్థానిక తహసీల్దార్ (ఎంఆర్ఓ)లిలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను పరిశీలించి, అవసరమైతే తొలగించడంతో పాటు అక్రమంగా వెలిసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంచర్‌పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అడవి మధ్యన కొలువుదీరిన అద్భుతం

- రోజురోజుకు పెరుగుతున్న నంది విగ్రహం.
- శ్రావణమాసంలో ఆదియోగి అడికేష్ లింగమయ్య దర్శనం.
- శ్రావణమాసంలో శ్రీ అడికేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు.
- అడవి తల్లి ఒడిలో వెలసిన స్వయంభు క్షేత్రానికి భక్తుల రాక.










**కోటగిరి/ప్రజావాణి:**-అడవి తల్లి ఒడిలో పచ్చని కొండల మధ్య స్వయంభుగా వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ అడికేష్ లింగమయ్య ఆలయంలో శ్రావణమాస పర్వదినాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా, భక్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న ఈ ఆలయంలో శ్రావణ సోమవారాలు,శుక్రవారాల్లో ప్రత్యేక అభిషేకాలు, రుద్ర పారాయణలు,శివ సహస్రనామార్చనలు,రుద్ర నమక చమక పారాయణలు,ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నా మని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పవిత్ర శ్రావణ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ ఆడికేశ్ లింగమయ్య ఆశీస్సులు పొందాలన్నారు.

ఈ ఆలయం ఎక్కడ ఉంది.

కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులోని నాగేంద్రపురం గుట్టపై రెండు బండ రాళ్ల మధ్యన ఈ అతి ప్రాచీన ఆలయం వెలసింది.చుట్టూ దట్టమైన అడవి,పచ్చని ప్రకృతి మధ్య ఉండటంతో ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడికి భక్తి భావం, మానసిక ప్రశాంతత కలుగుతుంది.

ఈ ఆలయానికి పేరెలా వచ్చింది.

పూర్వకాలంలో ఈ ప్రాంతమంతా దట్టమైన అడవిగా ఉండేది.ఒకసారి సమీప గ్రామానికి చెందిన పశువుల కాపరి గుట్టపై ఒక ఆవు ప్రతిరోజు లింగానికి పాలాభిషేకం చేస్తుండ టం గమనించాడు.ఈ అద్భుతాన్ని గ్రామస్తులకు తెలపడం తో వారు ఆ ప్రదేశంలో లింగాన్ని గుర్తించి ఆలయంగా ఏర్పాటు చేసి పూజలు ప్రారంభించారని స్థానిక పెద్దలు చెబుతారు.

ఆలయ ప్రత్యేకత.

ఇది ఒక అపురూప సృష్టి.రెండు బండ రాళ్ల మధ్య స్వయం భుగా వెలసిన లింగం ఇది.ఈ ప్రాంతంలోని పంచలింగాల లో ఇది ఒకటిగా భక్తులు కొలుస్తారు.పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రులైన నవనాథ సిద్ధులు నడియాడిన భవ్య క్షేత్రం ఇది.ఈ క్షేత్రంలో పురాతన కోనేరు,బావి కలదు. ఇక్కడి నంది విగ్రహం రోజురోజుకు పెరుగుతోందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కోయంబత్తూరులోని ఆదియోగి విగ్రహ తరహాలోనే ఇక్కడి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదియోగి విగ్రహం తెలంగాణలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

పునర్నిర్మాణం.

గత రెండున్నర సంవత్సరాల క్రితం శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని అడ్కస్పల్లి గ్రామానికి చెందిన ముమ్మలనేని రాజశేఖర్,పద్మశ్రీ వీణ దంపతులు సుమారు రూ.4 కోట్ల సొంత నిధులతో కృష్ణశిలతో అత్యంత సుందరంగా పునర్నిర్మించారు.ప్రాచీన శిల్పకళా సాంప్రదాయం ఉట్టిపడేలా భక్తి భావం పరిఢవిల్లేలా ఈ ఆలయాన్ని తీర్చిద్దారు.

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.

ముమ్మలనేని రాజశేఖర్ దంపతులు తమ స్వంత గ్రామ శివారులో అడికేష్ లింగమయ్య గుడిని పునర్నిర్మించాలనే గొప్ప సంకల్పంతో ముక్కంటి దీక్ష పూని ఈ ఆలయాన్ని భవ్యంగా నిర్మించారు.నేటి నుండి ప్రారంభమైన శ్రావణ మాస పర్వదినాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుని పవిత్ర మాసంలో స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,కర్ణా టక,మహారాష్ట్ర రాష్ట్రాల నుండి కూడా భక్తులు విశేషంగా తరలివస్తున్నారు అని ఆలయ కమిటీ వారు తెలిపారు. పచ్చని ప్రకృతి మధ్య,ఆధ్యాత్మికతకు నిలయమైన ఈ క్షేత్రాన్ని శ్రావణ మాసంలో తప్పకుండా దర్శించి తరించాలని భక్తులకు ఆహ్వానం పలికారు.

ఆలయ పూజారి జంగం బస్వరాజు అప్పా.

తాతల కాలం నుండి ఈ ఆలయంలో పూజలు చేస్తున్నాం. శిథిలమైన ఈ ఆలయాన్ని దేవుడిలా వచ్చిన రాజశేఖర్ దంపతులు ఈ ఆలయాన్ని భవ్యంగా పునర్ నిర్మించారు.

ఆయన సేవ చిరస్మరణీయం.శ్రావణ మాసంలో ప్రతి ఒక్కరూ వచ్చి స్వామిని దర్శించుకోవాలనీ అన్నారు.

భక్తుడు దేగం హనుమంతు.

చిన్నప్పటి నుండి ఈ ఆలయానికి వస్తున్నాం.ఇది చాలా మహిమగల క్షేత్రం.పునర్నిర్మాణం తర్వాత ఈ ఆలయ శోభ మరింత పెరిగింది.ఈ శ్రావణమాసంలో అడికేష్ లింగమయ్య దర్శనం చేసుకుంటే కోరికలు తీరుతాయని నమ్మకం.

# కేసముద్రంలో 'త్రివర్ణ' శోభ.. 75 మీటర్ల జాతీయ జెండాతో హోరెత్తిన వీధులు!

- వందేమాతర గీతానికి 150 వసంతాలు.. 80వ స్వాతంత్ర్య సంబరాల వేళ అద్భుత ఘట్టం.
- ప్రధాని మోడీ పిలు పుతో కదంతొక్కిన విద్యార్థులు, యువత.
- కేసముద్రంలో వైభ వంగా సాగిన 'హర్ ఘర్ తిరంగా' భారీ ప్రదర్శన.





**కేసముద్రం, ఆగస్టు 12, ప్రజావాణి.**భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమం కేసముద్రం మండల కేంద్రంలో గురువారం జనసముద్రమై ఉప్పొంగింది. దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముంగిట నిలిచిన శుభవేళ.. జాతిని జాగృతం చేసిన 'వందేమాతరం' గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న అమర స్ఫూర్తితో నిర్వహించిన ఈ తిరంగా యాత్ర అద్భుత ఘట్టాలకు వేదికైంది. బీజేపీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ & జూనియర్ కాలేజీ ప్రాంగణం నుండి ఈ దేశభక్తి ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది.?కనువిందు చేసిన 75 మీటర్ల త్రివర్ణ పతాకం!ఈ మహోత్సవంలో 75 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కంటిచూపు మేర విస్తరించిన ఈ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు, యువకులు, పార్టీ శ్రేణులు చేతబూని నడుస్తుంటే వీధులన్నీ దేశభక్తి రంగును పులుముకున్నాయి.'భారత్ మాతా కీ జై','వందేమాతరం' నినాదాల తో కేసముద్రం పరిసరాలు మార్మోగాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్, ప్రభుత్వ హైస్కూల్ మీదుగా సాగిన ఈ భారీ ప్రదర్శన ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రధాని మోడీ ఈ యాత్రకు పిలుపునిచ్చారన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన మన జాతీయ జెండా నీడలో దేశ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా కన్వీనర్ ధార హిందూ భారతి, ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, ఓలం శ్రీనివాస్, బోగోజు నాగేశ్వర చారి, లెంకలపల్లి శ్రీనివాస్,బచ్చులక్ష్మీనారాయణ,ఐత సారయ్య, పూర్ణకంటి భాస్కర్, వెలిశాల సవీన్, భూక్య విజయ్, చంద్రకళ, గాంతి వెంకట్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని ఈ తిరంగా యాత్రను జయప్రదం చేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీశ్





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 12:**బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బుధవారం నంగునూరు, చిన్న కోడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను పరామర్శించారు. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన తడ్కపల్లి మనోజ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన తడ్కపల్లి అంజయ్య మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించారు.నంగునూరు మండలం జేపీ తండా గ్రామానికి చెందిన గణేశ్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాలను పరామర్శించారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు ఎర్ర నాగరాజు తండ్రి ఎర్ర రాంచంద్రం ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని, అదేవిదంగా డీలర్ మహేశ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామానికి చెందిన సంతోష్ ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రామంతపూర్ డివిజన్లో హర్ ఘర్ తిరంగా యాత్ర

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ఆజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా రాష్ట్ర జిల్లా పార్టీ సూచన మేరకు రామంతపూర్ డివిజన్ హర్ ఘర్ తిరంగా కన్వీనర్. వేముల తిరుపతయ్య కో కన్వీనర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ తిరంగార్యాలీ నిర్వహించి, ప్రతిక్షణం దేశం గురించి ఆలోచించే మన ప్రధానమంత్రి గారు చూపే మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్క పౌరుడు దేశం గురించి ముందు ఆలోచించాలని కోరడం జరిగింది. రామంతపూర్ డివిజన్లో, స్కూల్, సోమశేఖర్ గౌడ్ ,ప్రతిభ స్కూల్ శ్రీనివాస్ రెడ్డి , సాయి స్కూల్ సంజీవరెడ్డి , యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు , కాలనీ ప్రజలతో కలిసి భారీ తిరంగార్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు డివిజన్ బిజేపీ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్. పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులు,ప్రతి పౌరుడు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని ప్రతి పౌరుడు దేశభక్తి అలవర్చుకోవాలని, దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన,



సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇంకా ఎందరోమహనీయుల గురించి మనమందరం తెలుసుకోవాలని, వారు చూపిన మార్గంలో నడవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి రాములు, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపల్లి ఉపేందర్ , సంకురి కుమారస్వామి, ఉలిగొండ నారాయణ దాస్, ప్రభు లింగం, కృష్ణమూర్తి, దానయ్య, ఉపేందర్ యాదవ్, బొడ్డుపల్లి ఆనంద్, నాసు సతీష్, అల్లాడి నిరంజన్ గౌడ్, వి సురేష్, సతీష్ గుప్తా , భాస్కర్ చారి, తమ్మలి



రవి, జక్క పర్వతాలు, రాంబ్రహ్మం, బొడ్డుపల్లి ముత్యం, స్వర్ణ షిండే,దయాకరరెడ్డి, శైలందర్. నాయకులు, కార్యకర్తలు డివిజన్ యువకులు,మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఫెడరేషన్ నేతలు



**మేడిపల్లి ఆగస్టు 12( మన ప్రజావాణి)** బోడుప్పల్ డివిజన్--11 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమి తులైన బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ని బుధవారం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థ నాయకత్వం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధు,కట్కం రాజేష్,ఎస్ ఆర్ దానం,ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆషాఢ మాస అమావాస్య పూజలు

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆషాఢ మాస అమావాస్య సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ ( వజనాలమ్మ ) మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు బుధవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి,16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, కటకం ప్రవీణ్, పెండ్యాల రాములు, ఆడపడుచులు, భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేద రైతు బాట కోసం న్యాయ పోరాటం

- 35 ఏళ్లుగా వినియోగిస్తున్న దారిపై వివాదం..
- అధికారుల విచారణకు రైతు విజ్ఞప్తి

**దేవరకొండ:-గుడిపల్లి, ప్రజావాణి ఆగస్టు 12:** గణపురం గ్రామానికి చెందిన రైతు నేరడిగుమ్ము వెంకటేశ్వర్లు తన వ్యవసాయ భూమికి వెళ్లేందుకు గత 35 సంవత్సరాలుగా వినియోగిస్తున్న బాట విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత భూమికి సరైన దారి లేకపోవడంతో సుమారు 35 సంవత్సరాల క్రితం పక్క రైతు వద్ద నుంచి దారి కోసం భూమిని కొనుగోలు చేసి, అప్పటి నుంచి అదే మార్గం ద్వారా పొలానికి వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం అదే బాట పక్కన గణపురం గ్రామ మాజీ సర్పంచ్ తోటకూర పావని పరమేష్ నూతనంగా ఇల్లు నిర్మించుకున్నారని, ఆ మార్గాన్ని ఇంటి అవసరాలకు వినియోగించుకుంటున్నారని



రైతు ఆరోపించారు. తాను వినియోగిస్తున్న బాటకు సంబంధించిన భూమి తనకు పట్టా ఉన్నప్పటికీ, దానిని కబ్జా భూమిగా ప్రచారం చేస్తూ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంకటేశ్వర్లు ఆరోపించారు. తన హక్కును కాపాడుకునేందుకు బాట వద్ద కంచె ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నించగా, తనపై దౌర్జన్యానికి పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన వాపోయారు. ఈ విషయంపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

రైతు డిమాండ్లు

35 ఏళ్లుగా వినియోగిస్తున్న బాటపై సమగ్ర విచారణ చేపట్టాలి.

రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి రికార్డుల ఆధారంగా వాస్తవాలను నిర్ధారించాలి.

బాటకు సంబంధించిన పట్టా, రికార్డులను పరిశీలించాలి.

రైతుకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎవరైనా అక్రమంగా బాటను ఆక్రమించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఇట్లు నేరడిగుమ్ము వెంకటేశ్వర్లు రైతు, గణపురం, గుడిపల్లి మండలం

# మృతుడి కుటుంబానికి రూ.99,748 ఆర్థిక సాయం

- రేకొండ పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో నామినీకి నగదు పంపిణీ



**మన ప్రజావాణి ప్రతినిధి / చిగురుమామిడి:** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబానికి రావాల్సిన పొదుపు మొత్తాలను సంఘం ప్రతినిధులు బుధవారం ఆయన నామినీ రజితకు అందజేశారు. రమేష్‌కు రావాల్సిన నియమిత పొదుపుల బోనస్ రూ.12,000, సాధారణ పొదుపులు రూ.7,748, సామూహిక నిధి క్లెయిమ్-1, క్లెయిమ్-2 కింద రూ.70,000, అభయ నిధి కింద రూ.10,000 కలిపి మొత్తం రూ.99,748 నగదును నామినీ రజితకు అందజేసినట్లు సంఘం అధ్యక్షుడు చెంచల దిలీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే పొదుపు సంఘాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్ గౌడ్, సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి, పోగుల రవీందర్, పిరిల్ల వేణు, చంచల భూమేష్, కనకం రఘు, చంచల వెంకటస్వామి, చంచల సురేష్, సమితి గణకుడు అనగోని వీరన్న, సంఘ గణకుడు బేరి హరీష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలకు కాంగ్రెస్ కార్యకర్త కసిని విక్రాంత్ కౌంటర్

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ కార్యకర్త కసిని విక్రాంత్ తీవ్రస్థాయిలో స్పందించారు. సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రజలు ఆ పార్టీని అధికారానికి దూరం చేశారని విమర్శించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా జగ్గారెడ్డి సూచన మేరకు ఐబీ పక్కన ఉన్న సర్కిల్‌లో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దీనిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ పార్టీకి నాయకత్వం లేకుండా పోయిందని



విక్రాంత్ విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చేస్తున్న వ్యాఖ్యలు అర్థం కావడం లేదని, కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇటీవల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించి, పోషమ్మ తల్లిని దర్శించుకుని సమృద్ధిగా వర్షాలు కురవాలని జగ్గారెడ్డి మొక్కుకున్నారని తెలిపారు. వర్షాలు కురిసి ప్రజలకు పంటలు సమృద్ధిగా పండాలని కోరుకోవడం తప్పా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ శ్రేణులు తగిన విధంగా స్పందిస్తాయని కసిని విక్రాంత్ హెచ్చరించారు. నాయకులు పరస్పరం వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# ముత్యాలమ్మ అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12(జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆషాఢ అమావాస్య, ఆషాఢ మాసం చివరి రోజు సందర్భంగా జోగిపేట పట్టణంలోని ముత్యాలమ్మ (వజనాలమ్మ) అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎం. మల్లికార్జున్ గుప్త, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్ల శంకర్, ఎర్ర సాయిలు, పుర ప్రముఖులు జూకంటి లక్ష్మణ్, రెడ్డిపల్లి బ్రహ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, బంజ రవి, జలగరీ యాదగిరి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్యంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.



# హుజూర్‌నగర్ లైబ్రరీకి మహర్దశ

- రూ. 5 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.
- గ్రంథాలయంలో మౌలిక వసతులపై ఆరా.
- త్వరలోనే లైబ్రరీకి కొత్త హంగులు.

**హుజూర్నగర్ ఆగస్టు 12 (ప్రజావాణి)** హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం త్వరలోనే కొత్త హంగులు సంతరించు కోనుంది. బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయంలోని వసతులను పరిశీలించిన కలెక్టర్. విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. పుస్తకాల లభ్యత, తాగునీరు, ఫర్నిచర్,



వెలుతురు వంటి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యకు అనుగుణంగా వసతులు పెంచాలని సూచించారు. మౌలిక వసతులకు రూ. 5 లక్షలు లైబ్రరీలో సివిల్ వర్క్స్, పెయింటింగ్, అదనపు కుర్చీలు, టేబుళ్లు, తాగునీటి సౌకర్యం కోసం రూ. 5 లక్షల నిధులను మంజూరు



చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో వెంటనే పనులు చేపట్టి, గ్రంథాలయాన్ని పాఠకులకు మరింత చేరువ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడిఏ రవి, తహసిల్దార్ కవిత, గ్రంథాలయ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ తూడి అశోక్ రెడ్డి మృతి

- ఘనంగా నివాళులు అర్పించి
- మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు-
- తిప్పన విజయసింహ రెడ్డి

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 12** మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ తూడి అశోక్ రెడ్డి నిన్న సాయంత్రం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి అశోక్ రెడ్డి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకు ముందు నిడమనూర్ మండల వాస్తువ్యులు హైదరాబాద్ గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన పెద్దబోయిన రామలింగయ్య యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు అశోక్ రెడ్డి మృతి నందిపహాడ్ ప్రాంత ప్రజలకు, ఆయన అభిమానులకు తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,పద్మశెట్టి కోటేశ్వర రావు, పాలారపు సత్యనారాయణ, మగ్రి అంజిబాబు,బెడుదురి శ్రీనివాస రెడ్డి, వింజం శ్రీధర్, కర్నే గోవింద్ రెడ్డి, కడియం సైదులు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, కుందూరు శ్యాం సుందర్ రెడ్డి తదితరులు ఉన్నారు..



# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి









**నాగపురి(చేర్యాల)ఆగస్టు12:** గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు,చోరీలు జరగకుండా సీసీ కెమెరాలు నిరంతర పర్యవేక్షణకు దోహదపడతాయని సిద్దిపేట డీసీపీ ం. సుభాష్ చంద్రబోస్ అన్నారు. దాతల సహకారం, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13 జజ కెమరాలను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెమెరాలు ఉండటం మూలాన దొంగతనాలు, చోరీలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. యువత మద్యానికి,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో సామాజిక మార్పు దిశగా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ రమేశ్ , కొమురవెల్లి ఎస్సై తోట మహేశ్,సర్పంచ్ బండమీది సంతోషి కర్ణాకర్, ఉప సర్పంచ్ ఆవుల సందీప్,మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ వార్డు సభ్యులు తుమ్మ రేణుక, భూ లక్ష్మీ నర్సింగరావు, చిరుమల్ల కర్ణాకర్,బుచెల్లి నర్సింగరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే అయిలయ్య,మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామపంచాయతీలో సిబ్బంది సమయపాలన, విద్యుత్ వినియోగంపై విచారణ జరిపించాలి




**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ బల్బులు అవసరమైన సమయానికి మాత్రమే వినియోగించాల్సి ఉండగా, రాత్రింబవళ్లు 24 గంటల పాటు వెలిగిస్తూ ప్రభుత్వ విద్యుత్‌ను వృథా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వినియోగంపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ నష్టం కలుగుతోందని వారు పేర్కొంటున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులను పరిశీలించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన ఉన్నట్లు తేలితే సంబంధిత సిబ్బందిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా పంచాయతీ అధికారి (DPO) మరియు జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై తక్షణమే స్పందించి ధర్మారం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది హాజరు, సమయపాలన, విధి నిర్వహణ మరియు విద్యుత్ వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు.అలాగే గ్రామ సర్పంచ్ గారు తక్షణమే గ్రామంలో పర్యటించి విద్యుత్ బల్బులు అనవసరంగా 24 గంటలు వెలుగుతున్న పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సమయాల్లో మాత్రమే విద్యుత్ వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బంది విధులు నిర్వహించేలా, సమయపాలన పాటించేలా మరియు గ్రామపంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కు నివాళులర్పించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ మృతదేహానికి పలువురు ఉన్నత అధికారులు, నాయకులు నివాళు లర్పించారు.సింగరేణి మండల పరిధిలోని వెంకిటియ తండాలో బుధవారం నవీన్ అంత్యక్రియలు జరిగాయి. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్ తోపాటు అటవీశాఖ ఉన్నత అధికారులు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ సిద్దార్ధ విక్రమ్ సింగ్ పలువురు ప్రజాప్రతినిధులు నవీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపునా అండహా ఉంటామని తెలిపారు. నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కలెక్టర్ తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. మృతుడు నవీన్ కు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

## భూ సమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**చెన్నూరు, ఆగస్టు 12, ప్రజావాణి:** మంచిర్యాల జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను విచారించి సత్వరమే పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు ఆదేశించారు. బుధవారం ఆయన భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూసమస్యపై విచారణ జరిపారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి విచారణ ద్వారా నిబంధనల మేరకు సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పీడీఎస్ బియ్యం సరఫరా తనిఖీ:అనంతరం కోటపల్లి మండల తహసీల్దార్‌తో కలిసి ఎం.ఎల్.ఎస్. (మీూా) పాయింట్‌ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం సరఫరా తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్లకు బియ్యం సకాలంలో చేరేలా చొరవ చూపాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం





**కామారెడ్డి జిల్లాభిక్కనూర్, ఆగస్ట్ 12 ( ప్రజావాణి)**మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై పంచాయతీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. కొందరు రాజకీయ ప్రతినిధుల అండదండలతో నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు సత్వరమే స్పందిస్తూ చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా భిక్కనూర్ బస్టాండ్ ఎదుటి ప్రాంతంలో జరుగుతున్న ఓ నిర్మాణాన్ని పంచాయతీ అధికారులు పరిశీలించారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకోలేదని గుర్తించిన అధికారులు వెంటనే పనులను నిలిపివేయించారు.గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా సంబంధిత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే నిబంధనల మేరకు చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## చేయూత సామాజిక భద్రత పించన్ల పథకం కింద అర్హులైన కొత్త లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 12 (మన ప్రజావాణి)**బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు దరఖాస్తులు స్వీకరణ, జలసిరి, ప్రతి సోమవారం అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహణ, వనమహోత్సవం తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మున్సిపల్, వైద్య, ఎక్సైజ్ తదితర అంశాలపై ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయూత పింఛన్ల కొత్త మంజూరుకు సంబంధించి సెర్ప్ సర్క్యులర్ ప్రకారం అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా మరియు డయాలసిస్ బాధితులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్, గ్రీవెన్స్ కార్యక్రమాల్లో అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకున్నట్లైతే అలాంటి వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేయని వారు, అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా కొత్తగా అర్హత సాధించిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఆగస్టు 31, 2026లోగా స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ఎంపీడీఓ కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి/మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.దరఖాస్తుదారులు ఆధార్, వయస్సు ధృవీకరణ, రేషన్ కార్డు లేదా అవసరమైన ఆదాయ ధృవీకరణ, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు సంబంధిత పింఛన్ వర్గానికి అవసరమైన ప్రత్యేక ధృవీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. పింఛను కొరకు దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని తెలిపారు. అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయంలో చేయూత హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి పింఛన్ల కొరకు దరఖాస్తు చేయు వ్యక్తులకు సహాయతను అందించాలని తెలిపారు.జలసిరిలో చేపట్టిన ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని ఎంపీడీఓలు, ఏపీఎంలను కలెక్టర్ ఆదేశించారు. విఓలకు కేటాయించిన లక్ష్యం మేర ఫామ్ పాండ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి, అంచనాలు సిద్ధం చేసి మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.అలాగే వ్యక్తిగత ఇంకుడు గుంతలు, పెర్కొలేషన్ ట్యాంకులు, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీఛార్జ్ వంటి జలసిరి పనులను ప్రారంభించాలని ఆదేశించారు.

మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహణ

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ జారీ చేసిన ఉత్తర్వులు మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలో ప్రజావాణి నిర్వహణకు ఎంపీడీఓను నోడల్ అధికారిగా వ్యవహరించాలని సూచించారు. అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను వెంటనే నమోదు చేసేందుకు హెల్ప్‌డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్, డేటా ఎంట్రీ సదుపాయం ఏర్పాటు చేయాలని, అర్జీలు రాయడంలో ప్రజలకు సహాయం అందించాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం తాగునీరు, తగినన్ని కుర్చీలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఎక్సైజ్ ఈఎస్ కిరణ్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటరత్నం మండల కేంద్రాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలు పటిష్ట దాడులు,పీ.డీ యాక్ట్ నమోదు.

- రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ,ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు.
- నేర నియంత్రణ,పాత నేరస్తులపై నిఘా,రాత్రి పహారా కట్టుదిట్టం.
- అక్రమ కార్యకలాపాలు పేకాట,గుట్కా,ఇసుకపై నిరంతర దాడులు.
- డయల్ 112 ప్రచారం ముమ్మరం చేయాలి.
- రాబోవు పండుగల బం దోబస్తు.24/7 వాహన తనిఖీలు, పటిష్ట ఏర్పాట్లు.
- బోధన్ డివిజన్ సమీక్షలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్ కీలక ఆదేశాలు.





**కోటగిరి/ప్రజావాణి:-**నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,ఐ.పి.యస్ సమగ్ర సమీక్ష సమావేశం బుధవారం కోటగిరి పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా బోధన్ డివిజన్ ఏ.సీ.పీ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.హెచ్.ఓ లు,ఎస్సైలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని,అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సి.పి.బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించా మన్నారు.ముఖ్యంగా హత్య,హత్యాయత్నం,చోరీలు, మహిళలపై నేరాలు,సైబర్ మోసాలు,డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా,పేకాట, గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించామన్నారు.పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు.అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, రౌడీషీటర్లు,పాత నేరస్తులు,బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి,అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,షీ టీమ్స్,ఈగల్ టీమ్స్,చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు,జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.అలాగే పేకాట,గుట్కా,ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని,ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.రిసెప్షన్ నిర్వహణ,రికార్డుల నిర్వహణ,స్టేషన్ పరిశుభ్రత,సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమం బోధన్ ఏ.సి.పి పి.శ్రీనివాస్, సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు,సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సి.ఐ లు,ఎస్హెచ్ఓ లు,ఎస్సైలు,ఐటి కోర్స్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం గ్రామంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం రాబోతుందా?

- రాబోతుందంటున్న టిడిపి నాయకులు
- పార్టీ బలోపేతానికి పునాదులు వేస్తాం
- ప్రతి కార్యకర్తను తట్టి లేపుతాం
- త్వరలో టిడిపి దిమ్మలకు శంకుస్థాపన
- వచ్చే ఎన్నికల్లో పోటీకి సై అంటున్న టిడిపి పార్టీ
- కలిసి వచ్చే పార్టీలతో పొత్తుకు సై



**ముదిగొండ ఆగస్టు 12 ప్రజావాణి ప్రతినిధి**

ముదిగొండ మండలం ముత్తారం గ్రామ పరిధిలో టిడిపి పార్టీ కి పూర్వ వైభవం రాబోతుందని టిడిపి పార్టీ నాయకులు అంటున్నారు. గతంలో ఈ గ్రామ పంచాయతీ పరిధిలో టిడిపి, సిపిఎం పార్టీ పొత్తులతో సర్పంచి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కానీ కాలక్రమేనా టిఆర్ఎస్ పార్టీ రావడంతో టిఆర్ఎస్ పార్టీ మొత్తం టిడిపి క్యాడర్ ఉండడం వల్ల నాయకులు టిఆర్ఎస్ లో ఉండవలసి వచ్చింది. కానీ ఇప్పుడు కథ మారింది మేము ఏ పార్టీలోకి వెళ్ళిపోలేదు మా కేడర్ అలానే ఉంది అంటున్నారు. నడిపించే నాయకుడు ఉంటే తమ వెంట నడవడానికి మేము సిద్ధం అంటున్న పార్టీ శ్రేణులు. పార్టీ నిర్మాణం త్వరలో చేపట్టి ప్రతి కార్యకర్తను కలిసి పార్టీ బలోపేతానికి బాటలు వేస్తామని నాయకులు చెప్తున్నారు. గ్రామంలో టిడిపి జెండా మరోసారి ఎగరటానికి అహర్నిశలు కృషి చేస్తామని అంటున్నారు.

## రేగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ





**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 12 (మన ప్రజావాణి):-**ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గ రేగొండ మండల కేంద్రంలో బిజెపి రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాణి స్కూల్ మరియు విక్టరీ స్కూల్ పిల్లలతో కలిసి రేగొండ పెద్ద బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకి ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశీదర్ రెడ్డి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛ భారత దేశంలో జీవిస్తున్నామని అలాగే హర్ ఘర్ తిరంగ్ అనే నినాదంతో ప్రతి ఇంటిపై ఒక జాతీయ జెండా ఎగరవేయాలని ఆగస్టు 15 వ తారీకు వరకు ఒక పండుగలా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా నాయకులు గన్ రెడ్డి లింగారెడ్డి, జాలిగాపు రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు సర్వ కుమార్, గాండ్ల రమేష్, మండల నాయకులు సామల సంతోష్, మాతృపెల్లి అరవింద్, బీజేవైఎం జిల్లా నాయకులు మాత శంకర్, రేసోజు శివరాజ్, సాదు దేవేందర్, బానోతు రాజేందర్ ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, దేశ్మీ సాంబయ్య, పెండల సంపత్, నేరెళ్ల శంకర్, చల్ల విక్రం, కన్నబోయిన భాస్కర్, పొనుగంటి శ్రీను, పగడాల మనోహర్ బండి రాజు సాయి రెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి:

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 12:** జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామకం, సర్దుబాటు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది వివరాలు, పారిశుధ్యం, మందుల లభ్యత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

**ఆసుపత్రుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని



కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చూడాలని, అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమే చికిత్స అందించాలని తెలిపారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి**

ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న



మార్గాల ద్వారా వ్యర్థాలను సక్రమంగా తరలించి, పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు**

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వైద్య సేవలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ప్రణాళిక సమీక్షలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్..

**ప్రజావాణి,నెల్లికుదురు:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరీ చేయనున్న వివిధ రకాల ఆసరా పెన్షన్ లపై స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్ నెల్లికుదురు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు విబిజి రాంజీ సిబ్బందికి బుధవారం పెన్షన్ సమగ్ర గ్రామ ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత సమీక్షలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నితీష్ పాల్గొన్నారు. సమీక్షను ఆశాంతం పరిశీలించారు. ఎంపీడీవో కార్యదర్శులకు, వి బి జి రాంజీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పెన్షన్ సమాచారం అందరికీ చేరవేయాలన్నారు. వివిధ రకాల పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి కావలసిన ధ్రువపత్రాలు వెంటనే ఇచ్చేందుకు తహసిల్దార్ తో సంప్రదిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ ఆన్లైన్ ప్రక్రియ స్వయంగా నిర్వహిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకొకడు కుంట ఉండే విధంగా చూడాలని వివిజి రాంజీ సిబ్బందిని ఆదేశించారు.



గ్రామ పాలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

శిక్షణలో భాగంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ మండల కేంద్రం నెల్లికుదురు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి గ్రామ పాలన పట్ల అవగాహన పొందారు. ఈ సందర్భంగా పలు విషయాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం ఆయన హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ భూగర్భ జలాలను



ఒడిసిపట్టేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావాల నుంచి బయటపడవచ్చు అని తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచి పులి వెంకన్న ఎంపీడీవో కుమార్, ఉపసర్పంచి మంచాల వెంకన్న, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశభక్తితో కదిలిన యువత..
# పటాన్‌చెరులో ఘనంగా తిరంగా యాత్ర

● డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, ఆగస్టు 12 (ప్రజావాణి):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత శక్తిని సక్రమమైన మార్గంలో వినియోగించినప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

దేశభక్తి, జాతీయ సమైక్యత, యువతలో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన తిరంగా యాత్రను ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జాతీయ జెండాలను చేత పట్టుకొని పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో పటాన్‌చెరు వీధులు మార్మోగాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. విద్య, క్రీడలు, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో యువత రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**



డ్రగ్స్ యువత జీవితాలను చిన్నాభిన్నం చేయడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతినడంతో పాటు నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖతో పాటు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు.



**దేశభక్తితో పాటు సామాజిక బాధ్యత**

తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని, ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉన్న యువతతోనే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, బల్వంత్, హమీద్, ధనరాజ్, షకీల్, కొండల్, టింకు, యువజన వికాస సమితి అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, యువత, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా లో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయెందర్ రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బుధవారం నాడు అదనపు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఎమ్ డి రియాజ్ ఇతర అధికారులతో ఖరిఫ్ 26-27 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మేడ్చల్ జిల్లాలో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయవలసిందిగా ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మేరకు గన్నీల అందుబాటులో ఉంచవలసిందిగా అధికారులకు ఆదేశించారు.

రైతులు తమ వడ్లను తడి, తాలు దుమ్ము లేకుండా శుభ్రపరచి, బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అలాగే వరికోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల యజమానులతో



సమన్వయం చేసుకుని ధాన్యం క్రమపద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ట్యాబ్



ఎంట్రీలు ఆలస్యమవడం వల్ల రైతుల చెల్లింపులు ప్రభావితమవుతున్నందున, ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో నిరంతర సమీక్ష నిర్వహించాలని కూడా తెలిపారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోపే వారి ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ చేయబడతాయని పేర్కొన్నారు. చివరిగా, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాకు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# నాచారం ఎచ్ ఎమ్ టి నగర్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** దేశప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు నాచారం, ఎచ్ ఎమ్ టి నగర్ డివిజన్ పరిధిలో బి జె పి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలకు జాతీయ జెండాలను పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వారి ఇంటి పై జాతీయ జెండా ఎగురావేయాలని దేశ ఔన్నత్యాన్ని, దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, హర్ ఘర్ తిరంగా ఉప్పల్ నియోజకవర్గం కో కన్వీనర్ జవాజీ శ్రీధర్ రెడ్డి,డివిజన్ కో-కన్వీనర్ గందమల గోపి, చంద్రమౌళి,రాగిరి మోహన్ రెడ్డి, రాజి రెడ్డి, వీర ప్రతాప్ రెడ్డి,నవీన్ చింటూ, కొండయ్య మేస్త్రి,వేణుగోపాల్, నాగేష్, రాకేష్ రెడ్డి, క్రాంతి కుమార్,కిట్టు,మంజులవాణి, క్రాంతి కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# సిద్ధరామేశ్వర ఆలయ భూముల సర్వే

**భిక్కనూర్, ఆగస్ట్ 12 ( ప్రజావాణి ):** రాష్ట్ర దేవదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ దేవాలయాలకు సంబంధించిన భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా భిక్కనూర్ మండల కేంద్రంలోని శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన భూముల సర్వే గత మూడు రోజులుగా కొనసాగుతోంది. దేవదాయ శాఖ అధికారులు ఆలయానికి



సంబంధించిన భూముల విస్తీర్ణం, హద్దులు, ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఆలయ భూములకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తూ, భూముల వివరాలను సర్వే ద్వారా నమోదు చేస్తున్నారు. కామారెడ్డి డివిజన్ దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. ఆలయ ఈవో,శ్రీధర్ రావు, శ్యామ్ సిబ్బంది సర్వే కార్యక్రమంలో పాల్గొని అధికారులకు సహకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి, వాటి పరిరక్షణకు చర్యలు తీసుకునే ప్రక్రియలో భాగంగానే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజతం..

● రిశ్వితకు ఘన సన్మానం



**భిక్కనూర్, ఆగస్ట్ 12 ( ప్రజావాణి )** ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇటలీలో జరిగిన పోటీల్లో రజత పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్విత సుంచనకోటను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. తన కార్యాలయంలో రిశ్వితను సత్కరించిన మంత్రి ఆమె సాధించిన విజయాన్ని అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకుని రజత పతకం సాధించడం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రిశ్విత భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఆమె కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ప్రపంచ వేదికపై తెలంగాణకు గుర్తింపు తీసుకువచ్చిన రిశ్విత సుంచనకోటకు పలువురు అభినందనలు తెలిపారు.

# పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

● బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం నాడు వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజని వారి కార్యాలయంలో కలిసి సుమారు 8 నెలలు గడుస్తున్నా వాటర్ వర్క్స్ కాంట్రాక్టర్లు సీవరేజ్ పైప్ లైన్ పనులను పూర్తి చేసి దానితో పాటు ఉన్న రోడ్డు రెస్టోరేషన్ లను



వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారితో వెంటనే రోడ్డు రెస్టోరేషన్ లు పూర్తి చేయించాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణం చేసిన బీరప్ప గడ్డ, ధర్మపురి కాలనీ, సాయిరాం నగర్ కాలనీ ఇందిరానగర్ కాలనీలో సిసి రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ కాంట్రాక్టర్లకి వెంటనే నోటీసులు ఇచ్చి రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతానని చేయని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు

# ఎస్పీఎంలో గుర్తింపు ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**ప్రజావాణి ప్రతినిధి నక్క సునీల్ కుమార్, ఆగస్టు 12** సిర్పూర్ (టి): సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీఎం)లో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించి, ఎన్నికల్లో కార్మికుల మద్దతుతో విజయం సాధించిన సంఘంతోనే యాజమాన్యం అగ్రిమెంట్ చేసుకోవాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు అడిషనల్ లేబర్ కమిషనర్ బి. గంగాధర్‌ను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్పీఎం మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జె. మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, వంగూరి రాములు బుధవారం కలిశారు. ఎస్పీఎంలో గుర్తింపు ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టులో లేబర్ డిపార్ట్‌మెంట్ వాదనలు పెండింగ్‌లో ఉన్నాయని నాయకులు తెలిపారు. లేబర్ డిపార్ట్‌మెంట్ తరఫున వాదనలను వెంటనే హైకోర్టుకు సమర్పించాలని కోరారు. దీనిపై అడిషనల్ లేబర్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, వాదనలను త్వరలోనే హైకోర్టుకు సమర్పిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఎన్నికల్లో గెలిచిన సంఘంతోనే యాజమాన్యం అగ్రిమెంట్ చేసుకోవాలని స్పష్టం చేశారు.

# కౌశిక్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్న ఓడితల ప్రణయ్



**ప్రజావాణి ఆగస్టు 12** కమలాపూర్ మండల్ కెసిఆర్ హయాంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయితే మరి మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ వీపుగా ఉన్నప్పుడు వాటిని లబ్ధిదారులకు ఎందుకు పంపిణీ చేయలేదు? ఇల్లు పూర్తయ్యాయని చెప్పుకోవడానికి మాత్రం రాజకీయాలు చేశారు కానీ పేదలకు ఆ ఇండ్లను అందించాల్సిన బాధ్యతను ఎందుకు నిర్వహించలేదు దీనికి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలకు సమాధానం చెప్పాలి? మొన్న జరిగిన కార్యక్రమంలో నీ ప్రవర్తన చూస్తే నిజంగా సిగ్గుపడాల్సిన పరిస్థితి రాష్ట్ర మంత్రుల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ వేదికపై ఉన్న సమయంలో కూడా కనీస హుందాతనం లేకుండా నువ్వు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.. కౌశిక్ రెడ్డి నువ్వు ఎమ్మెల్యే వి ఆ పదవిని వ్యక్తిగత ఆస్తి కాదు ప్రజలు నీకు అప్పగించిన బాధ్యత వేదికపై ఎవరు ఉన్నారు ఏ సందర్భంలో ఏం మాట్లాడుతున్నావు అనే కనీస సోయి కూడా లేకుండా మాట్లాడడం మర్యాద వ్యవహరించడం సిగ్గుచేటు

నీ ప్రవర్తన చూసి ప్రజలు ఇలాంటి వ్యక్తి మా ఎమ్మెల్యేగా ఉన్నారని చెప్పుకోవాలా. అని బాధ పడే పరిస్థితి తీసుకువచ్చావ్ వేదికలపై హంగామా చేయడం వ్యక్తిగత విమర్శలకు దిగడం కాంట్రవర్సీలకు కేరాఫ్ గా మారడం నాయకత్వం కాదు కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలు నీకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి గౌరవం తీసుకురావాల్సిన బాధ్యత నీది కానీ నీ ప్రవర్తనతో ఆ పదవిని చిన్నచూపు చూస్తే పరిస్థితి తీసుకు వస్తున్నావు

ఇకనైనా నీ అహంకారాన్ని పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలు హుజురాబాద్ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టు లేకపోతే నీ ప్రవర్తనకు ప్రజలే త్వరలో సరైన సమాధానం చెప్తారు

# పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణల ఏకగ్రీవ ఎన్నికకు కోదాడ వైశ్యుల ఏకోన్ముఖ తీర్మానం

- రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య సంక్షేమమే ధ్యేయం.
- జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావుకు వినతి.



**కోదాడ, ఆగస్టు 12 (ప్రజావాణి ప్రతినిధి):** కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని స్థానిక ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. సంఘం బలోపేతానికి, నిరుపేద వైశ్యుల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న పైడిమర్రి నారాయణరావును అధ్యక్షుడిగా, పందిరి సత్యనారాయణను సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావుకు, వైశ్య పెద్దలకు స్థానిక సమాజం వినతి పత్రం సమర్పించింది. కష్టకాలంలో కొండంత అండ:పట్టణంలో ఏ ఆర్యవైశ్య కుటుంబానికి ఆపద వచ్చినా తమ సొంత సమస్యగా భావించి తీర్చడంలో నారాయణరావు ముందుంటున్నారని వైశ్య ప్రముఖులు పేర్కొన్నారు. పట్టణ సెక్రటరీగా పందిరి సత్యనారాయణ అందిస్తున్న సేవలు అనన్యసామాన్యమని కొనియాడారు. ఎవరైనా పరమపదిస్తే కడసారి చూపునకు కూడా రాలేని ప్రస్తుత రోజుల్లో, సత్యనారాయణ స్వయంగా శ్మశానవాటికకు వెళ్లి అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని గుర్తుచేశారు. ఆరోగ్య రక్షణ – నిరుపేదలకు భరోసా ఆర్థికంగా వెనుకబడిన బీద వైశ్యులకు తక్షణ ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కోదాడలోని ప్రముఖ ఆర్యవైశ్య వైద్యులతో మాట్లాడి అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారని వివరించారు. రాజకీయాలు వద్దు.. ఐక్యతే ముద్దు:అధికారంలో ఏ పార్టీ ఉన్నా తాత్కాలికమేనని, రాజకీయాలను అడ్డం పెట్టుకొని వైశ్య సమాజంలో చీలికలు తేవడం ఎంతమాత్రం సమంజసం కాదని వైశ్య పెద్దలు స్పష్టం చేశారు. 'రాజకీయాలు వేరు – ఆర్యవైశ్య సంక్షేమం వేరు' అనే నినాదంతో ఆదర్శంగా నిలిచిన నారాయణరావు, సత్యనారాయణల నాయకత్వాన్ని జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించాలని కోదాడ పట్టణ వైశ్యులు గట్టిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

# కోటగిరి పోలీసుల సంచలన పట్టివేత.

- 8.86 కిలోల గంజాయితో ఒకరు అరెస్ట్.
- గంజాయి కేసులను చేయిస్తున్న వారినీ అభినందించిన సీ.పీ.సాయి చైతన్య.

**కోటగిరి/ప్రజావాణి:**–గంజాయి అక్రమ రవాణాపై కోటగిరి పోలీసులు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒక రిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కోటగిరి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 11 మంగళవారం సాయంత్రం 5 గం.ల సమయంలో ఒక వ్యక్తి గంజాయి తీసుకువస్తున్నాడని సమాచారం అందడంతో కోటగిరి పోలీసులు పోతంగల్ మంజీర నది మొదటి వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి సంచితో అనుమానాస్పదంగా నడుచుకుంటూ రావడాన్ని గమనించారు. ఆ అనుమానాస్పద వ్యక్తిని పట్టుకోబోగా పారిపోయే ప్రయత్నం చేయగా కోటగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అతని వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా మొత్తం 8.86 కిలోల గంజాయి,ఒక వివో చరవాణి లభించాయి. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 44,300 గా ఉంటుందనీ తెలిపారు.

నిందితుడి వివరాలు.

ఎ-1బర్దల్ పాచిరం వయస్సు 38 సంలు,కులం కాయిత లంబాడ,వృత్తి వ్యవసాయం,నివాసం పోచారం తాండా, పెద్ద కోడపగల్ మండలం,కామారెడ్డి జిల్లా వాసి.

విచారణలో వెల్లడైన విషయాలు.

ఇల్లు కట్టడం వలన అప్పులు ఎక్కువ కావడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పాచిరం ఈ దందాకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తెలిపాడు. కారేగం తాండా గ్రామానికి చెందిన రాందాస్ ఎ-3 ద్వారా ఒడిస్సాకు చెందిన చోటు ఎ-2 తో పరిచయం ఏర్పడింది. వారి ద్వారా గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు చెప్పాడు. 3 నెలల క్రితం చోటు కామారెడ్డికి 10 కిలోల గంజాయి తీసుకురాగా అందులో కొంత భాగాన్ని దేగ్లూర్‌కు చెందిన సాథి ఎ-4 కు విక్రయించేందుకు పోతంగల్‌కు తీసుకొస్తుండగా పోలీసులకు చిక్కాడు. ప్రస్తుతం ఎ-2 చోటు,ఎ-3 రాందాస్,ఎ-4 సాథి పరారీలో ఉన్నారు. వారిపైన కూడా కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

పోలీస్ కమిషనర్ అభినందన.

ఈ కేసును ఛేదించిన సహాయ కమిషనర్ సీసీఎస్ శ్రీశైలం, సహాయ కమిషనర్ బోధన్ పి.శ్రీనివాస్,రుద్రూర్ సీ.ఐ కృష్ణ, కోటగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,రుద్రూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్,సీసీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,ఈగల్ బృందం, చీతా బలగ సిబ్బందిని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు.

పోలీసుల హెచ్చరిక.

గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,అమ్మకా ల్లో పాల్గొన్నా,సహకరించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ. ఇలాంటి సమాచారం ఉంటే పోలీసులకు గానీ,ఉచిత సహాయ నంబర్ 1908 కు గానీ తెలియజేయాలని పోలీసులు కోరారు.

# ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు: బీఆర్ఎస్ నేతలు

**సంగారెడ్డి మన ప్రజావాణి ఆగస్ట్ :12** సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు అతిఉత్సాహంతో, స్థాయికి మించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలకు ఘాటైన కౌంటర్ ఇచ్చారు.

అభివృద్ధి అంటే గుర్తొచ్చే పేరు చింత ప్రభాకర్ అని, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విశేష కృషి చేశారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో సుమారు రూ. 822 కోట్లతో, సదాశివపేట పట్టణంలో సుమారు రూ. 264 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనులపై ఎవరికైనా సందేహాలు ఉంటే సంగారెడ్డి, సదాశివపేటలో ఆధారాలతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ నేతలు కూడా చర్చకు రావాలని సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధి అంశాలపై మాట్లాడితే తాము సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. "తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు చింత ప్రభాకర్. మా నాయకుడిని విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడండి. మేము కూడా మీకంటే ఎక్కువగా మాట్లాడగలం. కానీ వ్యక్తిగతంగా దూషించడం మా నాయకుడు మాకు నేర్పలేదు. పద్ధతిగా, గౌరవంగా మాట్లాడాలని ఆయన సూచించారు" అని బీఆర్ఎస్ నేతలు అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన





సమయంలోనూ చింత ప్రభాకర్ ప్రజలకు దూరంగా ఉండలేదని, కలెక్టరేట్ ఎదుట క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకుని ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. "మీ నాయకుడు ఐబీని గాంధీభవన్‌గా మార్చుకున్నారు. అభివృద్ధిపై మాట్లాడండి.. మేము కూడా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. అలాగే సంగారెడ్డికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ నేతలు వాస్తవాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఐఐటీ హైదరాబాద్‌ను జగ్గారెడ్డి తీసుకొచ్చారని చెబుతున్నప్పుడు, దానికి 'ఐఐటీ సంగారెడ్డి' అనే పేరు ఎందుకు పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయంలో కూడా గతంలో హామీలు ఇచ్చి, ప్రభుత్వాలు మారినా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. "మా నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టండి. మీ గత చరిత్ర, మీ పాలనపై కూడా మా దగ్గర పూర్తి సమాచారం ఉంది. అవసరమైతే ఆధారాలతో మాట్లాడతాం. విమర్శలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి" అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎవరు ఏ సమయంలో ఏ విధంగా మాట్లాడారో ప్రజలకు తెలుసని, ముందుగా 'జై తెలంగాణ' నినాదం విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. చివరగా, "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులు, ప్రజలతో ఉన్న అనుబంధమే శాశ్వతం. వ్యక్తిగత విమర్శలు కాకుండా అభివృద్ధిపై చర్చకు రండి.. సంగారెడ్డి అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు మేము సిద్ధం" అని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఎస్కే రషీద్, అక్బర్ హుస్సేన్, కసిని శ్రీకాంత్ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, లతీఫ్, జాఫర్, అజ్జు, మజీద్, విష్ణు, నజీం, ఖలీమ్ పటేల్, సమద్, ఖమీల్, కుద్దుష్, వహాబ్, వాజిద్, చింటూ, శ్రవణ్ రెడ్డి , అఖిల్, తదితరులు ఉన్నారు

# పి ఆర్ సి వెంటనే ప్రకటించి అమలు చేయాలి అని నల్ల బ్యాడ్జీలతో టీచర్ల నిరసన

**ప్రజావాణి ఆగస్టు 12** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన టీచర్లు మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కమలాపూర్ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి చెల్లించాలి అని నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఆంజనేయులు మల్లిక్ సువర్ణ ముత్యాల రఘుపతి లక్ష్మయ్య రమేష్ రాజు భాస్కర్ పలువురు టీచర్లు హాజరు అయ్యారు



# ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 12 (మన ప్రజావాణి):-** ఈరోజు భూపాలపల్లి జిల్లాలో ముదిరాజ్ బీసీ వర్గాల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. ఎర్ర సత్యం ముదిరాజ్ బీసీ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు, పోరాటాలు బీసీ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎర్ర సత్యం ముదిరాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ ప్రజలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు, న్యాయమైన వాటా సాధించుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎర్ర సత్యం ముదిరాజ్ చూపిన పోరాట స్ఫూర్తితో బీసీ ప్రజలను ఏకం చేసి, వారి హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని రవి పటేల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, నాయకులు, ముదిరాజ్ నాయకులు పాల్గొని ఎర్ర సత్యం ముదిరాజ్‌కు ఘన నివాళులు అర్పించారు.

# రైతులకు ఉచిత వైద్య సేవలు...!

- ప్యాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి.
- మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



**//వేములవాడ// ఆగస్టు - 12 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రైతుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందించారు. రైతులకు ఉచితంగా వైద్య సేవలు అందించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని, సిబ్బందిని కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అభినందించారు. రైతుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ రైతుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్,ఉపాధ్యక్షుడు కాంతారావు ,డైరక్టర్ లు దొంతగొని రాజయ్య,అమృత,మాజీ డైరక్టర్ గుడిసె సదానందం మరియు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మంథని మున్సిపాలిటీ పరిధిలో చేయూత పించన్లకు దరఖాస్తుల స్వీకరణ

- ఆగస్టు 30లోపు దరఖాస్తు చేసుకోవాలి
- మున్సిపల్ చైర్మన్- కమిషనర్




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 12, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు,గీత కార్మికులు,చేనేత కార్మికులు,ఫైలేరియా, డయాలసిస్ బాధితుల నుంచి చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. చేయూత పింఛన్ పొందేందుకు అర్హత ఉన్న వారు 2026 ఆగస్టు 30లోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్. మనోహర్ కోరారు. దరఖాస్తుదారులు అవసరమైన ధ్రువపత్రాలతో మంథని మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు చేయూత పింఛన్ పొందని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# తంగళ్లపల్లిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 12** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులతో నిర్వహించిన ఈ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను చాటుతూ ర్యాలీ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు, చింతల్తాన సర్పంచ్ గుర్రం అనసూర్య, ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, బోల్గాం భాస్కర్, గుర్రం మహేందర్, సురుకోండి తిరుపతిరెడ్డి, కర్రొల్ల బాలకిషన్, బొజ్జ తిరుపతి, బొజ్జ అజయ్, రెడ్డిమల్ల శ్యాంప్రసాద్, జలపతి కృష్ణ, చిట్టినేని రాజేశ్వర్ రావు, పిట్టల దేవరాజు, బోల్గాం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ లైన్లు దెబ్బతిన్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూనికేషన్స్, కామర్స్ శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వినతిపత్రం సమర్పించారు. దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలు ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల వ్యవస్థ కూడా దెబ్బతిన్నందున ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త బీటీ రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న సీసీ రోడ్ల పునర్నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ లైన్ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ప్రజల సౌకర్యం, సురక్షిత రాకపోకలు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల పరిష్కారం కోసం ఈ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల నీటి నిల్వలపై సమగ్ర నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 12 (వన ప్రజావాణి)** బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, మిషన్ భగీరథ వ్యవసాయ శాఖలతో నీటి లభ్యత, పంటల సాగుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో నీటి నిల్వలు, మంచినీటికి నీటి నిల్వలు, ఆయకట్టు పరిధిలోని సాగునీటి అవసరాలపై సమగ్ర నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల వారీగా ప్రస్తుత నీటి నిల్వలు, ఇన్ఫ్లో, అవుట్ఫ్లో, ఆయకట్టు పరిధి, రైతుల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించి, నీటి లభ్యత, భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు సాగునీటి వినియోగంపై తగిన మార్గదర్శకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ, ఉద్యాన వన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం -- ప్రగాఢ సానుభూతి

- **మిర్యాలగూడ నందిపాడు గ్రామంలో తుడి అశోక్ రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన**
- **ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 12**మిర్యాలగూడ నందిపాడు గ్రామంలో తుడి అశోక్ రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆపదలో ఉన్ననిరుపేద కుటుంబానికి అండగా రూ.5,000 ఆర్థిక సహాయం

- **కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్**




**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనిఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ జమ్మికుంట 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీర్ల అనిత రాణి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె అంతిమయాత్రలో కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ పాల్గొన్నారు.హౌసింగ్ బోర్డు కాలనీలో సుమారు 30 సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్న సీర్ల అనిత రాణి ప్రైవేట్ నర్సుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆమె మృతి చెందారునిరుపేద కుటుంబానికి చెందిన అనిత రాణి అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఆమె కుమారులు గోపి సాయిలకు దహన సంస్కారాల ఖర్చుల కోసం కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తన వంతు సహాయం అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న కౌన్సిలర్ సేవలను 6వ వార్డు ప్రజలు అభినందించారు ప్రతిరోజూ ఉదయం వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలు క్షేమ సమాచారాన్ని తెలుసుకుంటూ అవసరమైన వారికి అండగా నిలుస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో మూడు జిల్లాలకు అవకాశాలు కల్పించాలి

- **మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి**




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 12 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్లో మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి--భువనగిరి, హైదరాబాద్ జిల్లాలకు ఖాళీలు ప్రకటించకపోవడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు గత నెల 29 న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర పోలీస్ శాఖలో 7,112 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసినప్పటికీ, మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి--భువనగిరి, హైదరాబాద్ జిల్లాలకు ఖాళీలు ప్రకటించలేదని ఎమ్మెల్యే తెలిపారు.ఈ మూడు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఉన్నారని, పోలీస్ ఉద్యోగాల కోసం వారు గత కొంతకాలంగా సన్నద్ధమవుతూ ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ నియామక ప్రక్రియలో ఆయా జిల్లాలను మినహాయించడం వల్ల స్థానిక యువతకు సమాన అవకాశాలు దక్కకుండా పోతాయని, వారిలో తీవ్ర నిరాశ నెలకొనే అవకాశం ఉందని తెలిపారు.కనుక మంత్రి శ్రీధర్ బాబు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మేడ్చల్--మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ జిల్లాలకు ప్రస్తుత పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఖాళీలను చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. లేదా ఈ మూడు జిల్లాలకు ప్రత్యేకంగా త్వరితగతిన మరో నోటిఫికేషన్ విడుదల చేసి, ఆయా జిల్లాల నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు మహేష్ గౌడ్, జెట్ట కిషోర్ , ధర్మారెడ్డి శ్రవణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ప్రచార పాదయాత్ర ప్రజా చైతన్య ర్యాలీ

- **దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్న మోడీ సర్కార్**
- **అయోధ్య రామమందిరంలో పడ్డ దొంగలెవరో బహిర్గతం చేయాలి**
- **విద్యార్థులు రోడ్లెక్కారు కమ్యూనిస్టులు వీధిలోకి వచ్చారు ప్రజల కార్మికుల కష్టాన్ని అదానీ అంబానీలకు దోచిపెడుతున్న బీజేపీ పాలనలో మార్పు కోసం ఉద్యమిస్తాం**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు**




**జమ్మికుంట ఆగస్టు 12 (ప్రజావాణి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడానికి ఈ నెల 6 నుండి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు ప్రజా చైతన్య యాత్రను ప్రచార జాతాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని నేపథ్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాత ఏడవ రోజున బుధవారం జమ్మికుంట పట్టణంకు చేరుతుందని జమ్మికుంటలో ప్రచార ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం చౌరస్తా వద్ద సభ నిర్వహించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారుఈ ప్రచార జాత కార్యక్రమానికి సిపిఐరాష్ట్రకార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు వచ్చారుఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూదేశాన్ని భ్రష్టు పట్టించిన బీజేపీ పాలన నుండి ప్రజలు బద్లావ్ మార్పు కోరుకుంటున్నారనీ
దేశ పరిపాలన కు నాయకత్వం వహిస్తున్న మోడీ నుండి మార్పు కోరుకోవాలనీ.అధికారం శాశ్వతమని,మమ్మల్ని ఎవ్వరూ కదిలించలేరని కళలు కంటున్నారని కళ కలగానే మిగిలిపోక తప్పదని హెచ్చరించారుఈ మధ్యకాలంలో నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనలు చిన్న చూపుచూసాడనీ ఆ ఉద్యమం భారత దేశ వ్యాప్తంగా తీవ్రరూపం దాల్చుతుందనే సమాచారంతో చిన్న చూపు చూసిన మోడీ ఆ చిన్న పిల్లల వద్దకు పెద్ద తలకాయ తలవంచక తప్పలేదనీ దాని ఫలితంగా విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయించాడనీ,తీరా ఇప్పుడు విద్యార్థులను క్షమించానని అంటుంటే సిగ్గేస్తుందని,ప్రధానినే విద్యార్థులు క్షమించారని అన్నారురాష్ట్రాలకు హక్కులు లేకుండా కేంద్రం తీసుకొని నీట్ ను కండక్ట్ చేస్తేవిద్యార్థులు కష్టపడి కోచింగ్ లు తీసుకొని చదివితే దాదాపుగా 20 సార్లు నీట్ పేపర్ లీకేజీ అవుతదా? విద్యార్థుల మేధస్సును దొంగిలిస్తారా ఇదేనా బీజేపీపాలనఅనిఅన్నారుమోడీ,అమీషా ఇద్దరు కలిసి దేశంలో మతోన్మాదంసృష్టిస్తూ,కులం,మతం పేరుతో హిందుత్వాన్ని ముందుపెట్టి జై శ్రీరామ్ అంటూ దేశ ప్రజల భవిష్యత్ ను నాశనం చేస్తున్నారని,గోద్రా లాంటి సంఘటనలు వరుసగా చూసుకుంటే దేశంలో గుండాయిజం,రౌడీయిజం చేస్తున్న నాయకుడు మోడీ,ఉపనాయకుడు అమిత్ షా అని అన్నారురాముని పేరు చెప్పి,హిందూమతం ఉన్నంత కాలం మమ్మల్ని ఎవ్వరూ ఏం చేయలేరని విర్రవీగుతున్న వారికి జై శ్రీరామ్ అంటూ చెప్పి పబ్బం గడుపుకుంటున్న వీరికి
చివరకు ఆ శ్రీరాముడే వీరిని మార్చే పరిస్థితి ఏర్పడిందని ప్రజల విరాళాలతో అయోధ్యలో రామమందిరం నిర్మిస్తే అందులో 70 సార్లు దొంగలు పడ్డారని వారిని బయటకు ఎందుకు తీయడం లేదంటే అందులో బీజేపీ నాయకులు ఉన్నారు కాబట్టి తీయడం లేదనీ,దొంగతనం చేసింది బీజేపీ నాయకులు కాదని చెప్పే దమ్ము ఈ నరేంద్ర మోడీ కి ఉందా అని ప్రశ్నించారుకార్మికుల శ్రమను దోచుకుంటూ చాలీ చాలని వేతనాలు ఇస్తూ వారిని అర్ధ బానిసలుగామారుస్తున్నారని,వారి శ్రమతో సంపాదిస్తే అదానీ,అంబానీ లు లాభాలు కూడగట్టుకుంటున్నారని,దేశంలోని ఆస్తిలో,సంపదలో ఎన్నడూ లేని విధంగా వ్యత్యాసం కనబడుతుందని,ప్రజల సొమ్మును,రైతుల కష్టాన్ని దోచుకునే దొంగలు అదానీ,అంబనీలైతే వారికి నాయకుడెవరంటే నరేంద్ర మోడీ అని చెప్పకతప్పదన్నారురైతుల పంటలకు మద్దతు ధర ఇచ్చే అధికారం రాష్ట్రాలకు లేదని,కార్మిక చట్టాలను మార్చే అధికారం లేదని,పని గంటలు ఉండేవి వాటిని కూడా మార్చడానికి కేంద్రం తీసుకుందని ఇలా అన్ని రంగాల వారి హక్కులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకొని ఆటలాడుతుందని అందుకే బీజేపీ పాలనను ప్రభుత్వాన్ని మార్చాలని సిపిఐ దేశ వ్యాప్తంగా పిలుపునిచ్చిందని అన్నారు. సిపిఐ పిలుపునిస్తే మార్పు జరుగుతుందా అని కొందరంటారు అవును పిలిపించెడిమేమే, మార్పు కు శ్రీకారం చుట్టేదిమేమే,ఎర్రజెండా చూపెట్టే మార్గంలో దేశం నడవాల్సిందేనని,కాళోజీ చెప్పినట్టు ఒక్క సిరా చుక్క లక్ష మెదల్లకుమేతఅన్నట్టు,కమ్యూనిస్టులు ఇచ్చే నినాదం దేశం మొత్తాన్ని కదిలిస్తుందనికమ్యూనిస్టులు లేకుంటే రక్షణ ఉండదని,పేదవారి కోసంకార్మికుల కోసంపోరాడేదిఎర్రజెండా యేనని అన్నారు100 ఏళ్లుగా నిలబడి పోరాడుతున్నది సిపిఐ పార్టీ అని,కష్టజీవుల చెమటతోరక్తంతో తడిచిన ఈ ఎర్రజెండా మనిషినున్నంత కాలం ఉంటుందని అన్నారు ఎంతో మంది అమరులు ఉన్న ఈ గడ్డ,సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి ముక్దుశీ మొహియుద్దీన్ లాంటి వీరులు ఉన్న ఈ తెలంగాణ త్యాగాలతో పునీతమైందని అన్నారుపార్టీలు మారితే మేముకూడ మంత్రులు కావచ్చు కానీ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ ఈ సమాజంలో దొంగలను తరిమే హీరోలుగా ఉంటామన్నారు ప్రపంచంలో 300 కోట్ల మంది కమ్యూనిస్టు పరిపాలన దేశాల్లో ఉన్నారని ఈ దేశంలో కూడా కొన్ని కోట్ల మంది ఎర్రజెండా కింద కమ్యూనిస్టులు గా ఉన్నారని తెలిపారుఅందుకే దేశంలో మార్పు కావాలంటున్నామనీ నేడు దేశంలో పిల్లలు రోడ్డుమీదుకొచ్చారు మేము వీధుల్లోకి వచ్చామని దేశంలో మార్పు తధ్యమని,కేంద్రం అనుసరిస్తున్న విధానాల మూలంగా బీజేపీ పాలన అంతం కాక తప్పదని సాంబశివ రావు పేర్కొన్నారురాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమేం చెప్పిందో అవన్నీ అమలు చేయాలని,భారతదేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కూటమిలో మేమున్నాం మీరు మంచి చేయాలని కోరుతున్నాం,కేంద్ర వ్యవహరించిన తీరులా కాకుండా మంచి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నిట్లో నీతిగా నిజాయితీగా ఉన్నందుకు కార్మికులకు అన్యాయం చేశారు వారిని సరిదిద్దాలని రైతులకు ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించాలానే ప్రయత్నం చేయాలని,ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రయత్నం చేయాలనీ,రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసింది ఏం చేయాలి ఇంక ఎలా చేయాలనేది ఒక్కసారి రివ్యూ చేసుకోవలని,మిత్ర పక్షం లాంటి కమ్యూనిస్టు పార్టీల సలహాలను తీసుకావాలని మీరు మంచి చేయాలనీ మంచి చేస్తే మీకు సపోర్ట్ చేస్తాం చెడు చేస్తే కచ్చితంగా ప్రశ్నిస్తామని సాంబశివరావుహెచ్చరించార ఎజాతాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,కరీంనగర్, హన్మకొండ జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్,కర్రె భిక్షపతి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామిపొనగంటి కేదారిమండల కార్యదర్శి గజ్జి అయిలయ్య,జాతా కోఆర్డినేటర్లు గూడెం లక్ష్మీ, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,బత్తుల బాబుపిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,బండ రాజిరెడ్డి,పైడిపల్లి రాజు, వీణవంక ఇల్లందకుంట మండల కార్యదర్శులు ఇజ్జగిరి రాంగోపాల్, మాదారపు రత్నాకర్ ధర్మల రామ్మూర్తి,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్,పోలోజు రంజిత్,వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబొజుల సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

- **తొగుట సీఐ షేక్ లతీఫ్.**



**రాయపోల్ ఆగస్టు 12 (ప్రజావాణి)** పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నట్లు తొగుట సీఐ షేక్ లతీఫ్ తెలిపారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణకు అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ అర్హత పరీక్ష గోడపత్రికను రాయపోల్ ఎస్ఐ కె.మానస తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.అఖిల రాజ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.కోచింగ్కు అభ్యర్థుల ఎంపిక కోసం ఆగస్టు 16న ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5 నుంచి ప్రిలిమ్స్ పరీక్ష పూర్తయ్యే వరకు రెసిడెన్షియల్ కోచింగ్ కొనసాగుతుందని వెల్లడించారు.ఎంపిక పరీక్షకు హైదరాబాద్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, సంగారెడ్డి, రామగుండం, బోధన్, మహబూబ్నగర్, నిర్మల్, దుబ్బాక, రామాయంపేట తదితర ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్థిక స్థోమత లేక ప్రైవేట్ కోచింగ్ పొందలేని గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఈ అవకాశం ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్న గ్రామీణ యువత ముందుకు వచ్చి ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, ఆర్గనైజర్ శ్రవణ్ కుమార్, వాలీబాల్ స్వామి, బొల్లం రాజేష్, నర్సింగరావు, మల్లయ్య, శ్రీనివాస్, మోహన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు పెద్దోజు రాధమ్మ రాజారాం 5వ వర్ధంతి సందర్భంగా శివాలయంలో అన్నదానం

- **కుటుంబ సభ్యులు పెద్దోజు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అన్నదానం**
- **జమ్మికుంట బొమ్మల గుడిశివాలయంలో భక్తులకు అన్నదానం**




**జమ్మికుంటఆగస్టు 12 (ప్రజావాణి )**కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు పెద్దోజు రాధమ్మ రాజారాం 5వ వర్ధంతి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ పరిధిలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి కుమారులు పెద్దోజు నారాయణ,లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా పెద్దోజు నారాయణ మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారి స్మృతులను కొనసాగిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేయడం ద్వారా ఆధ్యాత్మిక తృప్తితో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావచ్చని అన్నారుభక్తులకు ఆలయానికి వచ్చే వారికి అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందనిపేర్కొన్నారుఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దోజు రాధమ్మ, సాంబయ్యతో పాటు భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు




**ప్రజావాణి ఆగస్టు 12 హుజురాబాద్ నియోజకవర్గం** కమలాపూర్ మండల్ లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మంత్రి పొంగులేటి వచ్చారు అసెంబ్లీ సమావేశంలోనే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను పంచమని అడిగాను కెసిఆర్ ఒక్కో ఇంటికి 5 లక్షల పైన వెచ్చించారు దాదాపు 20 కోట్ల ఖర్చు చేశారు పొంగులేటి దృష్టికి తెచ్చాను మౌలిక సదుపాయాల కోసం కేసీఆర్ ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు కేటాయించారు మౌలిక సదుపాయాలు పూర్తి కాకముందే పొంగులేటి ఆగ మేఘాల మీద వచ్చారు ఆ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా కనీస సదుపాయాలు ఏర్పాటు కాలేదు ఈ ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి 20 లక్షల రూపాయలు కూడా ఖర్చు చేయలేదు కెసిఆర్ కట్టించిన ఇండ్లను కెసిఆర్ కట్టించారు అంటే మంత్రికి ఎందుకు కోపం వచ్చింది వారం రోజుల్లో లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లలేక పోతే ప్రోసిడింగ్ రద్దు చేస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు 100 4 ఇందిరమ్మ ఇళ్లలోకి లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు లక్ష ఇరవై వేల చివరి ఇన్స్టాల్మెంట్ డబ్బులు ఇంకా ఎందుకు చెల్లించడం లేదు ఒక్కో ఇందిరా మీ ఇంటికి 10 లక్షల వరకు ఖర్చు అవుతుంది ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలు ఏం సరిపోతాయి చాలామంది లబ్ధిదారులు పిటిషన్లు ఇవ్వడానికి వస్తే వాటిని మంత్రి పొంగులేటి ఎందుకు తీసుకోలేదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు అని నేను అడిగితే మంత్రి పొంగిలేటికి ఎందుకు కోపం వచ్చింది హుజురాబాద్ ప్రజలు పక్షాన నాకు మాట్లాడే హక్కు లేదా పొంగులేటి రాజకీయ ప్రసంగం చేస్తూ అబద్ధాలు అడుగుతుంటే నేను వాస్తవాలతో అడ్డుకున్న కెసిఆర్ హయాంలో అప్పులపై చెప్పిన అబద్ధాన్ని మళ్లీ చెప్పారు తెలంగాణ అప్పులపై కేంద్ర పార్లమెంట్లో ఇచ్చిన ప్రసంగాన్ని నేను గుర్తు చేశా పొంగులేటి బెదిరిస్తే బెదరడానికి నేను సిద్ధంగా లేను నిలదీస్తూనే ఉంటా వచ్చే అసెంబ్లీ సమావేశంలో హౌసింగ్ అంశంపై చర్చ పెడితే నేను అన్నిటిపై నిలదీస్తా బాంబులు పేలుతాయని పొంగులేటి ఎప్పుడో చెప్పారు ఏ బాంబులు పేల లేదు పొంగులేటి డబ్బు అహంకారంతో మాట్లాడుతున్నారు పొంగులేటి ఐదుగురికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ పట్టాలిచ్చారు మిగతా వారికి ఎప్పుడు ఇస్తారో చెప్పాలి

## లైన్ క్లియరెన్స్ ఉన్నా విద్యుత్ ప్రసారం.. యముడైన కరెంట్ షాక్!



**చెన్నారావుపేట ఆగస్టు 12 ప్రజావాణి** విద్యుత్ శాఖ అధికారుల అలసత్వమో, ప్రమాదవశాత్తు జరిగిన సాంకేతిక లోపమో తెలియదు కానీ.. విధి నిర్వహణలో ఉన్న ఒక కాంట్రాక్టు కార్మికుడి ప్రాణాలను కరెంట్ షాక్ బలిగొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ శివ విద్యుత్ శాఖలో అన్మాండ్ కాంట్రాక్టు ఉద్యోగిగా పాపయ్యపేట సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం పాపయ్యపేట గ్రామంలో విద్యుత్ తీగల మరమ్మత్తులు చేస్తుండగా, ఊహించని విధంగా ఒక్కసారిగా కరెంట్ సరఫరా కావడంతో శివ తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు.?స్థానికులు వెంటనే స్పందించి నర్సంపేట జిల్లా ఆసుపత్రికి తరలించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చేతికందే వయస్సులో ఉన్న యజమాని దూరమవ్వడంతో ఆ కుటుంబం దిక్కులేనిదై కన్నీరుమున్నీరవుతోంది. ఈ ఘోర ప్రమాదంపై స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతుండగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పంట పొలాలపై అవగాహనకు విద్యార్థుల క్షేత్ర పర్యటన





**ప్రజావాణి ఆగస్టు 12** శాయంపేట మండలం అప్పయ్య పల్లి గ్రామంలో హన్మకొండకు చెందిన వివేకానంద స్కూల్ క్షేత్ర పర్యటన నిర్వహించారు విద్యార్థులతో వరి సాగు విధానం ఈ సందర్భంగా ఒక్కరోజు విద్యార్థులు రైతులుగా మారి వరి నాట్లు వేశారు వ్యవసాయ ప్రాధాన్యత వారి మరియు బియ్యం వివరాలను వివరించారు ఈ సందర్భంగా సర్పంచి రావూరి సుప్రియ రైతులు సంజీవరావు ఐలయ్య మల్లయ్య విద్యార్థులతో మాట్లాడారు

## దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా



**కాప్రా : ఆగస్టు 12 (ప్రజావాణి ప్రతినిధి):** ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు పిలుపు మేరకు వంపుగూడ నివాసి, బీజేపీ నాయకుడు నిశాంత్ వంపుగూడలోని తన ఇంటిపై హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి జాతీయ జెండాను ప్రదర్శించారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని నిశాంత్ పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు



**జమ్మికుంట ఆగష్టు 12 (ప్రజావాణి):** జమ్మికుంట స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం దూరవిద్యలో మొదటి సంవత్సరం బిఏ బీకాం బీఎస్సీ కోర్సులు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందని జమ్మికుంట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చని సెప్టెంబర్ 9 వరకు అవకాశం ఉందని అన్నారుఅదేవిధంగా ద్వితీయ సంవత్సరంతృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజ్ ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 73829 29775 సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారుద

## వేములపల్లి మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి

- బీఎస్పీ మిర్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల దినేష్



**ప్రజావాణి వేములపల్లి ఆగస్టు 12:** వేములపల్లి మండల కేంద్రం అద్దంకి నార్కెట్పల్లి జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ నిర్మించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ రమణారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్పల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం లేదా సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రహదారి దాటే సమయంలో పాఠశాల విద్యార్థులు వృద్ధులు మరియు స్థానికులు ప్రాణాల మీదకు తెచ్చుకొని రోడ్డు దాటవలసి వస్తుంది సర్వీస్ రోడ్డు ఫ్లై ఓవర్ లేకపోవడం వలన ఇటీవల కాలంలో తరచుగా ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు మరికొందరు తీవ్రంగా గాయపడుతున్నారు గ్రామ ప్రజలందరికీ భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్వీస్ రోడ్డు ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని ఆర్డిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎం సి పి ఐ రాష్ట్ర నాయకులు వాస్కుల మట్టయ్య , బి ఎస్ పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల దినేష్ , బీఎస్పీనల్గొండ జిల్లా ఈసీ నెంబర్ గాలిబ్, ఎంఐఎంఐపార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి ఫారుక్, సిపిఐ నాయకులు పోతుగంటి కాశి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగాబి కలిసిన బూర్గంపాడు సీహెచ్‌సీ సూపరింటెండెంట్, డి. ప్రసాద్



**బూర్గంపాడు (ప్రజావాణి )న్యూస్ ఆగస్టు 12.** బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి. ప్రసాద్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును గారిని మణుగూరు లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డి. ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, బూర్గంపాడు సీహెచ్‌సీకి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.

## మత దురహంకారం, కుల వివక్షత లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యం

- ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించాలి.. నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకురావాలి
- ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా కో ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ

**ప్రజావాణి ఆగస్టు 12** దామెర, ఆగస్టు 12: మత దురహంకారం, కుల వివక్షత, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని ఆ సంస్థ హనుమకొండ జిల్లా సహ ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్యమ శ్రేణులు కృషి చేయాలన్నారు. దామెర మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, అనుబంధ విభాగాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి అరెపల్లి పవన్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తడుగుల విజయ్ మాదిగ హాజరై మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు మాదిగలు, పేద వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. దేశంలో కొనసాగుతున్న కుల



వ్యవస్థ కారణంగా అణగారిన వర్గాలు వివక్షకు గురై ఆర్థికంగా వెనుకబడ్డాయని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ చైతన్యాన్ని కోల్పోకుండా గ్రామస్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్మించాలని సూచించారు.

గ్రామస్థాయి నుంచి కమిటీల పునర్నిర్మాణం

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్‌తో పాటు అనుబంధ విభాగాల కమిటీలు రద్దయిన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను పునర్నిర్మించాలని విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. మండల, జిల్లా స్థాయిల్లోనూ కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. విద్యార్థులు, యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చి క్షేత్రస్థాయిలో పనిచేసే శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దేందుకు శ్రేణులు కృషి చేయాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని అన్నారు. మహనీయుల ఆశయాల సాధన, పీడిత వర్గాల విముక్తి కోసం గ్రామాలకు తరలివెళ్లి ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. సమీకరణకు ఆధ్వర్యం: దామెర మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు, సహ ఇన్‌చార్జి గోవింద రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశ సమీకరణ జరిగింది. పాల్గొన్నవారు: దామెర మండల ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి గజ్జి ప్రదీప్ మాదిగ, సీనియర్ నాయకులు పుట్ట బిక్షపతి మాదిగ, దామెర రమేష్ మాదిగ, సుక్క మహేందర్ మాదిగ, దామెర గ్రామ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల శ్రీను మాదిగ, లాదెళ్ల గ్రామ అధ్యక్షుడు సంఘాల భరత్ మాదిగ, ముస్త్యాలపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి చిలువేరి శంకర్ మాదిగ, ఆకునూరి శరత్ మాదిగ, ఎల్. రవి మాదిగ, ఆకునూరి రాజు మాదిగ, చిలుముల చందు మాదిగ, దామెర తరుణ్ మాదిగ, నాగెల్లి బాబు మాదిగ, నక్క సుమన్ మాదిగ, దామెర బాబు మాదిగ, దామెర రతన్ మాదిగ, మామిడి వేణు మాదిగ తదితర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యూనియన్ నాయకుల ఆరోపణలు అవాస్తవం

- సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్

**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 12** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నుండి కాంట్రాక్టర్లు అక్రమంగా 500 రూపాయలు వసూలు చేస్తున్నారని యూనియన్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు స్పష్టం చేశారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 12, 2026న కోల్ ఇండియా, సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు నిర్వహించిన సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనడం వలన కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించడం జరిగిందని, ఆరు నెలలు గడిచిన యూనియన్ నాయకులు యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి నో వర్క్ నో పే ఉత్తర్వులు జారీ చేయించలేకపోయారని, దాంతో ఒక్కొక్క కాంట్రాక్టర్కు సుమారు 16 వేల రూపాయల వరకు పెనాల్టీ విధించడం జరిగిందని వివరించారు. సమ్మె





సమయంలోనే ఆయా యూనియన్ ప్రతినిధులకు, కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధించడం జరుగుతుందని, సమ్మెకు దూరంగా ఉండాలని కోరినప్పటికీ, వారు ఒప్పుకోక సమ్మెలో పాల్గొంటే కార్మికుల వేతనాలు పెరుగుతాయనే ఆశతో సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. ఒకవేళ గతంలో మాదిరిగా నో వర్క్ నో పే ఉత్తర్వులు జారీ చేయించలేకపోతే కార్మికుల వద్ద నుండి పెనాల్టీ డబ్బులు రికవరీ చేస్తామని కాంట్రాక్ట్ కార్మికులకు, యూనియన్ ప్రతినిధులకు స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఆరు నెలలు గడిచిన నో వర్క్ నే పే ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో కార్మికుల వద్ద నుండి పెనాల్టీ డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. యూనియన్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే సింగరేణి యాజమాన్యాన్ని సంప్రదించి, నో వర్క్ నోపే ఉత్తర్వులు జారీ చేయించాలని డిమాండ్ చేశారు. తాము సింగరేణి కార్మికుల పొట్ట కొట్టడం లేదని, ఒక్కో కార్మికునికి పెనాల్టీ డబ్బులు 500 రూపాయల వరకే రికవరీ అవుతున్నాయని, కాంట్రాక్టర్లకు సుమారు 16 వేల రూపాయల వరకు రికవరీ అయ్యాయని తెలిపారు. ఇప్పుడైనా నో వర్క్ నో పే ఉత్తర్వులు జారీ చేయించాలని, అప్పుడు తాము కార్మికుల వద్ద నుండి ఎలాంటి రికవరీ చేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి కథనానికి స్పందన.. విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ

- నడికూడ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు దుస్తుల అందజేత

**ప్రజావాణి ఆగస్టు 12 నడి కూడా :** నడికూడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్‌లు అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతంలో ప్రజావాణి దినపత్రిక వెలుగులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ కథనంపై అధికారులు వెంటనే స్పందించారు. విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టి నడికూడ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్‌లను అందజేశారు. గతంలో పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రజావాణి తన కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు యూనిఫామ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను కథనంలో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో



ప్రజావాణి

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

### కొత్త దుస్తులు లేవు.. స్వాతంత్ర్య దినోత్సవానికి విద్యార్థుల నిరీక్షణ!

సంబంధిత అధికారులు స్పందించి యూనిఫామ్‌ల పంపిణీకి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం నడికూడ మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా యూనిఫామ్‌లు చేరాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారమైందని పలువురు అభినందిస్తున్నారు. విద్యార్థుల సమస్యపై స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న అధికారులకు, సమస్యను ప్రజల ముందుకు తీసుకువచ్చిన ప్రజావాణి పత్రికకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్నో ఏండ్లుగా కబ్జాలకు గురవుతున్న 11 ఎకరాల సర్కార్ తోట భూమి

- నేడు ప్రభుత్వ కార్యాలయాల స్వంత భవనాలకు పురుద్ధరణ

**రాయపోల్ ఆగస్టు 12 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోనిప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా, వాటికి సర్వే నిర్వహించి హద్దులు పెట్టీ, చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసిల్దార్ లను ఆదేశించారు. బుదవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని 265 సర్వే నెంబర్ లో గల 6 ఎకరాలు, రాయపోల్ మండల కేంద్రంలోని 729 సర్వే నంబర్ లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాల రికార్డు లను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఆ ప్రాంతంలో ప్రభుత్వం స్థలం ఎంత, ఎంత ఆక్రమణకు గురైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా



సర్వే నిర్వహించి హద్దులు పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని తహసీల్దారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం గురి కాకుండా, అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఏ పథకం ప్రవేశపెట్టిన అలాగే మండలంలో తహసిల్దార్, పోలీస్, ఇతరత్ర భవన నిర్మాణాలకు ఈ సర్వే నంబర్ లలో అనువైన స్థలాలను ఎంపిక చేసి త్వరలో నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణ మోహన్, సర్వే, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలోని 10 సీసీ కెమెరాలు

- తొగుట సీఐ షేక్ లతీఫ్.
- ఎస్సై మానస.
- గ్రామ సర్పంచి మాసంపల్లి రాజు

**రాయపోల్ ఆగస్టు 12 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో నీ సీసీ కెమెరాలు గ్రామ భద్రతకు మూడో కన్ను ,నేరాల నియంత్రణ సులభతరం, దర్యాప్తులో కీలక పాత్ర పోషిస్తాయని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో రాయపోల్ ఎస్ఐ కె.మానస తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం అయిదవ దశలో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలో 10 సీసీ కెమెరాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమల్ ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు గ్రామ భద్రతకు మూడో కన్నులాంటివని అన్నారు. గ్రామంలోకి వచ్చే, వెళ్లే వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. దొంగతనాలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి ధ్వంసం, ఇతర అనుమానాస్పద సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు సీసీ ఫుటేజ్ ద్వారా వాస్తవాలను త్వరగా గుర్తించవచ్చున్నారు.నేరం జరిగిన తర్వాత నిందితులను గుర్తించడం, వారి కదలికలను తెలుసుకోవడం, దర్యాప్తును వేగవంతం చేయడం వంటి అంశాల్లో సీసీ కెమెరాలు కీలక



ఆధారాలుగా నిలుస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయం నెలకొని, నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో సీసీ కెమెరాలు అత్యంత ఉపయోగకరమైన సాధనమని పేర్కొన్నారు.ప్రతి గ్రామం, కాలనీ, ప్రధాన కూడళ్లు, దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే భద్రత మరింత పటిష్టమవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు భద్రత కూడా సమానంగా ముఖ్యమని, ప్రజల సహకారంతో సురక్షిత గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్





హనుమంతు రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యకు సత్వరమే పరిష్కార మార్గం

- పాత ఇనుప విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాలు



**బూర్గంపాడు,( ప్రజావాణి) న్యూస్ ఆగస్టు 12:** బూర్గంపాడు మండల కేంద్రంలో ఏళ్లుగా ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న పాత ఇనుప విద్యుత్ స్తంభాల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తుప్పుపట్టి ఎప్పుడు కూలుతాయోనన్న భయంతో ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఉపసర్పంచ్ గుండె వెంకన్న విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విద్యుత్ అధికారులు సమస్యను పరిశీలించి, ఏఈ వెంకటేశ్వరరావు చొరవతో తక్షణమే స్తంభాల మార్పిడి పనులు చేపట్టారు. ఎల్ఎం ( లైన్మ్యాన్ )టోటమల సురేష్ ఆధ్వర్యంలో స్తంభాల మార్పిడి పనులు పూర్తి చేశారు.కొత్త సిమెంట్ స్తంభాల ఏర్పాటుతో విద్యుత్ వైర్లు తెగిపడటం, విద్యుత్ ప్రమాదాలు సంభవించే ముప్పు గణనీయంగా తగ్గుతుందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యను అధికారులు సత్వరమే పరిష్కరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఏళ్లుగా పరిష్కారం కాని ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఉపసర్పంచ్ గుండె వెంకన్నకు, సమస్యపై స్పందించి స్తంభాల మార్పిడి చేపట్టిన విద్యుత్ అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మోతె మండల కేంద్రంలో వ్యవసాయ భూమిలో అనుమానస్పద స్థితిలో భార్యభర్తల మృతదేహాలు లభ్యం.

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.





**మోతే మండలం ఆగష్టు 12,ప్రజావాణి సూర్యాపేట బ్యూరో రిపోర్టర్ :**మోతే మండల కేంద్రము సమీపంలో జాతీయ రహదారి వెంట కాళ్ళు చేతులు కనిపించేలా భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మగ, ఆడ మృతదేహాలను పోలీసులు వెలికి తీశారు. సంఘటనా స్థలాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మృతదేహాలకు సంభందించిన సమాచారాన్ని స్థానిక ప్రజలు సంచారం ఇవ్వగానే డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృషా రెడ్డి, స్థానిక ఎస్ఐ, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతి దేహాలను వెలికితీయడం జరిగినది. మృతులు బీక్యాతండా కు చెందిన బూబా, నాగు గా గుర్తించడం జరిగినది, దీనిపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము, ఎవరైనా కొట్టి చంపి ఇక్కడకు తెచ్చి పూడ్చి ఉంటారు అనే కోణంలో విచారణ చేస్తున్నాం, సంఘటనకు పల్పడ్డవారిని పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని వెల్లడించారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు

- యాప్ తో తప్పని తిప్పలు, ముప్పు తిప్పలు పడుతున్న రైతులు

**కొల్చారం, ఆగస్టు 12 ప్రజావాణి** యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులకు అద్దం పట్టే ఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బుధవారం చోటుచేసుకుంది.యూరియా సంచి కోసం వచ్చిన ఓ రైతు.. అక్కడి సిబ్బంది కాళ్లు మొక్కుతూ "అయ్యా.. నాకు అన్నం పెట్టమని అడగడం లేదు.. నీ కాళ్లు మొక్కుతా.. నాకు ఒక్క యూరియా సంచి ఇవ్వండి" అంటూ వేడుకున్న ఘటన అక్కడున్న రైతుల హృదయాలను కలచివేసింది. మరోవైపు చిట్కుల గ్రామానికి చెందిన బోయిని రాములు అనే రైతు యూరియా కోసం సహకార సంఘానికి వచ్చి తన వద్ద స్మార్ట్‌ఫోన్ లేదని, ఫోన్‌లో యూరియా బుక్ చేసుకోవడం కూడా



తెలియదని ఆవేదన వ్యక్తం చేశాడు. "సార్.. నా దగ్గర చిన్న ఫోన్ మాత్రమే ఉంది. నేను యూరియా ఎలా బుక్ చేసుకోవాలి? ఎవరైనా నాకు సహాయం చేయండి" అంటూ కన్నీటి పర్యంతమయ్యాడు.తనకు ఇద్దరు కూతుళ్ల మాత్రమే ఉన్నారని, తనకు ఎవరూ తోడుగా లేరని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సాంకేతిక పరిజ్ఞానం లేని, స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేని రైతులు యూరియా బుకింగ్ విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని యూరియా బుకింగ్ కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు. స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని రైతులకు అధికారులు, సిబ్బంది సహకరించి యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి పరిస్థితులు మరోసారి తలెత్తకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివిధ గ్రామాల రైతులు కోరారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం





**బాలసముద్రం, హనుమకొండ, ఆగస్టు 12:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్ఎంహెచ్ హాస్టల్స్, కళాశాల విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం బాలసముద్రంలోని ఎస్ఎంహెచ్ గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయికుమార్, రాహుల్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 12**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి మిరియాల శిరీషాదేవి గారు ఎటపాక, కూనవరం మండలాల్లోని పార్టీ నాయకులను, కార్యకర్తలను పరామర్శించారు.భద్రాచలంలోని జీవన్ హాస్పిటల్‌లో కూనవరం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ గారి కుమారుడు లవ ఋషీకేశ్, మేఘన దంపతులకు కుమారుడు జన్మించిన సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి గారు ఆసుపత్రికి వెళ్లి తల్లీబిడ్డలను పరామర్శించి, శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారికి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.అనంతరం మిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎటపాక మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి మధు గారిని ఎమ్మెల్యే గారు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, సీనియర్ వైద్యులు డాక్టర్ కోటిరెడ్డి గారితో మధు ఆరోగ్య పరిస్థితిపై మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పులయ్య, కూనవరం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎటపాక వైస్



ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పార్టీ నాయకులు విజ్జగిరి రవితేజ,ఉండేటి రమేష్,బాచినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు





# పారిశుద్ధ్యంపై కమిషనర్ ఫోకస్

- చెత్త ట్రాక్టర్లకు జిపిఎస్ తప్పనిసరి

**అనంత పురం బ్యూరో ఆగస్టు 12 మన ప్రజా వాణి** అనంతపురం నగరాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ యం. జశ్వంత రావు ఈరోజు నగరంలోని 2వ రోడ్డు,సుభాష్ రోడ్డు,సంగమేష్ నగర్, మున్నా నగర్, బోయ వీధి, సున్నపు వీధి, గాంధీ బజార్, రాజమ్మ కాలనీ, భవాని నగర్ వినాయక నగర్ వివిధ ప్రాంతాలలో రోజువారీ పర్యటనలో భాగంగా పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా నగరంలో చెత్త సేకరణ, తరలింపు పనులను నిర్వహిస్తున్న ప్రైవేట్ ట్రాక్టర్ల పనితీరును పరిశీలించిన కమిషనర్, పారదర్శకత జవాబుదారీతనం కోసం నగరంలోని అన్ని ప్రైవేట్ చెత్త ట్రాక్టర్లకు 24 గంటల్లోపు 100% జి పి ఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా పరికరాలు అమర్చాలి. దీనిద్వారా ప్రతి ట్రాక్టర్ రూట్, సమయం, డంపింగ్ యార్డ్‌కు చేరిన వివరాలను కంట్రోల్ రూమ్ నుండి ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరుగుతుంది. చెత్త సేకరణ వేగవంతం చేయడానికి ప్రతి ట్రాక్టర్‌కు తప్పనిసరిగా ఇద్దరు లోడర్లుఉండాలి. లోడర్లు లేని ట్రాక్టర్లను వెంటనే నిలిపివేయాలనీ అధికారులకు ఆదేశించారు..రోజువారీ చెత్త సేకరణ టన్నుల లెక్కలు, వార్డుల వారీగా కవరేజీని జిపిఎస్ డేటా ఆధారంగా రోజూ సమీక్షిస్తారు. నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు . నిబంధనలకు ప్రకారం రేపు 13-08-2026 ఉదయం నుండి



అమల్లోకి వస్తాయి. నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్ల, ట్రాక్టర్లను వెంటనే ఆపివేయాలని సంబంధించిన కాంట్రాక్టర్లకు కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగాలిపారిశుధ్యం, త్రాగునీరు, వాటర్ సప్లైలి – ఈ మూడు ప్రాథమిక సదుపాయాలు సక్రమంగా ఉంటేనే నగరం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ప్రజల ఆరోగ్యం మా ప్రథమ ప్రాధాన్యత. ఈ లక్ష్య సాధనలో ప్రజలు భాగస్వామ్యం ఎంతో కీలకం. ఇంటి వద్ద నుండే చెత్తను వేరు చేసి ఇవ్వడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ప్రతి ఒక్కరూ సహకరించాలిని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం అక్కడి నుండి గుత్తి రోడ్ కూడలిలో ఉన్న అన్నా



క్యాంటీన్ ను బుధవారం సందర్శించారు.అన్నా క్యాంటీన్ లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను కమిషనర్ తనిఖీ చేశారు. క్యాంటీన్ కు విచ్చేసిన ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఆహార నాణ్యతను, నిర్వాహకుల వ్యవహార శైలిని అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ ప్రాంగణంలో తాగునీటి వసతి, మరుగుదొడ్లు నిర్వహణ తీరును పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరిగా పాటిస్తూ నిర్దేశించిన ప్రమాణాలను క్యాంటీన్ నిర్వాహకులు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్ శానిటేషన్ సెక్రటరీ మేస్త్ర పాల్గొన్నారు.

# కృష్ణ వ్యాధి పై ప్రజలకు అవగాహన





**అనంత పురం ఆగస్టు 12 మన ప్రజా వాణి** బ్రాహ్మణ పల్లి లెప్రసీ కాలనీ నందు నెలకు ఒక సారి ప్రతి నెల 12 వ తేదీ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం లో భాగంగా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి (లెప్రసీ ,ఎయిడ్స్ టీబీ )ఆదేశాలు మేరకు ఈ రోజు కాలనీ నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ,అలాగే కుష్టు వ్యాధి సోకడం వల్ల కలిగిన అంగవైకల్యం , అల్సర్స్ , కాళ్ళు, చేతులు, పాదాలు యొక్క చర్మం స్పర్శ కోల్పోవడం వల్ల కలిగే అంగవైకల్యం నివారించడం కోసం వారికి అవగాహన కల్పించడం చికిత్స చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ రోజు కాలనీ లో వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం ద్వారా 30 మందికి చికిత్స అందించడం జరిగింది. అలాగే అంగవైకల్యం కు దారి తీసేపరిస్థితులను అంగవైకల్యం కలుగకుండా తీసుకో వలసిన జాగ్రత్తలను వారికి వివరించడం జరిగింది అని వైద్యులు సిబ్బంది తెలిపారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, ఫిజియో థెరపిస్ట్ ఈ .రాముడు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ తిప్పేస్వామి, మరియదాసు, కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,చంద్రకళ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

# కాశీబుగ్గ జెడ్పీ హైస్కూల్ విద్యార్ధులకు అరుదైన గౌరవం..



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మున్సిపాలిటీ పరిధిలో కాశీబుగ్గ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులు అరుదైన గౌరవం దక్కింది.ఎన్ ఎం ఏం ఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) కు కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాశీబుగ్గ నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు , గైడ్ ఉపాధ్యాయులు, కిల్లి వెంకటరావు, లక్ష్మణ రావు, పాపారావు విద్యార్థులను అభినందించారు.

# డాక్టర్ ఎస్ ఆర్ రంగ నాథ్ కి ఘన నివాళి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 12 మన ప్రజా వాణి** జిల్లా గ్రంధాలయ సంస్థ అనంతపురం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి జిల్లా గ్రంధాలయసంస్థ అనంతపురం వారి ఆదేశాలు మేరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు తేదీ: 12.08.2026న నేషనల్ లైబ్రెరియన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమము డిప్యూటీ గ్రంథాలయాధికారి పి. కమ్మన్న ఆధ్వర్యంలో జరిగినది .ఈ కార్యక్రమంలో జాతీయ లైబ్రేరియన్స్ డే సందర్భంగా డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి వారు మాట్లాడుతూ రంగనాథన్ తన వృత్తి జీవితాన్ని గణిత శాస్త్రజ్ఞుడిగా ప్రారంభించాడు .అతను తన సొంత ప్రావిన్స్‌లోని మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి గణితంలో బి ఏ, ఎమ్ ఎ డిగ్రీలను సంపాదించాడు , ఆపై టీచింగ్ లైసెన్స్‌ని సంపాదించాడు. అతని జీవితకాల లక్ష్యం గణితం బోధించడం, అతను వరుసగా మంగళూరు , కోయంబత్తూరు మద్రాసు విశ్వవిద్యాలయాలలో గణిత శాస్త్ర అధ్యాపకులలో సభ్యుడు . గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా, అతను ప్రధానంగా గణిత చరిత్రపై పత్రాలను ప్రచురించాడు. అధ్యాపకునిగా అతని కెరీర్‌లో నత్తిగా మాట్లాడటం వల్ల కొంత ఆటంకం ఏర్పడింది (అతను తన వృత్తి జీవితంలో క్రమంగా అధిగమించాడు). లైబ్రరీ సైన్స్‌కు చేసిన విలువైన సేవలకు గాను 1957లో భారత ప్రభుత్వం డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది. అటువంటి మహనీయుని జయంతి నేడు ఈ గ్రంథాలయంలో మనం నిర్వహించుకొనటం మన అందరి అదృష్టం అటువంటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గ్రంథాలయాధికారి డి. గోవిందు, సీనియర్ అసిస్టెంట్ ఆర్ యస్ రాజు జూనియర్ అసిస్టెంట్ రామాంజినమ్మ రికార్డ్ అసిస్టెంట్ జీవన, శిరీష కుమారి, సరస్వతమ్మ,ఇందిరమ్మ గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం ఎడారీకరణ నివారణకు రూ.150 కోట్ల ప్రత్యేక నిధులు కోరిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

● కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు వినతిపత్రం



**అనంతపురం బ్యూరో ఆగస్టు 12: మన ప్రజా వాణి** రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణను నివారించేందుకు రాబోయే మూడేళ్లలో ఉపాధి హామీ పథకం కింద రూ.150 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో కలిసి బుధవారం ఢిల్లీలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.రాయదుర్గం ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న ఎడారీకరణ పరిస్థితిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మాల్యం నుంచి దర్గా హొన్నూరు వరకు దాదాపు 20 వేల ఎకరాల విస్తీర్ణంలో ఇసుకమేటలు, ఇసుక దిబ్బలు విస్తరించాయని, ఎడారీకరణ కారణంగా రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రికి వివరించారు. దక్షిణ భారతదేశంలోనే ఎడారి ఛాయలు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో రాయదుర్గం ఒకటిగా మారుతోందని తెలిపారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో 2017లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎడారి నివారణకు కొన్ని చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎడారీకరణ విస్తృతి పెరుగుతున్న నేపథ్యంలో మరింత సమగ్రంగా, శాస్త్రీయ పద్ధతుల్లో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.ఇటీవల ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ చేపట్టిన ఎడారి నివారణ చర్యలను అధ్యయనం చేసిందని తెలిపారు. రాయదుర్గం ప్రాంతంలో ఎడారీకరణను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆ బృందం పలు సిఫార్సులు చేసిన విషయాన్ని కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.సాధారణ ఉపాధి హామీ నిధులతో ఇంతటి విస్తృతమైన ఎడారి నివారణ కార్యక్రమాలను చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల రాబోయే మూడేళ్లకు ప్రత్యేకంగా రూ.150 కోట్ల నిధులు కేటాయించాలని ఎంపీ కోరారు. ఈ నిధులు అందుబాటులోకి వస్తే ఇసుకమేటలు, ఇసుక దిబ్బల విస్తరణను నియంత్రించడంతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో ఎడారి నివారణ చర్యలు చేపట్టి రైతులు, ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించవచ్చని వివరించారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తిపై కేంద్ర గ్రామీణ అభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారు. ఎడారి నివారణకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, త్వరలోనే తగిన సమాచారం అందజేస్తామని హామీ ఇచ్చారు.రాయదుర్గం ప్రాంతాన్ని ఎడారీకరణ బారి నుంచి కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. రైతులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించే వరకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలోని నేటి నుంచి శ్రావణమాసోత్సవాలు ప్రారంభం

- ఆగస్టు 13 నుంచి సెప్టెంబరు 12 వరకు శ్రావణమాసోత్సవాలు
- భక్తులకు అసౌకర్యం కలుగకుండా వివిధ ఏర్పాట్లు
- రద్దీరోజులలో ఆర్జిత అభిషేకాల నిలుపుదల
- రద్దీరోజులలో రాత్రివేళలో మాత్రమే పరిమితంగా స్పర్శదర్శనాలు
- మూడుశుక్రవారాలలో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 12 ( ప్రజావాణి )** ఆగష్టు 13 నుంచి సెప్టెంబరు 12 వరకు శ్రావణమాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు.ఈ మాసోత్సవాలలో అధికసంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక మరియు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు శ్రావణంలో ఆలయాన్ని సందర్శిస్తారన్నారు.ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులకు వసతి, మంచినీటిసరఫరా,సౌకర్యవంతమైన దర్శనం,సాధారణ రోజులలో శ్రీస్వామిఅమ్మవార్ల ఆర్జితసేవలు, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగు మొదలైన వాటికి సంబంధించి పలు ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం శ్రావణశనివారాలు,శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమ వారాలు, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో ( మొత్తం 19 రోజులపాటు) గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు, అమ్మవారి కుంకుమార్చనలు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయన్నారు.అదేవిధంగా ఉదయాస్తమానసేవ, ప్రాత:కాల సేవ, ప్రదోషకాలసేవ పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు ఈ రోజులలో రాత్రివేళలో మాత్రమే పరిమితంగా స్వామివారి స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కాగా ఆగష్టు 18, సెప్టెంబరు 1 మరియు సెప్టెంబరు 8వ తేదీలలో ( మంగళవారాలలో) ఉదయం వేళ గర్భాలయ అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయన్నారు.శ్రావణమాసంలోని మిగతా సాధారణ రోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక అభిషేకాలు,కుంకుమార్చనలు యథావిధిగా కొనసాగుతాయన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న విధంగానే ప్రతీరోజు వేకువజామున గం.3.00లకే ఆలయద్వారాలు తెరచి మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత:కాలపూజలు జరిపించబడుతాయన్నారు. ఉభయదేవాలయాలలో గం.4.30 నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయన్నారు. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా గం.4.30లకే భక్తులను దర్శనాలకు అనుమతించడం జరగుతుందన్నారు. సాయంత్రం గం. 4.00ల వరకు ఈ సర్వదర్శనం కొనసాగించబడుతుందున్నారు. తిరిగి సాయంకాలం గం.4.00 నుంచి ఆలయశుద్ధి కార్యక్రమం నిర్వహించి మంగళ వాయిద్యాలు, ప్రదోషకాలపూజలు, సుసాంధ్యం తరువాత గం.5.30ల నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయన్నారు. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా సాయంకాలం గం.5.30ల నుంచే దర్శనాలు కొనసాగుతాయన్నారు.ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఇంకా వారు మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తుల సౌకర్యార్థమై మూడు పర్యాయములు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిపించబడుతాయన్నారు.శ్రావణ రెండవ శుక్రవారం ( 21.08.2026), శ్రావణమూడవ శుక్రవారం ( 28.08.2026) మరియు నాల్గవ శుక్రవారం ( 04.09.2026) సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉచిత వరలక్ష్మీవ్రతంలో ఒక్కొక్క పర్యాయంలో 1500 మందికి అవకాశం కల్పించబడుతుందన్నారు. రెండవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా 1000 మంది శివసేవకులకు అవకాశం కల్పించబడుతుందన్నారు. మూడవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా 750 మంది చెంచు ముత్తైదవలకు, 750 మంది ఇతర ముత్తైదవలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సామూహిక వరలక్ష్మీవ్రతం జరిపించుకునే భక్తులందరికీ ప్రసాదాలతో పాటు చీర మరియు రవిక వస్త్రం, గాజులు, పసుపుకుంకుమలు, కైలాసకంకణాలు, శ్రీశైలప్రభ మాసపత్రిక, వృక్షప్రసాదంగా దేవతా వృక్షం కూడా అందజేయబడుతాయన్నారు. వ్రతకర్తలకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించడంతో పాటు అన్నప్రసాదవితరణ భవనములో భోజన ప్రసాదం కూడా అందజేయబడుతుందన్నారు. వ్రతకర్తలను అలంకార దర్శనమునకు మాత్రమే అనుమతించబడుతుందన్నారుభక్తుల సౌకర్యార్థం క్యూకాంప్లెక్స్‌లోని భక్తులకు నిరంతరం మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేయబడుతాయన్నారు. ఉదయం వేళలో వేడిపాలు కూడా అందజేయబడుతాయన్నారు. భక్తులకు సేవలు అందించేందుకుగాను శ్రావణమాసంలో రద్దీ రోజులందు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయన్నారు. శ్రావణ రద్దీరోజులలో దాదాపుగా కార్యాలయ సిబ్బంది అందరు ప్రత్యేక విధులను నిర్వహిస్తా రన్నారు.భక్తులకు అన్నప్రసాదవితరణ భవనములో ఉదయం గం.10.30ల నుండి అన్నప్రసాదాల వితరణ చేయడం జరుగు తుందన్నారు. అలాగే అన్నప్రసాదవితరణ భవనములో రాత్రి గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడింద న్నారు.ధర్మప్రచారంలో భాగంగా శ్రావణమాసంలో అఖండ శివభజనలను నిర్వహిస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను భక్తులు వినియోగించుకోవాలని దర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి వారు కోరారు.

# అనంతపురంలో ఐ సి ఏ నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన

- నిర్ణీత కాలవ్యవధిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





**అనంతపురం బ్యూరో ఆగస్టు 12 మన ప్రజా వాణి** అనంతపురం నగరంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థకు నూతన భవనాన్ని ఏర్పాటు చేసేందుకు మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్‌టీయూ మెయిన్ రోడ్డులోని సెరికల్చర్ కార్యాలయం సమీపంలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతంలో ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా అధికారులు, ఏపీఐఐసి అధికారులు, ఐసిఏఐ ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ నాగకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, ఏపీఐఐసి డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఐసిఏఐ ప్రతినిధులు తదితరులు స్థలాన్ని సందర్శించి, నూతన భవన నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.అనంతరం ఏపీఐఐసి ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఆధునిక పారిశ్రామిక మౌలిక వసతులతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీఐఐసి అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అనంతపురం నగరంలోని చిన్న పారిశ్రామికవేత్తలకు మెరుగైన పారిశ్రామిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఐ సి ఎ ఐ నూతన భవన నిర్మాణానికి అనువైన స్థల పరిశీలన జరగడం ద్వారా అనంతపురం నగరంలో వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక మరియు వృత్తిపరమైన సేవలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# కూటమి సర్కారు గెలిచి రెండేళ్లు దాటుతున్నా సామాన్య, మధ్య తరగతి ప్రజలను పట్టించుకోవడ లేదు

- పలాస ఉద్దానము లో కూటమి సర్కారు పై ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు
- కూటమి అధికారము లోకి వచ్చి రెండేళ్ల దాటుతున్నా కుటుంబ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు.
- ఆడబిడ్డలకు నెలకు 15 వందలు పథకము ఎప్పుడూ ఇస్తారూ
- వయో వృద్ధులకు ఇస్తామన్న ఫెన్సన్ పథకం
- అమలు జరిగేది ఎప్పుడూ?
- నిరుద్యగులకు ఇ స్తాను భృతి ఎప్పుడూ ఇస్తారు..
- రానున్న స్తానిక ఎన్నికల్లో కూటమి సర్కారు గెలుపు అనుమానమే ?










**పలాస ప్రజావాణి ప్రతినిధి** గతములోని వైఎస్సార్ ప్రభుత్వం పాలన బాగోలేదని కూటమి సర్కారు అధికారము లోకి వస్తే అందరికీ మేలు చేస్తుందని నమ్మి ఓట్లు వేశామని తీరా కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్ల దాటిన ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదనీ ఇక్కడ బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే కూటమి సర్కారు ఇచ్చిన హామీలు లో ఆడబిడ్డలకు నెలకు 15 వందలు పథకము అమలు చేయడమే లేదు అని పలువురు మహిళలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వయో వృద్ధులకు ఇస్తామన్న ఫెన్సన్ కోసము ఎదురు చూస్తున్న బాధితులకు న్యాయము చేయాలని బాదితులు కోరుతున్నారు. అలాగే నిరుద్యగులకు సాయం పథకము అమలు చేయడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లోని ఇళు లేని వారికి ఇళ్లు స్థలాలు ఇచ్చి పేద మధ్యతరగతి ప్రజలు ఇళ్లు కట్టే విధంగా అమలు చేస్తామని ఆయా సచివాలయాల్లో బాదితులు నుంచి వివరాలను తీసుకుని రెండేళ్లు దాటుతున్నా అర్హులుకు ఇళ్ళుఎప్పుడూ ఇస్తారని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.మండలం లో ఇంటింటి తెలుగు దేశము పార్టీ వెనుకడుగు లో ఉంది తెలుగు దేశము లో ఆదేశాలు మేరకు ప్రతి ఇంటికి వెళ్లి రెండేళ్లు లో మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలకు అడగాల్సిన కార్యక్రమాన్ని ఇక్కడ రోడ్డు మీదకి పరిమితం చేశారు. ఇంత కార్యక్రమం జరుగుతుంద ని మీడియా సంస్థల ద్వారా ప్రచారం చేసుకోవడం పార్టీకి నష్టమని సీనియర్ నాయకులు రాబోతున్నారు. రానున్న స్తానిక ఎన్నికల్లో కూటమి సర్కారుకు విజయము సాధించడం ప్రశ్నార్థకంగా మారింది అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.తల పెద్దిది కాలు చేతులూ సన్నగా మారుతున్నా "దేశము"భవిష్యత్ రాజకీయము?పలాస ఉద్దనము కూటమి పాలన వల్ల తల పెద్దిది కాలు చేతులూ సన్నగా మారుతున్నాయి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లో కింది స్థాయి ప్రజలను కలిసి వారి కష్టాలను తెలుసు కావడము లేదని పలువురు పేర్కొంటున్నారు.ఇప్పటి కైన కూటమి సర్కారు కిందికి దిగి ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలు స్పష్టత ఇవ్వాలని ఇక్కడ సీనియర్ దేశం నేతలు తెలిపారు.



# ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా

## నటి సమంత

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలనుకుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.

# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

## జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరపున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్‌ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



# కిమ్స్ ఆసుపత్రిలో ఎన్టీఆర్‌కు విజయవంతంగా సర్జరీ పూర్తి

టాలీవుడ్ అగ్రహీరో జూనియర్ ఎన్టీఆర్‌కు బుధవారం నాడు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగింది. ఆయన భుజానికి వైద్యులు విజయవంతంగా ఆర్థ్రోస్కోపిక్ సర్జరీని నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రస్తుతం ఆయన ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ ద్వారా వెల్లడించాయి. ఇటీవల జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న సమయంలో ఎన్టీఆర్ భుజానికి గాయమైంది. ఆ సమయంలో వైద్యులు ఆయనకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అయితే, గాయం నుంచి వేగంగా, పూర్తిగా కోలుకోవాలంటే శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సిఫార్సు చేయడంతో నేడు ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స నుంచి ఎన్టీఆర్ పూర్తిగా కోలుకుని, తిరిగి తన వృత్తిపరమైన పనుల్లో నిమగ్నం కావడానికి సుమారు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నారు.



# 4న వస్తోన్న క్రైమ్ థ్రిల్లర్ మీర్జాపూర్ మూవీ




భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. 'సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు? కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువలతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# మరోసారి 'చిరు లీక్స్'...

## తన 158వ సినిమా టైటిల్ చెప్పేసిన మెగాస్టార్!



మెగాస్టార్ చిరంజీవి తన రాబోయే సినిమాకు సంబంధించిన కీలకమైన విషయాన్ని అనుకోకుండా బయటపెట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' సక్సెస్ మీట్‌లో తన 158వ సినిమా టైటిల్‌ను ఆయనే స్వయంగా లీక్ చేశారు. దీంతో చజష్ట్రఱతీబూఘునిం అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో మరోసారి వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. కేఎస్ రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో చిరంజీవి తన 158వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి 'కదిరి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని చిరంజీవి సరదాగా వేదికపై వెల్లడించారు. ఈవెంట్‌లో లీక్‌ల గురించి ప్రస్తావన రాగా, సంగీత దర్శకుడు తమన్ వద్దని వారిస్తున్నా, "టీజర్ మ్యూజిక్ అయ్యిందా? చివర్లో 'కదిరి' అని టైటిల్ పెట్టారా?" అని చిరంజీవి అడగడంతో అసలు విషయం బయటపడింది. అంతేకాదు తన పుట్టినరోజు కానుకగా ఆగస్టు 22న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్లు కూడా ప్రకటించారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి–బాబీ కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి సరసన ప్రియమణి కథానాయికగా నటిస్తుండగా, కన్నడ నటి రచితా రామ్, నివేదా పేతురాజ్, అనశ్వర రాజన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ, లోకేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఇరుముడి ట్రైలర్ రిలీజ్..

మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు.. చివరిగా ఆయన నటించిన మాస్ జాతర, భర్త మహాశయులకు విజ్ఞప్తి ఈ రెండు చిత్రాలు కూడా ఆయనకు పెద్దగా విజయాన్ని అందించలేదు. దీంతో ఆయన ఖాతాలో హిట్ అనివార్యమైంది. ఈ నేపథ్యంలోనే ఎలాగైనా మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్న రవితేజ ఏకంగా జానర్ మార్చి 'ఇరుముడి' అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆగస్టు 21న ఈ సినిమా విడుదల కాబోతోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం అప్పుడే ప్రమోషనల్ కార్యక్రమాలు మొదలుపెట్టింది. పైగా సినిమా నుండి ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాండ్ లభించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. అయ్యప్ప మాలలో ప్రేక్షకులకు ఈసారి మంచి వినోదాన్ని పంచడానికి సిద్ధమైన రవితేజ.. ఈ ట్రైలర్ తో సినిమాపై అంచనాలు పెంచేశారు. తాజాగా విడుదల చేసిన ట్రైలర్లో భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ మేళవింపుగా దీనిని తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.




# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్

తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com